www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



12

శ్రీకాకుళం

సోమవారం 21 ఆగస్టు 2017



నిరాశ్రయులకు నీడ!

నా అనేవారు లేక... ఉన్నా ఆదరణ లేక.. చాలామంది పట్టణాల్లో ఏదో పనిచేసి పొట్ట నింపుకుంటారు. బస్టాండ్లు, షాపుల వద్ద ఆశ్రయం పొందుతుంటారు. వర్షానికి తడుస్తూ.. చలికి వణుకుతూ నానా ఇబ్బందులు పడుతుంటారు. ఇటువంటి వారి కోసం ప్రభుత్వం నైట్ షెల్టర్లను అందుబాటులోకి తెచ్చింది. నిరాశ్రయులను గుర్తించి ఈ కేంద్రాలకు తరలించే బాధ్యతను పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా)కు అప్పగించింది. నిరాశ్రయులమన్న భావనను తొలగించే ప్రయత్నాన్ని చేపడుతోంది.

- పట్టణాల్లో నైట్‌షెల్టర్ల ఏర్పాటుకు సన్నాహాలు
- సర్వే చేస్తున్న మెప్మా యంత్రాంగం
- జిల్లాలో ఇప్పటివరకూ 170 మంది గుర్తింపు



(శ్రీకాకుళం సిటీ)

రోడ్డు పక్కన ఉన్న వారికి నీడ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. వీరి కోసం నైట్‌షెల్టర్ల ఏర్పాటుకు సిద్ధమవుతోంది. శ్రీకాకుళం నగర పాలక సంస్థతో పాటు ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం పురపాలక సంఘాలు, పాలకొండ, రాజాం నగర పంచాయతీలు ఉన్నాయి. ఈ పట్టణాల్లో అనేక మంది యాచక వృత్తిపై ఆధారపడి బతుకుతున్నారు. కుటుంబపరంగా నిరాదరణకు గురైన వ్యక్తులు కూడా పట్టణాలు, నగరాలకు చేరుకుని జీవిస్తున్నారు. హోటళ్లలో పనిచేయడం, చిత్తు కాగితాలు ఏరుకోవడం వంటి పనులు చేసుకుని పట్టణాల్లోనే భారంగా బతుకు వెళ్లదీస్తున్నారు. వీరంతా పగలు పనులు చేసుకుని రాత్రి పూట రోడ్ల చెంత, ఫుట్‌పాత్‌లు. దుకాణాల అరుగులు, ఆలయాలు, బస్టాండ్లలో నిద్రిస్తున్నారు. పూర్తిగా ఎటువంటి ఆదరణ లేని అటువంటి వ్యక్తులను గుర్తించి వారికి ఆశ్రయం కల్పించాలని - మిగతా 8లో



12లో

పోటీలను ప్రారంభిస్తున్న పీవో

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

ఐటీడీఏ పీవో శివశంకర్

మడ్డువలస.. మింగేసింది

- కుడి కాలువలో పడి ఇద్దరు యువకుల దుర్మరణం
- మృతులు వరసకు బావా బావమరుదులు
- రెండు కుటుంబాల్లో మిన్నంటిన రోదనలు
- రేగిడి, సంతకవిటిలో తీవ్ర విషాదం

(రేగిడి/సంతకవిటి/రాజాం రూరల్)

చిన్ననాటి నుంచీ కలిసి తిరిగారు.. కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నారు. వరుసకు బావ, బావ మరుదులైనా స్నేహితుల్లా మెలిగేవారు. వారి స్నేహాన్ని చూసి విధికి కన్నుకుట్టిందేమో.. మడ్డువలస కాలువ రూపంలో మృత్యువు కబళించింది. రెండు కుటుంబాలకు అంతులేని విషాదాన్ని మిగిల్చింది!

8లో









రోహిత్‌నాయుడు, సీతారామరాజు మృతదేహాలు



రోదిస్తున్న కుటుంబసభ్యులు



మాయని మచ్చ!

- వైద్య ఆరోగ్యశాఖలో ఆగని అక్రమాలు
- హెల్త్ అసిస్టెంట్ల పోస్టులకు సంబంధించిన దస్త్రాలు మాయం
- అప్పట్లో ఇష్టారాజ్యంగా నియమాకాలు
- అమలుకాని కోర్టు తీర్పు

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

జిల్లా వైద్యఆరోగ్యశాఖ తీరు మారడం లేదు. ఇక్కడ అక్రమాలు ఆగడం లేదు. ఈ కార్యాలయంలో లొసుగులపై ఇటీవల అవినీతి నిరోధకశాఖ ప్రత్యేక దృష్టి సారించినా.. పరిస్థితి చక్కబడలేదు. వైద్యశాఖలో నిర్లక్ష్యం.. పర్యవేక్షణా లోపం.. అరకొర సేవల మాట అటుంచితే.. అసలు పోస్టుల భర్తీ లోనే అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. హెల్త్‌అసిస్టెంట్ పోస్టుల భర్తీ ప్రక్రియలో నిబంధనలు అటకెక్కాయి. ఈ విషయం గతంలో 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి - మిగతా 8లో

నరసన్నపేటలో కుండపోత

- భారీగా కురిసిన వర్షం
- వీధుల్లో రోడ్డుపైన మురుగు
- హడ్కోకాలనీలో ఇళ్లలోకి చేరిన వర్షం నీరు

నరసన్నపేట : జిల్లాలో గత రెండు రోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఆదివారం ఉదయం నరసన్నపేట పట్టణంలో కుండపోత వర్షం పడింది. ఉదయం ఏడుగంటలు నుంచి దాదాపు గంటన్నర పాటు ఎడతెరపిలేకుండా కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కలివరపుపేట, పాతబస్టాండ్, కోవెలవీధి, బండివీధి, మారుతీనగర్, శ్రీరామనగర్, శివానగర్ కాలనీ, కొత్తబస్టాండ్ తదితర వీధుల్లో రోడ్డుపైన మురుగునీరు ప్రవహించింది. వంశధార నగర్, హడ్కోకాలనీ, శివానగర్‌కాలనీల్లో కాల్వలు సరిగా లేకపోవడంతో ఇళ్లలోకి వరదనీరు ప్రవహించింది. హడ్కోకాలనీ వద్ద వంశధార కాలువ గట్టుకి గండికొట్టి వర్షపునీటిని మళ్లించారు. మారుతీనగర్ జంక్షన్ వద్ద కాలువలో చెత్త పేరుకుపోవడంతో వర్షపునీరు రోడ్డుపైన నిలిచిపోయింది.


హడ్కోకాలనీలో ఇళ్లలోకి చేరిన వర్షం నీరు


కాల్వలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న దృశ్యం


జలపాతం వద్ద జేసీ, పీవో దంపతులు

మెట్టుగూడ జలపాతం వద్ద జేసీ, పీవో సందడి

సీతంపేట : మెట్టుగూడ జలపాతాన్ని జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, కిరణ్మయ్ దంపతులు, ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్, లక్ష్మి దంపతులు ఆదివారం సందర్శించారు. నిత్యం విధుల్లో బిజీగా ఉండే వీరు ఆదివారం కుటుంబసమేతంగా చేరుకుని ప్రకృతిని ఆశ్వాదించారు. ఈ సందర్భంగా జేసీ, పీవో మాట్లాడుతూ సీతంపేట పరిశరాల్లో ఉన్న అందమైన ప్రదేశాలను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏజెన్సీలో అందమైన జలపాతాలు, వ్యూపాయింట్స్, పచ్చని చెట్లు, కొండలోయలను అందంగా తీర్చాల్సి ఉందన్నారు. అనంతరం రవికబంద వద్ద గల జలవిహార్, చిల్డ్రన్ పార్క్‌లను సందర్శించారు.

ఆన్‌లైన్ మోసంతో రూ.50వేలు అపహరణ


బాధితుడు త్రినాథ్

ఇచ్ఛాపురం : ఆన్‌లైన్ మోసానికి ఓ అమాయకుడు బలైపోయాడు. స్థానిక రత్తకన్న గ్రామం తోటవీధికి చెందిన గొర్రెల త్రినాథ్ ఆదివారం ఆన్‌లైన్ మోసానికి బలైపోయి రూ.52,300 పొగొట్టుకున్నాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి మాట్లాడుతున్నాం మీ బ్యాంక్ అకౌంట్ నెంబరుకు ఎంటీఎం నెంబర్ జతచేయాలని రెండు సార్లు ఫోన్ చేసి అవసరమైన వివరాలు తీసుకున్నారు. గంట వ్యవధిలో రూ.52,300 విత్‌డ్రా అయినట్టు తన మొబైల్‌కి మెసేజ్ రావడంతో అవాక్కయినట్టు బాధితుడు తెలిపాడు. ఈ విషయంపై పోలీసులను ప్రశ్నించగా మాకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని వారు తెలిపారు.

పుస్తెలతాడు చోరీపై ఫిర్యాదు

ఎచ్చెర్ల : పొందూరు మండలం నందివాడ గ్రామానికి చెందిన మజ్జి కాంతమ్మ మెడలోని పుస్తెలతాడు చోరీకి గురైనట్టు ఆదివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎచ్చెర్లలో ఓ వైద్యుడి వద్దకు చికిత్సకోసం ఆటోలో వెళ్తుండగా ఈ సంఘటన జరిగినట్టు ఫిర్యాదులో పేర్కొంది. శనివారం చిలకపాలెం జంక్షన్ వద్ద తాను ఎక్కిన ఆటోలో మరో ఇద్దరు ఉన్నారని, ఎచ్చెర్లలో ఆటో దిగుతుండగా ఆటోలో ఉన్న వ్యక్తి తన పుస్తెలతాడును తెంపిపారిపోయాడని పేర్కొంది. దీంతో కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం


చికిత్స పొందుతున్న కృష్ణ

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పట్టణ పరిధి సిద్దబైరవి గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడిని ఆటో ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బోర్డర్‌లో హోటల్ నడుపుకుంటున్న ఎస్.కేదారి ఇచ్ఛాపురం వచ్చి మార్కెట్ పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఇచ్ఛాపురం వైపు వెళ్తున్న ఆటో గ్యాస్ ఏజెన్సీ వద్ద రోడ్డుపై ఉన్న గోతులు తప్పించబోయి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్రమంపై ఉన్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రయాణీకులతో వస్తున్న ఆటోబోల్తాపడింది. ఆటో డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డాడు. గాయపడిన వారిని 108లో వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేదారి తలకి తీవ్రంగా గాయాలు కావటంతో పాటు కుడిచేయి విరిగిపోయింది, కృష్ణ వెన్నుపూస వద్ద తీవ్ర గాయమైంది. సంఘటనా స్థలానికి చేరుకున్న టౌన్ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. టౌన్ హెచ్‌సీ రామారావు కేసు నమోదు చేశారు.


ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న దృశ్యం

స్వల్పంగా పెరిగిన వంశ‘ధార’

హిరమండలం: గొట్టా బ్యారేజీ వద్ద వంశధార నీటి మట్టం స్వల్పంగా పెరగింది. క్యాచ్‌మెంట్ ఏరియా ఒడి శాలో తేలికపాటి వర్షాలు కురవడంతో గొట్టా బ్యారేజీకు 11403 క్యూసెక్కుల నీరు చేరుతోందని డీఈఈ ప్ర భాకర్ చెప్పారు. బ్యారేజీ 16గేట్లు ఎత్తి 10108 క్యూ సెక్కుల నీటిని కిందకు విడిచి పెడుతున్నట్లు వివరిం చారు. కుడి ప్రధానకాలువ ద్వారా 251 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 1080 క్యూసెక్కులు నీటిని విడ చి పెట్టనున్నామన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియా ఒడిశాళో 91.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదయిందని డీఈ ఈ పేర్కొన్నారు.


బ్యారేజీ దిగువకు విడిచిపెడుతున్ననీరు

రేపు స్వదేశీ జాగరణ్ మంచ్ ర్యాలీ

శ్రీకాకుళం సిటీ: చైనా వస్తువులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మంగళవా రం శ్రీకాకుళం నగరంలో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్టు కన్వీనర్ మజ్జి నర్సిం హులు తెలిపారు. ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లా డుతూ చైనా వస్తువులను శాశ్వతంగా బహిష్కరించి చుట్టుపక్కలవారికి తెలియజేసి... దేశం పట్ల భక్తి, ప్రేమ, స్వాభిమానం ప్రకటించుకునేందుకు ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నగరంలోని అన్ని కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. విదేశీ వస్తువులను ఆదరించి...తద్వారా దేశాభివృద్ధిలో భాగస్థులు కావాలని నర్సింహులు కోరారు.



నివాళులర్పిస్తున్న జగన్, ఇతర నేతలు

రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

డీసీసీ అధ్యక్షుడు దోల జగన్

డేఅండ్‌నైట్ జంక్షన్ : దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీ వ్‌గాంధీ భారతజాతికి అందించిన సేవలు అపురూపమని.... చేప ట్టిన సంస్కరణలు అనిర్వచనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దోల జగన్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సంద ర్భంగా ఆదివారం ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం సాంకేతికంగా ఎంతో పురోభివృద్ధి చెందిందని... ఆయన కన్న కలల్ని సాకారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎంతో దూరంలో లేదని... ఇది స్వల్ప విరామమే అన్నారు. కార్యక్రమంలో పట్నాల నర్సింహ మూర్తి, ఎంఏ బేగ్, త్రినాథరావు పాల్గొన్నారు.

పీపుల్స్ సంస్థ ఆధ్వర్యంలో..

శ్రీకాకుళం సిటీ: మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలు శ్రీకాకుళంలోని పీపుల్స్ సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను సంస్థ అధ్యక్షుడు డాక్టర్ గంజి ఆర్ ఎజ్రా కొని యాడారు. ఈరాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ్యులు ఆర్‌పీ రావు, రాజు, మజ్జ రమణ, సత్య, రమణ, ప్రేమసాగర్, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నేతలు

అన్ని డిపోల్లో ఉద్యమం తీవ్రతరం

ఎంప్లాయిస్ యూనియన్ నేతలు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం రెండో డిపో అధికారులు తమ వైఖరి మార్చుకోకపోతే జిల్లావ్యాప్తంగా ఐదు డిపోల్లో ఆందోళన తీవ్రతరం చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సీనియర్ నాయకులు కొర్లాం గణేశ్వరరావు, ఎస్ఎస్ఆర్ శర్మ, డివిజినల్ కార్యదర్శి కె.సుమన్ హెచ్చరించారు. శ్రీకాకుళం కాంప్లెక్స్ ఆవర ణలో ఆదివారం రెండోరోజు ఈయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి.ఈ శిబిరాన్ని సందర్శించిన నాయకులు మా ట్లాడుతూ రెండో డిపో మేనేజర్ తన అధికారాన్ని కార్మికులపై చూపిస్తూ వ్యక్తిగత కక్షసాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిం చారు. డ్రైవర్ పై అక్రమ చార్జీషీట్లు ఎత్తివేయాలని, ఆన్‌డ్యూ టీలో ప్రమాదం జరిగిన కార్మికులకు ఐఓడీ ఇవ్వాలని, విజయవా డ విధులకు వెళ్లిన సిబ్బందికి ఎనిమిది గంటల విశ్రాంతి ఇ వ్వాలని, గ్యారేజీలో ఉన్న కార్మికులందరికీ న్యాయం చేయాలని, ఎంఎఫ్ తన వైఖరి మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. రీ జనల్ ఉపాధ్యక్షుడు పి.నానాజీ మాట్లాడుతూ కార్మికులపై కక్షసా ధింపు చ ర్యలు మానుకోకపోతే రీజియన్ వ్యాప్తంగా ఆందోళన తప్పదని స్పష్టం చేశారు. డిపో అధ్యక్షకార్యదర్శులు బి.నాగేశ్వరరా వు, కె.బాబూరావు, బి.అప్పారావు, జి.పాపారావు, ఎ.కృష్ణారావు, ఎ.శ్రీనివాసరావు, పి.గంగారావు దీక్ష చేపట్టారు. శిబిరాన్ని ఈయూ నాయకులు ఎస్.జోగారావు, వీటీ రాజు, డి.సర్వేశ్వరరావు, ఎం.అ య్యన్న, ఎం.దుర్గాప్రసాద్, ఎ.భద్రం తదితరులు సందర్శించారు.

చెత్తశీనులు..!

(శ్రీకాకుళం సిటీ)

తోపుశీను... చెత్తశీను పోస్టర్ నినాదం గుర్తుందా... తనకు కనిపించిన చెత్తను దూరంగా పారబోసేవాడు తోపుశీను అయితే... రోడ్లపై చెత్తపోసేవాడు, మలమూత్ర విసర్జనచేసేవాడు చెత్తశీనుగా పేర్కొంటూ పురపాలన శాఖ ఆకర్షణీయమైన నినాదం పొందుపరించింది. శ్రీకా కుళం నగరంలో ఎక్క డచూసినా ఇవి దర్శనమిస్తాయి. దురదృష్టవశాత్తూ శ్రీకాకు ళం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగ ణంలో తోపుశీనుల సంఖ్య పెరిగిపోతుంది. ఆదివారం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను 'ఆంధ్రజ్యోతి' సందర్శించినపుడు కొందరు తోపుశీనులు అక్కడే బహిరంగంగ మూత్రం విసర్జిస్తూ పరిసరాలను పాడుచేయడం కనిపించింది. ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో మూడువైపులా మల మూత్ర విసర్జన శాలలు అందుబాటులో ఉన్నా.... మూత్ర విసర్జనకోసం ఆర్టీసీ కనీస చార్జీలు వసూలుచే యకపోయినా...బహిరంగ విసర్జనకే మొగ్గుచూపడం, వారికి కనీస సామాజిక స్పృహలేకపోవడం విస్మయానికి గురిచేసింది. ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలను పాడుచేయవ ద్దని ఆర్టీసీ ఉన్నతాధికారులు కాంప్లెక్స్ పరిసరాల్లో ప్లకా ర్డులతో నినాదాలు చేసి, ఐదు మలమూత్రశాలలు ప్రారంభించి 24 గంటలు కాకముందే... ఈ తరహా తోపు శీనులతో కాంప్లెక్స్ పరిసరాలు కలుషితమవుతున్నాయి.





కాంప్లెక్స్ ఆవరణలో మూత్రవిసర్జన చేస్తున్న దృశ్యం



విజ్ఞాన వేదిక ఉపనిషన్మందిరం

సామాజిక సేవా కార్యక్రమాల వైపు అడుగు

కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

గ్రంథావిష్కరణకు ప్రోత్సహించాలని నిర్ణయం

పాతశ్రీకాకుళం: ఉపనిషన్మందిరం ఒక విజ్ఞాన వేదికగా మారిందని...రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపుపొంద డం ఆనందంగా ఉందని అధ్యక్షుడు గుమ్మా నగేష్ అ న్నారు. ఆదివారం నగరంలోని ఉపనిషన్మందిరం 63వ సర్వసభ్య సమావేశం గుమ్మా నగేష్ అధ్యక్షతన నిర్వ హించారు. నగేష్ మాట్లాడుతూ 2016-17లో వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఉగాది, శ్రీరామ నవమి, జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి, భగవ ద్రామానుజ విద్యారణ్యస్వామి జయంతి, వేదవ్యాసుల జయంతి, గణపతి నవరాత్రులు, రామాయణ ప్రవచ నాలు, పాదుకా పట్టాభిషేకం, 18 రోజుల భగవద్గీత ప్రవచనాలు తదితర కార్యక్రమాలు చేపట్టినట్టు వివ రించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాజమహేంద్రవ రంకు చెందిన శలాక రఘునాథశర్మ, మల్లాప్రగడ శ్రీమన్నా రాయణమూర్తి, సామవేదం షణ్ముఖశర్మ, పరిపూర్ణా నందస్వామి ప్రవచన కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించినట్టు గుర్తుచేశారు. ఉపనిషన్మందిరం ఆధ్వర్యంలో లక్ష్మీ, లలిత, విష్ణు, సహస్రనామ స్తోత్ర పుస్తకాలు, ఉత్తరగీత సౌరభం, పంచామృత రసవా హిని గ్రంథావిష్కరణలు చేసినట్టు ఆయన పేర్కొ న్నారు.

● మహతి సంస్థ విలీనం..

ధన్వంతరి స్థాపించిన మహతి సంస్థను ఉపనిష న్మందిరం ఆధ్యాత్మిక సంస్థలో విలీనం చేసినట్టు సంబంధిత ప్రతినిధులు సమావేశంలో ప్రకటించా రు. అందులో భాగంగా ఉపనిషన్మందిరానికి రూ.2 లక్షలను విరాళంగా అందించారు. ఉపనిషన్మందిరం చేపడుతున్న ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడానికే నిర్ణయం తీసుకున్నట్టు మహతి సంస్థ ప్రతినిధులు తెలిపారు.



మాట్లాడుతున్న గుమ్మా నగేష్

● సమాజహిత కార్యక్రమాలకు పెద్దపీట

ఈ ఏడాది సమాజహిత కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు సమావేశంలో తీర్మానించారు. విద్యార్థులు, యువత లో నైపుణ్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడానికి నిర్ణయించారు. ఆధ్యా త్మిక రచనలు ప్రోత్సహించే విధంగా గ్రంథావిష్కర ణ కార్యక్రమాలు చేపట్టడానికి ఆమోదించారు. గ్రా మీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి సా మాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేయడానికి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.



హాజరైన సభ్యులు, ఆధ్యాత్మికవేత్తలు

● హయగ్రీవ అవతారం వైభవం

హయగ్రీవ వైభవం వల్ల జ్ఞానం, ఆనందం కలిసిన నిర్మలమైన అవతారం సిద్ధిస్తుందని ఆధ్యాత్మికవేత్త తెన్నేటి విక్రమశర్మ తెలిపారు. హయగ్రీవ అవతార తత్వములపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. హయ గ్రీవుడు సత్వగుణంతో ప్రకాశించే స్వామి అని చెప్పారు. పఠించడం వల్ల ఉత్తమ విద్యా గుణాలు లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సనపల నారాయణమూర్తి, మండల మోహనరావు, పతంజ లిశాస్త్రి, కామేశ్వరరావు, డాక్టర్ బి.కోమలరావు, బాబూ రావు, నిష్టల నర్సింహమూర్తి, బోయిన కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.



హాజరైన మహిళా నేతలు

యూటీఎఫ్ మహాసభలకు జిల్లా నేతలు

శ్రీకాకుళం సిటీ: విజయవాడలో ఆదివారం జరిగిన యూ టీఎఫ్ రాష్ట్ర మధ్యంతర సమావేశాలకు జిల్లా యూటీఎఫ్ నేతలు పెద్దఎత్తున హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి, ఎమ్మెల్సీ రాము సూర్యారావు తదితర ప్రముఖులు పాల్గొన్న సమావేశంలో జిల్లాలో విద్య, ఉపాధ్యాయ సమస్యలను జిల్లా నేతలు వివరించారు. జిల్లా నుంచి రాష్ట్ర కార్య దర్శి గొటి గిరిధర్, రాష్ట్ర కౌన్సిలర్లు రెడ్డి మోహనరావు, కుప్పిలి కామేశ్వరరావు, బమ్మిడి శ్రీరాంమూర్తి, ఎం.వాగ్దేవి, పొందూరు అప్పారావు, బి.ధనలక్ష్మి, టి.వైకుంఠరావు పాల్గొన్నారు. ఉపాధ్యా యుల సమస్యలపై చర్చించినట్టు వారు చెప్పారు.



కౌన్సిల్ సమావేశానికి హాజరైన జిల్లా నేతలు

చంద్రన్న బీమాతో ఆర్థిక భరోసా

జగన్నాథపురం(హరిపురం): చంద్రన్న బీమాతో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని సర్పంచ్ నోరియాజ్యోతిహరిబంధు తెలిపారు. మందస మండలంలోని జగన్నాథపురంలో ఆదివారం చంద్రన్న బీమా కింద కార్జి పార్వతికి రూ.ఐదు వేలు అందజేశారు. కాగా శనివారం పార్వతి భర్త కార్జి లింగరాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం విదితమే. కార్యక్రమంలో నోరియా హరి బందు, వెలుగు సీసీ జేవీనాయుడు, బీమామిత్ర పుష్పకుమారి పాల్గొన్నారు.


చంద్రన్న బీమాచెక్కు అందజేస్తున్న నోరియా జ్యోతిహరిబందు


నిలిచిపోయిన రట్టి వంతెన వద్ద రోడ్డు

అర్థాంతరంగా నిలిచిన రట్టి రోడ్డు

హరిపురం:హరిపురం- రట్టి రోడ్డు అర్థాంతరంగా నిలిచిపోయింది. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటోంది. రూ.నాలుగు కోట్ల వ్యయంతో రోడ్డు, వంతెన అసంపూర్తిగా ఉండడంతో ప్రయాణికులు, వాహనచోదకులు ఇబ్బందిపడుతున్నారు. రట్టి వంతెన వద్ద పనులు పూర్తయినా రోడ్డు పూర్తి చేయకపోవడంతో అవస్థలుతప్పడంలేదని పలువురు వాపోతున్నారు. దీంతో ఆర్టీసీ అధి కారులు బస్సు సదుపాయాన్ని పునరుద్ధరించలేదని చెబుతున్నారు. అధి కారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి అవస్థలు తీర్చాలని వాహనచోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఆదమరిస్తే.. అంతే

విరిగిన కొర్రాయిగేటు సమీపంలో వంతెన గోడ

హరిపురం:నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే పాత జాతీయరహదారి కొర్రాయిగేటు సమీపంలో వంతెన రక్షణ గోడ విరగడంతో వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. సుమారు 12 అడుగుల లోతులో గొయ్యి ఏర్పడడంతో ఏమాత్రం ఆదమరిచి ప్రయాణించినా ప్రమాదాలు తప్పవని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. గొయ్యి కనిపించకుండా పిచ్చి మొక్కలు అల్లడంతో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనచోదుకులు, స్థానికులు భయాందోళన చెందుతున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.


ప్రమాదకరంగా ఉన్న రోడ్డు వంతెన గొయ్యి

అంగన్‌వాడీ భవనాలు పూర్తయ్యేదెన్నడో!

హరిపురం: మందస మండలంలోని ఎం.గంగువాడ తదితర అంగన్‌వాడీ కేంద్ర భవనాల అర్థాంతరంగా నిలిచిపోయింది. చి న్నారుల సౌకర్యార్థం ప్రభుత్వం 12 గ్రామాల్లో మంజూ రుచేసిన భవనాలు అసంతృప్తిగా ఉన్నాయి. దీంతో ఆయా భవనాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. మర్రిపాడు, మఖరజోల, సింగుపురం, చీపి తదితర పలు గ్రామాల్లో అధికారుల నిర్లక్ష్యం వల్లే పనులు నిలిచిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి.నిర్మించిన భవనాలకు బిల్లులు చెల్లించక, మిగిలిన నిర్మాణాలు పూర్తి చేయని దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి అంగన్‌వాడీ భవనాలు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


సింగుపురంలో నిలిచిన అంగన్‌వాడీ భవనం

ఎంఈవోగా కృష్ణప్రసాద్

సాయికాలనీ(పలాస):పలాస ఎంఈవోగా పైల కృష్ణప్రసాద్‌ను నియమిస్తు జిల్లా విద్యాశాఖాధికారి ఎ.ప్రభాకరరావు ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఆయన వజ్రపుకొత్తూరు ఎంఈవోగా ఉండగా, పలాస మండలంలో పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు.

సందడిగా ఆశ్రమ పాఠశాలల క్రీడలు

కిల్లోయి(హరిపురం): మందస మండలంలోని కిల్లోయి ఆశ్రమపాఠశాల మైదానంలో ఆశ్రమ పాఠశాలల క్రీడలు ఆదివారం సందడిగా ప్రారంభమయ్యాయి. ఏటీడబ్ల్యూవో బల్ల అప్పారావు, హెచ్ఎం చలపతిరావు, హరికృష్ణ జాతీయ పతాకంతోపాటు, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలు ప్రారంభించారు. ఐటీడీఏ పరిధిలో మూడు క్లస్టర్లలో జరుగుతున్న ఈ పోటీలను క్లస్టర్-1లో 14పాఠశాలలు విద్యార్థులు పాల్గొననుండగా.. మొదటిరోజు బాలురు పోటీల్లో తొమ్మిదిపాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బాలికలు పోటీలుసోమవారం జరగనున్నాయి. కాగా వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీతోపాటు లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్, 100, 400, 800 మీటర్ల రన్నింగ్, 400 రిలే అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఫైనల్స్ సీతంపేటలో ఈనెల 23, 24వతేదీల్లో జరగనున్నట్లు పీడీ ఆర్‌సీ రెడ్డి తెలిపారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా పీఈటీలు వి.ఆనందరావు, వి. మురళి, ఎస్.జలేశ్వరరావు, జె.తవిటయ్య, భాస్కరరావులు వ్యవహరించారు.



క్రీడలుప్రారంభిస్తున్న ఏటీడబ్ల్యూవో అప్పారావు, కిల్లోయి,లొత్తూరు జట్ల మధ్య కబడ్డీమ్యాచ్‌లో ఓ దృశ్యం

విజేతలు వీరే..

జూనియర్స్: 100 మీటర్ల రన్నింగ్ : ఎస్.భీమరాజు (చీపి), ఎస్.అభిషేక్ (కిల్లోయి), జి.డిల్లేశ్వ రరావు (జయపురం) ● 800మీటర్లు: ఎస్.విశ్వనాధం (లొత్తూరు), ఎస్.హేమంత్ (కిల్లోయి), ఎస్.జయవర్ధనం (కిల్లోయి) ●లాంగ్‌జంప్: ఎస్. చిన్నారావు (జయపురం), ఎస్.భీమరాజు (చీపి), జి.డిల్లేశ్వరరావు (జయపురం) ●షాట్‌పుట్:ఎస్.భీమరాజు(చీపి), ఎస్.సతీష్‌కుమార్(ఎస్ఎల్‌పురం), ఎస్.శ్రీను(కిలోయి). ●100 రిలే 4 : కిల్లోయి కాలనీ(ప్రథమ), ఎస్ఎల్‌పురం(ద్వితీయ), లొత్తూరు(తృతీయ)● కబడ్డీ : టెక్కలి(ప్రథమ), చీపి(ద్వితీయ) ● ఖోఖో: కిల్లోయి(ప్రథమ), టెక్కలి(ద్వితీయ)●వాలీబాల్: కిల్లోయి(ప్రథమ), ఎస్ఎల్‌పురం (ద్వితీయ)

సీనియర్స్:

100 మీటర్ల రన్నింగ్: జె.గణేష్(జయపురం), కె.చందన్ (మందస), ఎన్.జోగారావు (కిల్లోయి) ●800 మీటర్లు: జె.ఈశ్వరరావు, బి.రవీంద్ర(జయపురం), ఎస్ .జోగేంద్ర (మందస) ●లాంగ్‌జంప్: జె.గణేష్ (జయపురం), బి.అంజనీకుమార్(టెక్కలి), ఎస్.లింగరాజు (జయపురం) ●షాట్‌పుట్: బి.రమేష్ (జయపురం), ఎస్.జోగేంద్ర(మందస), పి.రాజు (జయపురం). ●100 రిలే 4లో : జయపురం(ప్రథమ), మందస(ద్వితీయ) ●కబడ్డీ :కిల్లోయి(ప్రథమ), జయపురం(ద్వితీయ) ●ఖోఖో: జయపురం(ప్రథమ), లొత్తూరు(ద్వితీయ) ● వాలీబాల్: మందస (ప్రథమ), జయపురం(ద్వితీయ) ●బ్యాట్మంటన్ : జయపురం(ప్రథమ), కిల్లోయి(ద్వితీయ).

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

జిల్లుండ(హరిపురం):మందస మండలంలో 15వ విడత నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐవోఎస్) ఆధ్వర్యంలో జాతీయ సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 38 వయోజన విద్యా కేంద్రాల్లో 1028 మంది సాక్షర భారత్ అభ్యాసకులకుగాను 987 మంది పరీక్షలు రాశారు.పంచాయతీ కేంద్రాల్లోని సాక్షర భారత్‌కేంద్రాల్లో నిర్వహించిన ఈపరీక్షలను ఎంపీడీవో పడాల చంద్రకుమారి, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ ఎంసీహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణలైన సాక్షరభారత్అభ్యసకులకు ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో సాక్షరతాభారత్ గ్రామ సమన్వయకర్తలు కె.భాస్కరరావు, కుమార్, దీనబంధు, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.


జిల్లుండలో పరీక్షలు రాస్తున్న అభ్యాసకులు

రాజన్న యువసేన శ్రమదానం

సువర్ణపురం(హరిపురం): మందస మండలం లోని కొర్రాయిగేటు- సరియాపల్లి రోడ్డులో సువర్ణపురం చెరువు వద్ద కల్వర్టు కూలి రాకపోకలకు అంతరాయం కలగడంతో రాజన్న యువసేన సభ్యులు శని, ఆదివారాల్లో శ్రమదానం శ్రమదానం నిర్వహించారు. వైసీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త సీదిరి అప్పలరాజు చేయూతతో గండివద్ద క్రషర్ బుగ్గి వేయించారు. వాహనాల వెళ్లేందుకు ఇక్కట్లు లేకుండా చర్యలు చేపట్టారు.


రోడ్డుపై మట్టిని సర్దుతున్న రాజన్నయువసేన సభ్యులు

బాధితులకు అండగా నిలుస్తాం

టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష

భోగాపురం(హరిపురం):అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు టీడీపీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష తెలిపారు. మందస మండలంలోని భోగాపురంలో ఆదివారం వేకువజామున జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు పూరిల్లు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో గ్రామాన్ని శిరీష సందర్శించి బాధితులను బుభిని బెహరా, గోవిందు, డొంబురు బెహరాలను పరామర్శించారు. అనంతరం సిరిపురం, పొత్తంగి గ్రామాలను సందర్శించి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ మండలఅధ్యక్షకార్యదర్శులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు, సర్పంచ్ బేసి గణపతి, బమ్మిడి కర్రయ్య పాల్గొన్నారు.


బాధితులతో మాట్లాడుతున్న శిరీష

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించండి

ఉద్దానం అభివృద్ధి వేదిక కన్వీనర్

హరిపురం:ఉద్దానం ప్రాంతంలో విజృంభిస్తున్న కిడ్నీ మహమ్మారిపై ప్రభుత్వం వెంటనే స్పందించి హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అన్నెపు జ్ఞానానందం డిమాండ్ చేశారు. మందస మండలంలోని హరిపురం మార్పు ట్రస్టు భవనంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ప్రధానకార్యదర్శి వంకల మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జ్ఞానానందం మాట్లాడారు.14 ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మందస, కవిటి, కంచిలి, వజ్రపుకొత్తూరు, పలాస, సొంపేట మండలాల్లో నెలరోజుల పాటు పర్యటించి కిడ్నీవ్యాధిపై పూర్తిస్థాయిలో సర్వేచేసినట్లు చెప్పారు. ప్రభుత్వం స్పందించి రాష్ట్ర బడ్జెట్‌లో రెండువేల కోట్లు రూపాయలు కేటాయించాలని కోరారు. వ్యాధి బారినపడి మృతిచెందిన వారికి రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబానికి, బాధితులకు 15వేల రూపాయలు చొప్పున పింఛన్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోత ధర్మారావు, పీడీఎం జిల్లా అధ్యక్షుడు ఎస్.వీరాస్వామి, జె.కోదండం, కె.నీలకంఠం, యు.సోమనాధం, ఎం.వినో ద్, కె.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావ కమిటీ ఏర్పాటు

ఉద్దానం కిడ్నీ వ్యాధి బాధితుల సంఘీభావ కమిటీని ఏర్పాటుచేశారు. అధ్యక్ష కార్యదర్శులుగా అన్నెపు జ్ఞానానందం, వంకల మాధవరావు, సభ్యులుగా మిస్క కృష్ణ య్య, కోత ధర్మారావు, వినోద్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

వయోజన పరీక్ష కేంద్రాల పరిశీలన

పలాస:మండలంలోని గరుడఖండి, లక్ష్మీపురం, కిష్టుపురం, గోపాలపురం కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన వయోజన విద్య పరీక్షలను రాష్ట్ర రిసోర్స్‌సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ పరీక్షలను 943 మంది రాశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కె.కరుణాకర్, సూపర్‌వైజర్ డి.చిన్నికృష్ణ పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాన్నిపరిశీలిస్తున్న శ్రీనివాసరావు



డ్యాన్స్‌చేస్తున్న విద్యార్థులు

లక్ష్యం ముందుగా ఎంచుకోండి

ఘనంగా సూర్యతేజ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే

నెహ్రూనగర్(పలాస):విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలని కేజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బమ్మిడి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వజ్జ బాబూరావు సూచించారు.నెహ్రూనగర్ టీకేఆర్ కల్యాణమండపంలో కాశీబుగ్గ సూర్యతేజ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ దానేటి పద్మజి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీతంపేట డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ హెచ్‌వైదొర, కాశీబుగ్గ నారాయణకళాశాల ప్రిన్సిపాల్ ఉప్పాడ వెంకటేశ్వరరావు, కళాశాల డైరక్టర్ దానేటి కామేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పర్యావరణాన్ని పరిరక్షించండి

గురుదాసుపురం(పలాస): పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలునాటాలని పలాస ఎంపీడీవో పి.సూర్యనారాయణ కోరారు. ఆదివారం పలాస మండలంలోని గురుదాసుపురంలో దారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని, ప్రతి యువకుడు ఒక్కో మొక్క నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె.లక్ష్మణ్‌కుమార్, కె.యాదవరాజు, ఢిల్లేసు,చంద్రయ్య పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ

బీజేపీ బలోపేతానికి కృషి

మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం



కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న విశ్వనాథం

పలాస: బీజేపీ బలోపేతానికి కృషిచేస్తున్నామని, అన్ని వార్డుల్లో కమిటీలను నియమిస్తామని మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం తెలిపారు.ఆదివారం మున్సిపాల్టీలోని 23వవార్డులో జరిగిన బూత్ కమిటీసమావేశంలో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతీ కార్యకర్త సైనికుడుగా పని చేయాలని కోరారు.కాగా మండలంలోని అల్లుకోలలో బీజేపీ జెండా ఎగురవేసి ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పాలవలస వైకుంఠరావు, కొర్రాయి బాలకృష్ణ, ఎ.ప్రసాద్, బి.హరికృష్ణ, సీరపు జోగారావు, కంచరాన బుజ్జి, కంచరాన భాస్కరరావు పాల్గొన్నారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఆనందో బ్రహ్మ
రవిశంకర్--ఫిదా
భాస్కరరామ-జయజానకి నాయక
శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ-లై

మందస

మహేంద్ర-జయజనాకినాయక

కొట్టుకుపోయి..గోతులమయమై

జంట పట్టణాల్లో పాడైన రోడ్లు

పలాస:మున్సిపాల్టీ పరిధిలో కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. నాణ్యత ప్రమాణాలు పరిశీలించకుండా నిర్మించడంతో వర్షాలకు పలు చోట్ల కొట్టుకుపోయాయి. అడుగడుగునా గోతులమయంకావడంతో వాహనచోదకులు, పాదచారులు అవస్థలకు గురవుతున్నారు.వీటిని యుద్ధప్రాతిపదికన పూడ్చకపోతే గ్రామీణ రహదారులు కన్నాఅధ్వానంగా మారే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

●పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మొగిలిపాడు వరకు ఉన్న రహదారి కొట్టుకుపోయింది.గుంతలు ఏర్పడడంతో వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. కిలోమీటరు పొడవు ఉన్న ఈ రహదారి దాటేందుకు అవస్థలుతప్పడంలేదని పలువురు వాపోతున్నారు.●ఇందిరమ్మ జంక్షన్ నుంచి జూనియర్ కళాశాల వరకు ఉన్న మున్సిపల్ రహదారి పూర్తిగా గోతులమయమైంది. సత్యసాయిమందిరం ప్రాంతంలోరహదారి అడుగుమేరకు గోతులుకావడంతో వాహనచోదకులు ఇబ్బందిపడుతున్నారు. ఈ ప్రాంతంలో ఇటీవల కల్వర్టు నిర్మాణానికి రోడ్డు తవ్వారు. దీన్ని సక్రమంగా పూడ్చకపోవడంతో రోడ్డంతా కొట్టుకుపోయింది.●పాతజాతీయరహదారికాశీబుగ్గ ఎల్‌సీ గేటు వద్ద రోడ్డు అధ్వానంగా మారింది. ఇక్కడ వరదనీరు వెళ్లడానికి కాలువలు లేక ఏటా రోడ్డు నిర్మిస్తున్నా కొట్టుకుపోతోంది.●బెండిగేటు-పర్లాకిమిడి, పలాస-గొప్పిలి రోడ్డు గోతులమయంకావడంతో సైకిళ్లపై వెళ్లేవారు ద్విచక్రవాహన చోదకులు అవస్థలుపడుతున్నారు.



గోతులమయమైన కాశీబుగ్గ ఎల్‌సీ గేటు వద్ద పాతజాతీయరహదారి, పలాస-మెగిలిపాడు రోడ్డు

పుస్తక పఠనం అలవరచుకోండి

ఎమ్మెల్యే గౌతు శివాజీ

చిన్నబ్రాహ్మణవీధి(పలాస):ప్రతిఒక్కరూ పుస్తక పఠనం అలవరచుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ పిలుపునిచ్చారు. మున్సిపాల్టీలోని ఎనిమిదో వార్డు చిన్నబ్రాహ్మణవీధిలో సర్దార్ గౌతులచ్చన్న స్టూడెంట్స్ లైబ్రరీని ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో పుస్తకపఠనం తప్పనిసరని, డిజిటల్ వ్యవస్థ అందు బాటులో ఉన్నా పుస్తకాలకు ఆదరణ తగ్గలేదని తెలిపారు.

చంద్రన్నబీమాతో బీదలకు భరోసా

సాయికాలనీ(పలాస): చంద్రన్నబీమాతో పేదలకు భరోసా లభించిందని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. ఆదివారం సాయికాలనీ స్త్రీశక్తి భవనంలో పలాస నియోజకవర్గానికి చెందిన బాధితు కుటుంబాలకు చంద్రన్నబీమా ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో సదాశయంతో చంద్రన్నబీమాను ప్రవేశపెట్టారని, దీంతో మరణించిన ప్రతిఒక్కరికీ బీమా లబ్ధిచేకూరుతుందని తెలిపారు. గతంలో పేదవారు మరణిస్తే తాము సిఫారసు చేసిన మీదట ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నగదు అందేదని, కాని నేడు చంద్రన్న బీమా చేయించుకున్న ప్రతిఒక్కరికీ సహాయం అందుతుండడం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే అమలవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతుశిరీష, జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావుయాదవ్, వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ, టీడీపీ నాయకులు చంద్రశేఖర్త్యాడి, కౌన్సిలర్లు కె.సురేష్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు కొత్తకోట భానుమూర్తి,పుట్టాలోకనాథం, బడ్డనాగరాజు,అబ్దుల్లా ,సీహెచ్‌సీ చైర్మన్ గాలి కృష్ణారావు, మాజీ ఎంపీపీ నిమ్మాన బైరాగి, మెప్మా టీఎంసీ భాస్కరరావు, స్వప్న, విజయ, బీమా మిత్ర తులసి, జ్యోతి, ఏపీఎం జాంబవతి,గంగారామ్ పాల్గొన్నారు.



చంద్రన్నబీమా అందజేస్తున్న ఎమ్మెల్యే శివాజీ

ఓబీసీ సాధన ఉద్యమాలకు సిద్ధంకండి

శిష్టకరణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

తిలక్‌నగర్(పలాస):ఓబీసీ సాధనకు ఐక్య ఉద్యమాలు చేసేందుకు సిద్ధంకావాలని రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం తిలక్‌నగర్ బీఈటీ స్కూల్‌లో టెక్కలిడివిజన్ శిష్టకరణ సంఘ సమావేశం పలాస అధ్యక్షుడు డబ్బీరు భవానీశంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏళ్ల పోరాట ఫలితంగా బీసీ జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం తమ కులాన్ని చేర్పించడంతో ఆర్థికంగా ఎంతో ఎదగడంతో పాటు విద్య,ఉద్యోగ అవకాశాలు తమ పిల్లలు పొందారన్నారు.ఓబీసీ జాబితాలో చేర్పిస్తే కేంద్రప్రభుత్వ పథకాలతో పాటు కేంద్ర పరిధిలో ఉన్న ఉద్యోగ అవకాశాలు కూడా లభించే అవకాశం ఉంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఓబీసీ సాధనకోసం వచ్చే నెల 15న విశాఖపట్నం శిల్పారామంలో రాష్ట్ర శిష్టకరణ మహాసభ నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు, విశ్రాంత డీఈవో బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్‌తరాలకు ఆలోచించి శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి సదాశివుని కృష్ణ, ఉపాధ్యక్షుడు డబ్బీరు శ్రీనివాసరావు, నౌపడ రమణమూర్తి, బి.కామేశ్వరపట్నాయక్, బలివాడ నాగేశ్వరరావు, డబ్బీరునాగు, హర్షబాడ మధు, ఎస్.ప్రసాదరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

మట్టి గణపతులను పూజించండి

రామకృష్ణాపురం(పలాస):పర్యావరణానికి హాని చేయని మట్టి వినాయకుడి విగ్రహాలనే పూజించాలని తెలుగు అధ్యాపకుడు బి.కోటేశ్వరరావు విద్యార్థులను సూచించారు. ఆదివారం రామకృష్ణాపురం సత్యసాయివిద్యా నికేతన్‌లో విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల తయారీ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైట్‌సిమ్మెంట్ విగ్రహాలు వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, దీన్ని నీటిలో పారబోయడం వల్ల కలుషితం అవుతుందని తెలిపారు.మట్టి విగ్రహాలు వెం టనే నీటిలో కలిసిపో తాయని వివరించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మల్లా రామేశ్వరరావు పాల్గొన్నారు.



మట్టివిగ్రహాల తయారీపై వివరిస్తున్న కోటేశ్వరరావు



వినాయకుడికీ పన్ను పోటు

- ముడిసరుకులపై జీఎస్టీ ప్రభావం
- భారీగా పెరిగిన విగ్రహాల ధరలు
- మందగించిన అమ్మకాలు
- ఆందోళనలో తయారీదారులు

రణస్థలం : జీఎస్టీ ప్రభావం ఆదిదేవుడు వినాయకుడిపై కూడా పడింది. వస్తుసేవల పన్ను పుణ్యమా అని విగ్రహాల తయారీకి ఉపయోగించే ముడిసరుకుల ధరలు అమాంతం పెరిగాయి. దీంతో గణనాథుడి ప్రతిమల ధరలు వినియోగదారులకు చుక్కలుచూపిస్తున్నాయి. గతంలో పెద్ద విగ్రహం ధర రూ.15వేలు ఉండగా నేడు రూ.22 వేలకు చేరడంతో కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో తయారీదారులు లబోదిబోమంటున్నారు. వడ్డీకి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టిన వారు గగ్గోలు చెందుతున్నారు. వాస్తవంగా వినాయక చవితికి నాలుగు నెలల ముందే కోష్ట, పైడిభీమవరం, చిలకపాలెం, మరికొన్ని చోట్ల వినాయక , దేవీ ప్రతిమలను తయారు చేస్తుంటారు. రాజస్థాన్ నుంచి ఏడేళ్ల కిందట రణస్థలం వచ్చిన పది మంది గణనాథుడి విగ్రహాలను తయారు చేస్తూ.. ఏటా ఈ సీజన్‌లో ఎంతో కొంత ఆర్జిస్తుంటారు. అయితే ఈ ఏడాది జీఎస్టీ ప్రభావంతో ఒక్కసారిగా ముడిసరుకుల ధరలు పెరిగిపోవడంతో ఏళ్ల తరబడి ఇదే వృత్తిని నమ్ముకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ప్రభావం కూడా వారిపై పడుతోంది. గతంలో పీవోపీ బస్తా ధర రూ.200 ఉంటే ఈ ఏడాది రూ.250లకి చేరింది. దీంతో పీవోపీ బస్తాలు కొనే పరిస్థితి కనిపించడం లేదు. పెరిగిన ధరల బట్టి ఒక్కసారిగా పెట్టుబడి పెట్టలేక పోతున్నామని, 50 శాతం మేర బొమ్మల తయారీ తగ్గించామని కళాకారులు అంటున్నారు. అయితే ప్రస్తుతం డిమాండ్ కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని వారు చెబుతున్నారు. గిట్టుబాటు ధర రాకపోవడంతో తయారు చేసిన ప్రతిమల ను ఏం చేయాలో అర్థం కావడం లేదని విగ్రహ తయారీదారులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమను ఆర్థికంగా ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



జీఎస్టీతో ధరలు పెరిగాయి



చిన్నప్పటి నుంచి వినాయక, దేవీ విగ్రహాలు తయారు చేసుకుంటూనే.. జీవిస్తున్నాం. గతంతో పోల్చితే గిట్టుబాటు కావడం లేదు. జీఎస్టీ ప్రభావంతో ముడి సరుకుల ధరలు భారీగా పెరిగాయి. కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఏం చేయాలో తోచడం లేదు.

-రాజు, కళాకారుడు

వడ్డీకి తెచ్చి వ్యాపారం చేస్తున్నాం



వినాయక విగ్రహాల తయారీ అనేది సీజనల్ వ్యాపారం. అయితే జీఎస్టీ పుణ్యమా అని ముడి సరుకుల కోసం వడ్డీకి అప్పులు చేసి పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. నెలల తరబడి కష్టపడినా ఫలితం ఉండడం లేదు. మాలాంటి కళాకారులకు ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి.

- సాంబిలిన్, కళాకారుడు

పోటీ పరీక్షలకు.. పోటీ పడేలా!

- పురపాలక విద్యార్థులకు కెరీర్ ఫౌండేషన్ కోర్సు
- కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దడమే లక్ష్యం
- నిరుపేద ప్రతిభావంతులకు సువర్ణావకాశం



(శ్రీకాకుళం సిటీ)

సర్కారీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోటీ పరీక్షలు ఎదుర్కొనేందుకు రంగం సిద్ధమైంది. కార్పొరేట్ విద్యావిధానానికి దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర విద్యామండలి పురపాలక విద్యార్థులకు పోటీ పరీక్షలను శిక్షణ ఇస్తోంది. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగర పాలక సంస్థలోని ఏడు ఉన్నత పాఠశాలలతో పాటు ఆమదాలవలస, ఇచ్ఛాపురం పురపాలక సంఘాల్లోని నగర పాలక, పురపాలక పాఠశాలల్లోని విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి కెరీర్ ఫౌండేషన్ కోర్సు పేరుతో పోటీ పరీక్షలకు తగిన శిక్షణ ఇస్తున్నారు. పురపాలక పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో అదనంగా గంటపాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిపై విద్యార్థులు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి శ్రీకాకుళంలోని ఎన్టీఆర్ ఉన్నత పాఠశాలలో వారానికొకసారి అడ్వాన్స్ కెరీర్ ఫౌండేషన్ కోర్సు అందిస్తున్నారు.

మూడు వందల మంది ఎంపిక....

శ్రీకాకుళం నగర పాలక సంస్థతో పాటు ఆమదాలవలస, ఇచ్ఛాపురంలో ఉన్న నగర పాలక, పురపాలక ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం కల్పించారు. కొద్ది రోజుల కిందటే ఈ తరగతులు ప్రారంభమయ్యాయి. 6వ తరగతి నుంచి పదో తరగతి వరకూ చదివేవారిలో ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు.



కెరీర్ ఫౌండేషన్‌పై తరగతుల నిర్వహణ

ఎన్టీఆర్ ఉన్నత పాఠశాలలో అడ్వాన్స్ కెరీర్ ఫౌండేషన్ కోర్సు....

పురపాలక పాఠశాలల్లో కెరీర్ ఫౌండేషన్ కోర్సులో ప్రతిభ చూపిన వారికి శ్రీకాకుళం ఎన్టీఆర్ నగర పాలకోన్నత పాఠశాలలో అడ్వాన్స్‌డ్ కెరీర్ ఫౌండేషన్ కోర్సు నిర్వహిస్తున్నారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో ఎంపిక చేసిన విద్యార్థులందరికీ ఇక్కడ ప్రత్యేకంగా తర్ఫీదునిస్తున్నారు. వీరందర్నీ మెరికల్లా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. ఈ విధానం నిరుపేద విద్యార్థులకు వరంగా మారిందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.



దీనిలో భాగంగా శ్రీకాకుళంలోని ఏడు పాఠశాలల నుంచి రెండు వందల మంది, మిగిలిన రెండు మున్సిపాలిటీల నుంచి మరో వంద మంది శిక్షణకు ఎంపికయ్యారు. వీరికి స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. పోటీ పరీక్షలకు సంబంధించి గణితం, ఆంగ్లం, భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పాఠ్యాంశాలపై పట్టు, గణితంగా సూక్ష్మంగా జవాబులు రాబట్టే విధానం, ముఖ్యాంశాలు, సమయపాలనతో పాటు అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ తదితర వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. రానున్న రోజుల్లో పదో తరగతి తర్వాత పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీ, ఇంజినీరింగ్, జేఈఈ తదితర పరీక్షలతో పాటు, ఉద్యోగ రంగంలో నిర్వహించే వివిధ పరీక్షలకు సిద్ధపడే విధంగా ఈ శిక్షణ ఇస్తున్నారు. మున్సిపల్ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారు. వారానికోసారి పరీక్ష నిర్వహిస్తున్నారు. పరీక్ష పేపర్లను విజయవాడ విద్యామండలికి నేరుగా స్కానింగ్ ద్వారా పంపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలల్లో జరిగే శిక్షణపై పర్యవేక్షణ కూడా పెంచారు.

ఎంతో ప్రయోజనం



కార్పొరేట్ కళాశాలల్లో రూ.లక్షలు పోసి చదువు'కొంటున్న' విద్యార్థులతో సమానంగా జిల్లాలోని మున్సిపల్ పాఠశాలల్లో అత్యుత్తమ శిక్షణ అమలవుతోంది. ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా అదే తరహాలో కెరీర్ ఫౌండేషన్ కోర్సు, అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు నిర్వహించడం..గొప్ప విషయం. ఇది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. ఆకర్షణీయమైన తరగతి గదులు ఏర్పాటుచేసి, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి. మారుమూల ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చే పేద విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి. ఏదేమైనా ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పురపాలక శాఖ మంత్రి నారాయణకు ధన్యవాదాలు.

- డీవీఆర్ పట్నాయక్, పీఆర్‌టీయూ నగర ప్రధాన కార్యదర్శి

సరైన సమయమిదే..!

- రైతు సేవలో రెవెన్యూ శాఖతో భూ సమస్యలకు చెక్

మీ కోసం

- ●అప్పారావుకు ఓ పంచాయతీలో మూడు సర్వే నెంబర్లలో 1.60 ఎకరాల భూమి ఉంది. కానీ పట్టాదారు పాసుపుస్తకంలో 70సెంట్లు మాత్రమే ఉన్నట్లు నమోదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు దరఖాస్తు చేసినా సమస్య సమస్య పరిష్కారం కాలేదు..
- ●చిట్టిమ్మకు మరో పంచాయతీలో 1.20ఎకరాల భూమి ఉంది. దస్త్రాల్లో ఈ భూమి మరొకరి పేరు మీద ఉన్నట్లు నమోదైంది. దీనిని మార్చాలని దరఖాస్తు చేసినా.. ఫలితం లేకపోయింది.

(నరసన్నపేట)

భూమికి సంబంధించిన దస్త్రాల్లో చోటు చేసుకున్న తప్పొప్పులను సరిచేసుకునేందుకు ఇలాంటి వారు అనేక మంది ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతునే ఉన్నారు. రోజూ పిర్యాదులు, దరఖాస్తులు అందిస్తూనే ఉన్నారు. అయితే వాటిల్లో 10 నుంచి 20 శాతం మాత్రమే పరిష్కారానికి నోచుకుంటు న్నాయి. మిగిలినవన్నీ ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉంటున్నాయి. అయితే ఇలాంటి సమస్యలన్నీ పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యాక్రమాన్ని నిర్వహిస్తోంది. జేసీ చక్రధరబాబు ఆధ్వర్యంలో ప్రతి గురు , శుక్రవారాల్లో వారానికి రెండేసి రెవెన్యూ గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ.. భూ సమస్యలను అక్కడక్కడే పరిష్కరిస్తున్నారు.

వారసులు ఇలా పొందవచ్చు

భూ యాజమాన్య హక్కు కలిగిన కుటుంబ పెద్ద మృతి చెందితే సంబంధిత వారసులు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చు. భర్త మృతి చెందితే.. అక్కడక్కడే భార్య ఫొటోను పాస్‌బుక్‌పై అతికించి భూయాజమాన్య హక్కును ఆమె పేరుమీద మార్చుతారు. ఒక వేళ వారసులు అనేక మంది ఉంటే వారంతా రూ.100 స్టాంప్ పేపర్‌పై వాటాలు పంచుకున్నట్లు రాయించి గ్రామ సభలో దరఖాస్తు చేయాలి. రాసుకున్న ఒప్పంద పత్రం ప్రకారం వారసులకు భూ యాజమాన్యపు హక్కులను అక్కడికక్కడే కల్పిస్తారు. పావుగంటలో మీసేవా కేంద్రాల ద్వారా పాస్‌పుస్తకం పొందే అవకాశం కూడా కల్పిస్తున్నారు.

దరఖాస్తు ఇలా ..

ప్రతి మండలంలో గ్రామాల వారీగా లేదా పంచాయతీల్లో రెవెన్యూ కార్యాలయాల వద్ద నిర్ణయించిన తేదీల్లో రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే గ్రామసభ జరిగే ముందు రోజు భూములకు సంబంధించిన 1బీ కాపీలను వీఆర్వోల ద్వారా అందుబాటులో ఉంచుతారు. ఆ జాబితాలో పేరు, తండ్రిపేరు, విస్తీర్ణం, ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, లేదా సర్వేనెంబర్ తొలగించాలన్నా, చేర్చాల్సి ఉన్నా తగిన ఆధారాలతో గ్రామ సభలో దరఖాస్తు చేయాలి. వాటిపై విచారణ నిర్వహించి ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులో సరిచేసి మరలా 1బీ కాఫీని అందజేస్తారు.



రైతులకు 1బీ కాపీలను అందజేస్తున్న దృశ్యం (ఫైల్)

'మీ భూమి పోర్టల్'లో వివరాలు

భూమికి సంబంధించిన వివరాలు తెలుసుకోవాలంటే గతంలో తహసీల్దార్, వీఆర్వో కార్యాలయం లేదా మీ సేవా కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రస్తుతం 'మీ భూమి పోర్టల్' ద్వారా ఆ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఆ పోర్టల్ లోకి వెళ్లి క్లిక్ చేస్తే మీ భూమి వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. దీని ద్వారా అడంగల్, 1బీ, ఎఫ్ఎంబీ, గ్రామ పటం కాపీలను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. భూ పట్టాకు ఆధార్ అనుసంధానమైదీ, లేనిదీ కూడా తెలుసుకునే సౌకర్యం కూడా ఉంది. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ మీ భూమి.ఏపీ.జీవో.ఇన్ పోర్టల్ తొలిపేజిలో అడంగల్, 1బీ, ఆధార్‌లింకింగ్, ఎఫ్ఎంబీ, గ్రామపటం, సంప్రదించండి అనే లింకులు ఉంటాయి. వీటిలో అవసరమైన వాటిపై క్లిక్‌చేయాలి. తర్వాత జిల్లా, మండలం, గ్రామం, సర్వేనెంబర్ వివరాలు ఎంపిక చేసి సబ్‌మిట్ చేస్తే పూర్తి వివరాలు కనిపిస్తాయి. వీటి ద్వారా వెబ్‌ల్యాండ్‌లో ఉన్న మన భూమి వివరాలు ఇట్టే తెలిసిపోతాయి.

వారంలో రెండు రోజులు రైతుసేవలో ...



వారంలో రెండు రోజల పాటు రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. గ్రామాల్లో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి వెంటనే భూ సమస్యలను పరిష్కరిస్తున్నాం.

- జల్లేపల్లి రామారావు, తహసీల్దార్, నరసన్నపేట

నిరుద్యోగులకు బాసటగా..

- యువతకు ఆసరాగా నైరెడ్ శిక్షణ కేంద్రం
- వివిధ రంగాల్లో 13,504 మందికి శిక్షణ
- 10,723 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



జీఎంఆర్ నైరెడ్ సంస్థ



శిక్షణ పొందిన వారితో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం (ఫైల్)

రాజాంరూరల్: జీఎంఆర్ సంస్థ, ఆంధ్రాబ్యాంకు సౌజన్యంతో నిర్వహిస్తున్న నైరెడ్ శిక్షణకేంద్రం నిరుద్యోగులకు ఆసరాగా నిలుస్తోంది. వివిధ రంగాల్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతోంది. 2003లో ఏర్పాటు చేసిన నైరెడ్ ఇప్పటివరకూ వివిధ రంగాల్లో 13,504 మందికి శిక్షణ అందించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన 10,723 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడంతో నిరుద్యోగులు ఇక్కడ చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు.

ఈ రంగాల్లో పురుషులకు శిక్షణ..

టైలరింగ్, సెల్‌ఫోన్ సర్వీసింగ్, డిజిటల్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, టైలరింగ్‌లో పురుషులకు శిక్షణ ఇస్తున్నారు. టీవీ, ఎల్‌సీడీ, ఎల్ఈడీ సర్వీసింగ్, ఎలక్ట్రికల్ వైరింగ్, మోటార్ రివైండింగ్, కంప్యూటర్ అకౌంట్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, నెట్‌వర్క్, ఇన్వెర్టర్, యూపీఎస్ సర్వీసింగ్ తదితర రంగాల్లో కూడా నైపుణ్యత గల సిబ్బందితో శిక్షణ అందిస్తున్నారు.

మహిళలకు..

స్త్రీలకు టైలరింగ్, హోంనర్సింగ్, కంప్యూటర్, డీటీపీ, బ్యూటిపార్లర్ మేనేజ్‌మెంట్, శారీ పెయింటింగ్, ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ అకౌంట్స్, సెల్‌ఫోన్ సర్వీసింగ్ తదితర రంగాలలో శిక్షణ ఇస్తున్నారు. 19 నుంచి 35 ఏళ్ల మధ్యలో ఉన్న వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం 18 నుంచి 40 సంవత్సరాలలోపు నిరుద్యోగ, యువతీ, యువకులకు బైక్ సర్వీసింగ్, ట్యాక్సీ డ్రైవింగ్, లారీ, మొబైల్ రిపేరింగ్, హౌస్ వైరింగ్, రిఫ్రిజరేషన్, ఎయిర్‌కండీషన్, మరికొన్ని రంగాల్లో తర్ఫీదు ఇస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వివిధ వృత్తుల్లో స్థిరపడేలా నైరెడ్ చేయూతనందిస్తోంది. స్వయం ఉపాధి బాటలో నడిచే వారికి ఆంధ్రాబ్యాంకు ద్వారా రుణాలు అందించేలా సహకారమందిస్తోంది.

అన్ని రంగాల్లో శిక్షణ



జీఎంఆర్ నైరెడ్ సంస్థ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్నిరంగాల్లోను శిక్షణ ఇస్తోంది. దీని ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సొంతంగా ఉపాధి పొందేందుకు నైపుణ్యం గల శిక్షణ అందిస్తున్నారు. ఈ తర్ఫీదుతోజీవితంలో స్థిరపడొచ్చనే నమ్మకం నిరుద్యోగుల్లో ఏర్పడుతోంది.

- లక్ష్మీనారాయణ, ఏసీ, రిఫ్రిజరేషన్ శిక్షకుడు

శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం



మూడు జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి.. వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నాం. అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జీఎంఆర్ సంస్థ, ఆంధ్రాబ్యాంకు సౌజన్యంతో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి 14 ఏళ్లు పూర్తయింది. ఇప్పటివరకు ఎంతో మంది ఇక్కడ శిక్షణ పొంది జీవితంలో స్థిరపడ్డారు. నిరుద్యోగులను చైతన్యవంతం చేసి స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం.

- డి సాయికుమార్, నైరెడ్ డైరెక్టర్, రాజాం

భవిష్యత్‌పై భరోసా..



నైరెడ్ సంస్థ ఇస్తున్న ఉచిత శిక్షణ ద్వారా యువతకు భవిష్యత్‌పై భరోసా ఏర్పడుతుంది. హోంనర్సింగ్ శిక్షణ పూర్తిచేసిన తరువాత ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉపాధి పొందేందుకు మార్గం దొరుకుతుంది.

- భవాని, హోంనర్సింగ్ శిక్షకురాలు



నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం, యోగా తరగతుల్లో యువత

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మడ్డువలస మింగేసింది

- **కుడి కాలువలో పడి ఇద్దరు దుర్మరణం**
- **రేగిడి, సంతకవిటిలో తీవ్ర విషాదం**

(రేగిడి/సంతకవిటి/రాజాం రూరల్)

రేగిడి మండలం పోరాం-అంబాడ వెంకటాపురం గ్రామం వద్ద మడ్డువలస ప్రధాన కుడికాలువలో పడి ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. కోడిశ గ్రామానికి చెందిన దుప్పాడ రోహిత్‌నాయుడు(19), అదే గ్రామానికి చెందిన అవినాష్, సంతకవిటి మండలం సోమన్నపేట గ్రామానికి దాసరి సీతారామరాజు(18) అనే ముగ్గురు యువకులు డోలపేటలోని ఓ శుభకార్య విందుకు హాజరయ్యారు తిరుగు ద్విచక్ర వాహనంపై కోడిశ వెళ్తుండగా బట్టలు బురదయ్యాయని వెంకటాపురం సమీపంలోని మడ్డువలస కాలువ వద్ద ఆగారు. ముందుగా రోహిత్‌నాయుడు కాలువలో దిగి దుస్తులు శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ కాలుజారి కొట్టుకుపోయాడు. ఇది గమనించిన సీతారామరాజు.. రోహిత్‌నాయుడును రక్షించే ప్రయత్నంలో కాలువలో దిగాడు. ఇద్దరికీ ఈత రాకపోవడంతో గల్లంతయ్యారు. అప్పటికే ఒడ్డు మీద వున్న అవినాష్ కేకలు వేయడంతో సమీపంలోని రైతులు అక్కడకు చేరుకున్నారు. అప్పటికే వారి ఆచూకీ కనబడలేదు. ఏవీపురం గ్రామానికి చెందిన జాలారులు కాలువలో దిగి వెతకగా.. అప్పటికే వారిద్దరూ మృతిచెందారు. మృతదేహాలను బయటకుతీసి కుటుంబసభ్యులకు సమాచారమందించారు. రేగిడి ఎస్ఐ జి.భాస్కరరావు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



మడ్డువలస కాలువ వద్ద గుమిగూడిన జనం

సీతారామరాజుది దీనగాథ

మృతుడు సీతారామరాజుది దీనగాథ. తండ్రి తమ్మినాయుడు ఉపాధ్యాయుడు. ఏడాదిన్నర కిందట అనారోగ్యంతో మృతిచెందాడు. అప్పటి నుంచి తల్లి చౌదరినాయుడు మనో వేదనకు గురైంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. సీతారామరాజు ఏకైక కుమారుడు కావడంతో కారుణ్య నియామకానికి అర్హుడని అధికారులు చెప్పారు. వయసు చాలకోవడంతో కొంతకాలం ఆగమన్నారు. ప్రస్తుతం సీతారామరాజు రాజాం జీసీఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. మరో మూడు నెలల్లో 18 సంవత్సరాలు నిండుతాయి. తండ్రి కొలువును అందుకుంటాడన్న తరుణంలో మృత్యువు కాటేసింది. ఆ తల్లిని ఒంటరి చేసింది. కొడుకు మరణవార్త తెలిసిన నాటి నుంచి ఆ తల్లి వేదన వర్ణణాతీతం.

ఆదుకుంటాడనుకుంటే అనంతలోకాలకు..

రోహిత్‌నాయుడు తండ్రి రాజశేఖర్‌నాయుడు సంతకవిటి పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రోహిత్‌నాయుడు చిలకపాలెం శివానీ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. తల్లి సావిత్రమ్మ గృహిణి. ఇటీవల ఇంజనీరింగ్‌లో చేర్పించారు. ఇంతలోనే ప్రమాదం చోటుచేసుకొని రోహిత్ నాయుడు మృతిచెందడంతో కుటుంబసభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. మృతులు రోహిత్‌నాయుడు, సీతారామరాజులు సమీప బంధువులు. చిన్ననాటి నుంచి ఇద్దరు కలిసిమెలిసి తిరిగేవారు. మృత్యువును కూడా కలిసే పంచుకున్నారు.

మాయని మచ్చ!

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చినా.. తాజాగా మరోసారి.. కోర్టు జోక్యంతో అవినీతి బయటపడింది. కాగా.. ఎన్నో ఏళ్ల కిందట జరిగిన ఈ పోస్టుల భర్తీ ప్రక్రియకు సంబంధించి.. దస్త్రాలు మాయమవడం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. వివరాల్లోకి వెళితే..

2002లో 56 హెల్త్‌అసిస్టెంట్‌ల ఉద్యోగాలను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. అప్పట్లో పదోతరగతి విద్యార్హతతోనే మల్టీపర్పస్ హెల్త్‌అసిస్టెంట్(పురుషులు)విభాగంలో కోర్సు పూర్తిచేసిన వారితోపాటు.. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఆపై మల్టీపర్పస్ హెల్త్‌అసిస్టెంట్‌గా శిక్షణ పొందిన 514 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో రాతపరీక్ష ఆధారంగా 56 మందిని భర్తీచేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మళ్లీ కొద్దిరోజుల వ్యవధిలోనే 33 పోస్టులు, ఆ తర్వాత 2006లో 110 పోస్టులను ఇదే విధంగా భర్తీ చేసేశారు. కానీ పోస్టుల భర్తీ ప్రక్రియలో ఇంటర్మీడియట్ విద్యార్హతతో ఎంపీహెచ్‌ఏ కోర్సు పూర్తిచేసిన వారినే పరిగణనలోకి తీసుకున్నారు. దీంతో పదోతరగతి అర్హతతో ఎంపీహెచ్‌ఏ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. తొలి నిబంధనల ప్రకారం పదోతరగతితో ఎంపీహెచ్‌ఏ చేసిన వారికే అవకాశం కల్పించి హెల్త్ అసిస్టెంట్‌ల ఉద్యోగమివ్వాలంటూ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో తప్పనిసరి పరిస్థితిలో పాత నియామకాలను రద్దుచేసి కొత్తగా 2012లో 89మందిని, 2013లో 110 మందిని హెల్త్‌అసిస్టెంట్‌లుగా తీసుకున్నారు. ఇందులోను అక్రమాలు చోటుచేసుకున్నాయి.

ఇతర జిల్లావాసులను ఈ జిల్లాకు చెందిన వారిగాను, ఇక్కడివారు ఇతర జిల్లావాసులగాను జాబితాలో అప్పటి అధికారులు చూపించేశారు. దీనిని అప్పటి జిల్లా సెలక్షన్ కమిటీ ఆమోదించేసింది. పోస్టుల భర్తీలో అక్రమాలు కోకొల్లలుగా ఉండడంతో దీనిపై మిగిలిన అభ్యర్థులు మళ్లీ కోర్టుకు వెళ్లారు. మెరిట్ ప్రాతిపదికనే అవకాశం కల్పించడమే కాకుండా, జిల్లాకు చెందినవారికే తొలి ప్రాధాన్యమివ్వాలని కోర్టు తీర్పునిచ్చింది. ఉన్న వారినీ తొలగించకుండా.. మెరిట్ అభ్యర్థులూ నష్టపోకుండా పోస్టింగ్ ఇవ్వాలని, నాన్‌లోకల్, లోకల్ అభ్యర్థులు ఎవరన్నదీ తేల్చాలంటూ స్పష్టం చేసింది. ప్రస్తుతం మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులకు పోస్టింగ్ ఇచ్చే విషయమై జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించారు. పాత తప్పిదాన్ని సరిదిద్దేందుకు ఇష్టపడక.. అప్పటి తప్పులతడకగా ఉన్న జాబితానే ప్రామాణికంగా తీసుకుని లోకల్, నాన్‌లోకల్ జాబితాను రూపొందించేశారు. ఉద్యోగాలు రాబోతున్నాయన్న ఆశతో జాబితాను పరిశీలించిన అభ్యర్థులు మరోసారి ఖంగుతిన్నారు. అప్పటి మాదిరిగానే జిల్లాకు చెందిన వారినే ఇతర జిల్లాకు చెందినవారిగా జాబితాలో చూపించేశారు. ఇందుకు ప్రధాన కారణం వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో హెల్త్‌అసిస్టెంట్ పోస్టుల భర్తీ ప్రకియకు సంబంధించిన దరఖాస్తుల ఫైల్ అదృశ్యం కావడమే. తాము ఈ జిల్లావాసులమేనని, తమ ధ్రువపత్రాలను మరోసారి తీసుకుని పరిశీలించాలని అభ్యర్థులు కోరుతున్నా పట్టించుకోకుండా కొంతమంది వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఏకంగా జాబితా ప్రకటించేశారు. దీంతో చేసేది లేక అభ్యర్థులు కలెక్టర్‌ను ఆశ్రయించారు.

ఇదిలా ఉండగా వైద్యఆరోగ్యశాఖలో అప్పటి ఫైల్ మాయ మవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఉద్దేశపూర్వకంగా ఫైల్‌ను దాచివేసిన అప్పటి అధికారులపైనా, అదే జాబితాను కొనసాగిస్తున్న ఇప్పటి అధికారులపైనా చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు.

కోర్టు తీర్పు ఆధారంగా జాబితా రూపొందించాం

కోర్టు తీర్పు ఆధారంగా జాబితా రూపొందించాం. ఇదంతా 2002సంవత్సరానికి సంబంధించినది. కానీ అప్పటి ఫైల్ ప్రస్తుతం లేదు. ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు.. ఏయే ధ్రువపత్రాలను ఇచ్చారన్నదీ మా వద్ద అందుబాటులోలేదు. కానీ అప్పటి జిల్లా కమిటీ రూపొందించిన జాబితా ఆధారంగానే ప్రాథమికంగా లోకల్, నాన్‌లోకల్ అభ్యర్థుల జాబితా రూపొందించాం. ఈ జాబితాను కలెక్టర్‌కు, వైద్యఆరోగ్యశాఖ సంచాలకులకు పంపుతాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

డీఎంహెచ్‌ఓ డా. సనపల తిరుపతిరావు



నిరాశ్రయులకు నీడ!

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా ఆరు పురపాలక సంఘాల్లో దీనిపై సర్వే చేస్తున్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ సర్వే జరుగుతోంది. ఈ నెల 8న ప్రారంభమైన సర్వే 20 వరకూ కొనసాగుతుందని మెప్మా యంత్రాంగం చెబుతోంది.

● **నిరాశ్రయుల గుర్తింపు....**

గత కొద్ది రోజులుగా ఆరు ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వేలో ఇప్పటివరకూ 170మంది నిరాశ్రయులను గుర్తించారు. ఆరు పట్టణాల్లో దాదాపు వెయ్యి నుంచి 1500 వరకూ ఈ తరహా నిరాశ్రయులుంటారని అంచనా వేస్తున్నారు. వీరిందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు వారికి రాత్రిపూట బస చేసేందుకు వసతిగృహాలను ఏర్పాటుచేస్తారు. వీరికి రాత్రిపూట భోజనం, ఉదయం అల్పాహారాన్ని అందిస్తారు. పగలు తమ పనులు పూర్తి చేసుకుని రాత్రికి ఈ వసతిగృహాలకు చేరుకోవాలి.

● **వసతిగృహాల ఏర్పాటుకు సన్నాహాలు...**

ఇప్పటికే శ్రీకాకుళం గొంటివీధిలో ఒక నిరాశ్రయుల కేంద్రం ఉంది. దీని నిర్వహణలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. దీనిని సమూలంగా మార్పు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. జిల్లావ్యాప్తంగా సర్వే పూర్తయిన తర్వాత మిగిలిన అన్ని పట్టణాల్లోనూ కొత్తగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఇందుకు ప్రతిపాదనలు కూడా రూపొందించారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే అక్కడ నైట్‌షెల్టర్లను ఏర్పాటు చేస్తారు.

కేంద్రాల్లో అన్ని వసతులు

జిల్లాలో శ్రీకాకుళంతో పాటు మిగిలిన ఐదు పురపాలక సంఘాల్లోనూ వసతిగృహాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా నిరాశ్రయులకు గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేస్తున్నాం. త్వరలో ప్రభుత్వానికి నివేదిక పంపుతాం. రాత్రి వసతిగృహాల ఏర్పాటు వల్ల ఎందరో అభాగ్యులు ప్రయోజనం పొందుతారు. పగలు పనులు చేసుకుని రాత్రిపూట హాయిగా నిద్రపోతారు. ఇందుకు వసతిగృహాల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం. నిబంధనల ప్రకారం అర్హులకే ఆశ్రయం కల్పిస్తాం. పూర్తిస్థాయిలో ఉపాధి పొంది, ఇక్కడ ఉండాల్సిన అవసరం లేదని భావించినప్పుడు వారిని బయటకు పంపి అర్హులైన మరికొందరికి అవకాశం కల్పిస్తాం.

ఎస్.త్రినాథరావు, పీడీ,
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ

శ్రీకాకుళంలో సినిమాలు

కీర్తిక	నక్షత్రం
కిన్నెర	నేనే రాజు.. నేనే మంత్రి
కీర్తన	జయ జానకి నాయక
సూర్యమహల్	లై
మారుతి	జయ జానకి నాయక
సన్‌మ్యాక్స్	జయ జానకి నాయక
సరస్వతీమహల్	రారండోయ్ వేడుక చూద్దాం
ఎస్వీసీ	ఫిదా
రామకృష్ణ	ఆనందోబ్రహ్మ

8 పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్లు పూర్తి

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని 8 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్లు పూర్తి చేసినట్టు డాక్టర్ రాజశేఖర్ ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు సుమారు 280 మంది విద్యార్థులకు ఈ టీకాలు వేశామన్నారు. సోమవారం నుంచి అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని 4,5,6,7,9,10,11,12,13,14 వార్డుల్లో ఈ వ్యాక్సిన్లు వేయనున్నామన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ సహకరించాలి ఆయన అన్నారు.



నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం

బెంతు ఒరియా కులస్తులకు న్యాయం చేయండి

తలతంపర(కంచిలి): జిల్లాలో ఉన్న బెంతు ఒరియా కులస్తులకు న్యాయం చేయాలని ఆ సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మండలం ఆముదాలపుట్టుగలో బెంతు ఒరియా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి శివబిసాయి అధ్యక్షతన సంఘ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కులస్థులకు కులధ్రువపత్రాలు మంజూరు చేయకపోవడంతో నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. బెంతు ఒరియాలను ఎస్టీల్లో చేరుస్తామని స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు,ఎంపి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకులు తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

● *జిల్లా కార్యవర్గం ఎంపిక*

ఈ సందర్భంగా జిల్లా బెంతు ఒరియా సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భగవాన్ బిసాయి, ఉపాధ్యక్షునిగా పరుశరామ్ బిసాయి, హరికృష్ణ బిసాయి, ప్రధాన కార్యదర్శిగా శివ బిసాయి, సంయుక్త కార్యదర్శులుగా ధనుంజయ దొళాయి, ఖెత్రో దొళియా, భైరవ సాహు, కోశాధికారిగా మోహన్‌సాహు, గౌరవ అధ్యక్షునిగా చిత్ర సేనసాహులు ఎంపికైనట్టు వారు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఉల్లాసంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

సోంపేట : స్థానిక కృష్ణసాయి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ద్వితీయ, తృతీయ, సంవత్సరం విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆహ్వానం పలికారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. నృత్యాలు, కేరింతలతో సందడి చేశారు. సెల్ఫీలు తీసుకుని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల అధినేత తమ్మినేని రామారావు మాట్లాడారు. డిగ్రీస్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటి కృషికి నిరంతరం శ్రమించాలన్నారు. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ బమ్మిడి ప్రకాష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీకాంత్, కృష్ణసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయశంకరం, కంచిలి కృష్ణసాయి కళాశాల ప్రిన్సిపాల్ జె.జయప్రకాశరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తులసమ్మకు విశేష పూజలు

ఇచ్ఛాపురం రూరల్ : మండలం లొద్దపుట్టి కూడలిలో కొలువైన ధనరాజు తులసమ్మకు ఆదివారం విశేష పూజలు చేశారు. వేకువ జామున 5గంటల నుండే భక్తుల తాకిడితో ఆలయం కిక్కిరిసింది. ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాలతో పాటు ఒడిశా గ్రామాల ప్రజలు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అమ్మవారికి పసుపు నీళ్లతో అభిషేకం చేసి అనంతరం పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తులసమ్మకు
పూజలు చేస్తున్న దృశ్యం

కొబ్బరి ప్యాక్‌హౌస్‌ను సద్వినియోగం చేసుకోండి

కవిటి రూరల్ : కొబ్బరి రైతులు ప్యాక్‌హౌస్ (కొబ్బరి నిల్వలు ఉంచే ఇల్లు) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని హార్టికల్చర్ ఏడీ ఎస్‌పి బాలసుబ్రమణ్యం అన్నారు. మండలం ప్రగడపుట్టుగలో కొబ్బరి రైతులతో ఆయన సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యాక్‌హౌస్ పథకం వల్ల కొబ్బరి రైతులకు ఎంతో ఆర్థిక లాభం చేకూరుతుందన్నారు. దీని ద్వారా కొబ్బరిని నిల్వ చేసుకొని, కురిడీలగా తయారు చేసి విక్రయించడం వల్ల మంచి లాభాలు పొందవచ్చాన్నారు. 1.50 లక్షల కాయలను నిల్వ ఉంచే సామర్థ్యం గల ప్యాక్‌హౌస్‌లు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 4.50 లక్షలు ధరగా నిర్ణయించిందని తెలిపారు. రూ. 2లక్షలు రాయితీ అందిస్తుందన్నారు. మిగిలిన సొమ్మును రైతు తన వాటా కింద పెట్టుకోవాలన్నారు. ఆసక్తి గల రైతులు కవిటి వ్యవసాయ కార్యాలయంలోని హెచ్‌వో శంకరదాస్‌కి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బల్లెడ కృష్ణారావు, బల్లెడ రవి, శంకర్, శ్రీకృష్ణ, వరప్రసాద్, గిరి, శివాజీ, అప్పలరాజు, రాజశేఖర్, శ్రీను, మన్మధరావు, హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీ సుబ్రమణ్యం

ఎన్‌వోఐఎస్ పరీక్షకు 950మంది హాజరు



కొల్లూరులో పరీక్షలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి



పరీక్షలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

కంచిలి : మండలంలోని ఆదివారం నిర్వహించిన ఎన్‌వోఐఎస్ పరీక్షలకు 950మంది హాజరైనట్టు మండల సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ కె.వెంకటరావు తెలిపారు. మండలంలోని 30 పంచాయతీల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు 844మంది స్త్రీలు, 113మంది పురుషులు హాజరయ్యారన్నారు. ఈ పరీక్షను ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరెడ్డి, మండల ప్రత్యేక అధికారి సత్యారావులు పర్యవేక్షించారు.

సోంపేట : మండలంలోని ఆదివారం నిర్వహించిన సార్వత్రిక అక్షరాస్యత పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలకు 1028 మంది హాజరుకావాల్సి ఉండగా 882 మంది హాజరయ్యారు. ఎంపీడీవో సీహెచ్ మల్లేశ్వరరావు, సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ ఎం.శంకరరావులు పర్యవేక్షించారు.

చైనా వస్తువులను బహిష్కరించండి

ఇచ్ఛాపురం : భారతీయులంతా చైనా వస్తువులను బహిస్కరించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ వ్యవస్థాపక ప్రముఖ్ పరమహంస పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఫొటోగ్రాఫర్ ప్రసాద్‌రెడ్డి అధ్యక్షన ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్ మన దేశం మీద దండెత్తుతుంటే చైనా దేశస్థులు వాళ్లకి మద్దతు పలుకుతున్నారన్నారు. చైనీయులు తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా బలోపేతం చేయడం సరికాదన్నారు. చైనా వస్తువులను బహిష్కరించి మన సత్తా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, జయకృష్ణ, నరసింహమూర్తి, కేశవరావు, మోహన్‌రావు, వెంకటరమణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

'క్రమశిక్షణకు మారుపేరు ఆర్‌ఎస్‌ఎస్'

సోంపేట : క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం, ఐకమత్యాన్ని కలిగిన సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అని విజయనగరం విభాగం వ్యవస్థ ప్రముఖుడు టీ.పరమహంస అన్నారు. సోంపేటలో ఆర్‌ఎస్‌ఎస్ మొదటి వార్షికోత్సం బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో టి.జోగారావు, ఆర్.హేమంత్, టి.రవి, బాలకృష్ణ, టి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ విధానానికి ఓయూ శ్రీకారం

ఇచ్ఛాపురం : విద్యార్థులకు సిలబస్ భారం తగ్గించేందుకు అంబేద్కర్ సార్వత్రిక విద్యాలయం ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తోందని వర్శిటీ అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ ఎస్వీ రమణ తెలిపారు. స్థానిక సార్వత్రిక కేంద్ర కార్యాలయంలో అధ్యయన కేంద్రానికి చెందిన అకడిమిక్ కౌన్సిలర్లకు సీబీసీఎస్ (ఛాయిస్ బెస్ట్ క్రెడిట్ సిస్టమ్)పై అవగహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ కో-ఆర్డినేటర్ మాట్లాడారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బీ.ఎ, బీకాం, బీఎస్సీ సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలన్నారు. ఏడాదిలో రెండు సార్లు పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 24వ గడువు ఉందని ఆయన తెలిపారు.

104 సమాచారం

కంచిలి: మండలంలోని కంచిలి పీహెచ్‌సీ పరిధిలో శాసనం, నారాయణపురం, గోకర్ణపురం గ్రామాల్లో సోమవారం 104 సేవలు అందిస్తున్నట్లు వైద్య అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఉమామహేశ్వరరావు 9440971644
ఈవోపీఆర్‌డీ
డి.సుదర్శనరావు 9490655182
ఎంఈవో
ధనుంజయ మజ్జి 9849860156
ఏఈ (హౌసింగ్)
కె.కృష్ణారావు 7093930229
ఏఈ (విద్యుత్‌శాఖ)
వీర్రాజు 9440812439
ఏవో (వ్యవసాయం)
పి.నవీన్ 8096696702
హెచ్‌వో (ఉద్యానవనశాఖ)
శంకర్‌దాస్ 7995086808
పశు వైద్యాధికారి
వి.రమణ 7680830777
ఏఈఈ (ఆర్‌అండ్‌బీ)
బి.రవికాంత్ 9440459129
ఏపీవో (ఎన్‌ఆర్‌జీఎస్)
కె.భాస్కరరావు 8790007186
ఏపీఎం (వెలుగు)
ఎం.చక్రపాణి 8008803898
జేఈ (పంచాయతీరాజ్)
కె.కృష్ణారావు 9400365869

- కవిటి

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈనెల21న గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారికి పట్టణంలోని వినియోగదారులైతే 22న, రూరల్ ప్రాంతాల వినియోగదారులైతే 23న సిలిండర్‌లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్దభైరవి గ్యాస్ ఏజన్సీ ద్వారా మండలంలో డొంకూరు, బూర్జుపాడు, కేశుపురం, సన్యాసిపుట్టుగ, తోపాటు కవిటి మండలంలో కవిటి, జాడుపూడి, బెలగాం గ్రామాల్లో గ్యాస్ సరఫరా జరుగుతుందని ప్రతినిది తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ ... దువ్వాడ జగన్నాథం
శ్రీమణికంఠ.. నిన్నుకోరి

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

కూర్మనాథ ఆలయంలో భక్తుల పూజలు

శ్రీకూర్మం (గార): కూర్మనాథుడి సన్నిధిలో ఆదివారం భక్తులు విశేషపూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామిసన్నిధిలో వార గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. లక్ష్మీతాయారు సన్నిధి, తాబేళ్లపార్కు, దశావతారాల పార్కు, శ్వేతపుష్కరిణిని దర్శించుకున్నారు. స్థానిక సత్యసాయి ధర్మక్షేత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మందిరం కన్వీనర్ అంధవరపు బాలకృష్ణమూర్తితో పాటు సత్యసాయి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రాగోలులో కారు విధ్వంసం

● మహిళలను ఢీకొట్టి..

పరారయ్యే ప్రయత్నంలో ఆరు బైక్‌లపై దూసుకెళ్లిన వైనం

● నలుగురికి గాయాలు ● ఇద్దరి పరిస్థితి విషమం

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం-పాలకొండ రోడ్డులో రాగోలు సమీపంలో ఆదివారం రాత్రి ఓ కారు విధ్వంసం సృష్టించింది. అదుపు తప్పి తొలుత సుహాసిని అనే మహిళను ఢీకొట్టింది. అక్కడి నుంచి పరారయ్యే ప్రయత్నంలో ఆరు బైకులపై దూసుకుపోయింది. ఈ ఘటనలో బైక్‌పై వెళ్తున్న కునుకుపేటకు చెందిన రామ్‌ప్రసాద్, హేమలతలకు గాయాలయ్యాయి. వీరితో పాటు ఆ సమయంలో అక్కడే ఉన్న బెండి సన్యాసిరావు గాయపడ్డాడు. స్థానికులు వెంబడించి కారును పట్టుకున్నారు. గాయపడిన వారాని చికిత్స నిమిత్తం జెమ్స్‌కు తరలించారు. కారుడ్రైవర్ మద్యం మత్తే కారణమనిపోలీసులు భావిస్తున్నారు.కాగా రామ్‌ప్రసాద్, హేమలతలపరిస్థితి విషమంగా ఉంది. హెచ్‌సీ జెన్నా కేసు దర్యాప్తు చేస్తున్నారు.



యోగా శిక్షణకు హాజరైన నగరవాసులు

యోగాతో మానసికోల్లాసం

పాతశ్రీకాకుళం : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆర్ట్‌ఆఫ్ లివింగ్ కన్వీనర్ కెఎస్ఎన్ మూర్తి అన్నారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో మూడురోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన ఆర్ట్‌ఆఫ్ లివింగ్ కార్యకర్తలు, ఢిల్లీకి చెందిన ఐఐటీ యువకులు పలు అంశాల్లో శిక్షణనిచ్చారు. శ్రీకాకుళం ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన 125 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పండిట్ రవిశంకర్ గురూజీ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో డాక్టర్ అమ్మన్నాయుడు, శంకరరావు, కె.సుధారేణుక, అరుణకుమారి, సందీప్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

కళింగపట్నంలో ఇళ్లకు జియోట్యాగింగ్



జియో ట్యాగింగ్ చేపడుతున్న సిబ్బంది

కళింగపట్నం (గార): ప్రభుత్వ ఆదేశాల మేరకు కళింగపట్నం పంచాయతీలో ఆదివారం ఇళ్లకు జియోట్యాగింగ్ కార్యక్రమం ప్రారంభించారు. ఇంతవరకూ ఇంటిపన్నులు వసూళ్లను పంచాయతీ కార్యదర్శి, గుమస్తాలు నిర్వహించేవారు. పూర్తివివరాలు జియోట్యాగింగ్ కావడంతో ఇంటిపన్నును అధికారులే నిర్ణయించనున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి ఎస్‌వీ ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల...సమీకృత

వసతిగృహం

ప్రారంభించిన ఐదేళ్లకే శిథిలావస్థకు..

(గార)

గారలో ఐదేళ్ల కిందట నిర్మించిన సమీకృత బాలుర వసతి గృహం అస్తవ్యస్తంగా మారింది. భవన నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలివ్వడంతో ప్రారంభించిన ఐదేళ్లకే అన్నీ పాడైపోతున్నారు. కిటికీల తలుపులు విరిగిపడి కనిపిస్తున్నాయి. ఎస్సీ, బీసీలకు చెందిన సుమారు 100 మందికి పైగా విద్యార్థులు ఇక్కడ వసతి పొందుతున్నారు. సుమారు 450 మంది విద్యార్థులు వసతి పొందేందుకు ఐదేళ్ల కిందట ఇక్కడ విశాలమైన వసతిగృహ భవనాన్ని నిర్మించారు. విద్యార్థులు పూర్తిస్థాయిలో చేరకపోవడంతో భవనం చాలావరకూ ఖాళీగా ఉంటోంది. ఈ నేపథ్యంలో రెండేళ్ల కిందట శ్రీకాకుళంలో నిర్వహిస్తున్న బీసీ బాలుర గురుకులాన్ని ఇక్కడకు తెప్పించి...ఇక్కడే నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి ఈ భవనంలో బీసీ బాలుర వసతిగృహం విద్యార్థులు, బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు మొత్తం 450 మంది వసతిపొందుతున్నారు. వంశధారనదికి దగ్గరగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. ఇది గమనించిన అప్పటి మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రహరీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. కానీ సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు నిర్మించిన దాఖలాలు లేవు. నేటికి ఐదేళ్లు కావస్తున్నప్పటికీ భవనం వెనుకవైపు ప్రహరీ నిర్మాణం నోచుకోలేదు. ఫలితంగా విద్యార్థులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తోంది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని...ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని విద్యార్థులు కోరుతున్నారు.



గారలోని సమీకృత వసతిగృహం ఇదే..



ఊడిపడిన కిటికీల తలుపులు



ప్రహరీ లేక బోసిగా కనిపిస్తున్న వెనుక భాగం

జీఎస్టీ అమల్లో బాధ్యతగా మెలగండి

ఆమదాలవలస: జీఎస్టీ అమల్లో ఆడిటర్లు బాధ్యతగా మెలగాలని విశ్రాంత డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వి.బద్రీనాథ్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఆదివారం జిల్లాలోని ఆడిటర్లు, చార్టెడ్ అకౌంటెంట్లతోపాటు ప్రాక్టీసర్లకు జీఎస్టీపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 100 మందికి పైగా చార్టెడ్ అకౌంటెంట్లు, ప్రైవేట్ ప్రాక్టీసర్స్ ఉన్నారని వీరు జీఎస్టీ అమల్లో జాగ్రత్త వహించాలన్నారు. డైమాండ్స్‌పై 0.25 శాతం, బంగారంపై 3శాతం, తినుబండారాలపై 5శాతం, సైకిళ్లు, మందులు, పాదరక్షలపై 12 శాతం, ఐరన్, బిస్కెట్లపై 18 శాతం, మోటార్ సైకిళ్లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు ఇతర గృహోపకరణాలపైన 28 శాతం పన్ను విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ట్యాక్స్ ప్రాక్టీసనర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆడిటర్లు కేవీఎన్ నాగేశ్వరరావు, టీవీ శ్యామసుందరరావు, బి.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

భగవత్ సాక్షాత్కారమే మానవజన్మ లక్ష్యం

పొందూరు: మానవ జన్మ అంతిమ లక్ష్యం భగవత్ సాక్షాత్కార మేనని ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు, ఆనందాశ్రమ పీఠాధిపతి స్వామి శ్రీనివాసానంద అన్నారు. కృష్ణాపురం ఆనందాశ్రమంలో ఆదివారం నిర్వహించిన 174వ సత్సంగ మాధురి కార్యక్రమంలో భక్తుల నుద్దేశించి ఆధ్యాత్మిక ప్రశంగం చేశారు. సత్సంగాలు మానవులను సన్మార్గంలో నడిపించడానికి దోహదపడతాయని అన్నారు.

గణేష్ వేడుకల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

గార: గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్ఐ బలివాడ గణేష్ సూచించారు. ఆదివారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలపాలు వద్ద డీజే మైక్‌సెట్ ఏర్పాటుకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. గణపతి విగ్రహం ఎన్ని అడుగులు ఏర్పాటు చేస్తున్నది, విద్యుత్ లైట్లు, ఇతర ఏర్పాట్లు విషయమై ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో సమాచారమందించాలన్నారు. గణపతి నిమజ్జనం జరిపే రోజు, విగ్రహం తిరు వీధి రూటు తదితర వివరాలు తెలపాలన్నారు. గణపతి మండపాలు వద్ద రాత్రి 10గంటలు తరువాత మైక్‌సెట్‌లను ఆపివేయాలన్నారు. మండపాలు వద్ద ఎటువంటి సంఘటనలు జరిగినా సంబంధిత కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్ఐ చెప్పారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

బూరవెల్లి (గార): మండలంలో ఎన్ఐఓఎస్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 24 గ్రామ పంచాయతీ కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 839 మంది వయోజనులు హాజరయ్యారు. సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ కుంచాల సుధాకరరావు పర్యవేక్షించారు. బూరవెల్లిలో పరీక్షా కేంద్రాన్ని వయోజనవిద్య ఉప సంచాలకులు జి.కృష్ణారావు, ఏపీ మహిళా సమతా సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.సత్యవేణి, డివిజనల్ సూపర్‌వైజర్ అల్లు సోమేశ్వరరావు తదితరులు పరిశీలించారు. వీరితో పాటు సర్పంచ్ ప్రతినిధి మళ్ల అబ్బాయినాయుడు, గ్రామ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్‌లో... శతశాతం అక్షరాస్యతే లక్ష్యంగా పనిచేస్తున్నామని వయోజన విద్య డీడీ జి.కృష్ణారావు అన్నారు. ఆదివారం తండేంవలసలో జరుగుతున్న ఐదో తరగతి ఓపెన్‌స్కూల్ పరీక్షలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 724 మంది ఈ పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. ఆయన వెంట సూపర్‌వైజర్ అల్లు సోమేశ్వరరావు, ఎంసీవో పి.గీతరాజు, సర్పంచ్ కుంచాల అర్జునరావు, ఎంపీటీసీ అంబటి వైకుంఠం తదితరులున్నారు.



పరీక్షను పరిశీలిస్తున్న వయోజన విద్య డీడీ

ఆంధ్రజ్యోతి 10 సోమవారం 21 ఆగస్టు 2017
ఇచ్ఛాపురం
ఇచ్ఛాపురం ● సోంపేట ● కంచిలి ● కవిటి

286 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ఇచ్ఛాపురం : మండలం ముచ్చింద్ర గ్రామంలో ఆదివారం వైసీపీ నాయకుడు డాక్టర్ కొంతాల గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 286 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం


యోగాలో శిక్షణ ఇస్తున్న దృశ్యం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఇచ్ఛాపురం : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగా గురువు యోగా భానుదాసు అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో యోగా శిక్షణ తరగతులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం చేయడం వల్ల రోగాలు దరిచేరవన్నారు. అనంతరం యోగా, ధ్యానం, ప్రాణాయమం, ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. మధుమోహంతో బాధపడుతున్న వారు యోగా చేస్తే ఉపశమనం ఉంటుందన్నారు. ఇచ్ఛాపురం పతాంజలి యోగా గురువు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

గర్భిణి, బాలింతల వివరాలు సేకరించండి


మాట్లాడుతున్న సూపర్‌వైజర్ నాగలక్ష్మీ

కవిటి : మండలంలోని గర్భిణులు, బాలింతల వివరాలు సేకరించాలని ఐసీడీఎస్ కమిటి సూపర్ వైజర్ నాగలక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం జగతిలో అంగన్‌వాడీ కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని కేంద్రాల్లోని గర్భిణులు, బాలింతల ఆధార్, ఫోన్ నెంబర్లు, ఐడీ నెంబర్లు సేకరించాలన్నారు. వీరికి తప్పనిసరిగా పౌష్టికాహారం అందజేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను విధిగా తెరవాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దేశభక్తిని పెంపొందించుకోండి

శావసానపుట్టుగ (కవిటిరూరల్): పాఠశాల ఆవరణలో దేశనాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో దేశభక్తి భావం పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని డాక్టర్ దాస్, నర్తు రామారావులు అన్నారు. మండలం శావసానపుట్టుగలో నర్తు జ్ఞానేశ్వరి (ఇందిరమ్మ) ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త డా. నర్తుశేషగిరి ఆర్థిక సహాయంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి, స్వామి వివేకానంద, అబ్దుల్‌కలాం, మహాత్మా గాంధీ విగ్రహాలను డాక్టర్ దాస్, నర్తురామారావులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. తద్వారా విద్యార్థులు దేశనాయకుల స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పేద విద్యార్థి నర్తు జయరాంకు రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నర్తు పురుషోత్తం, ఉలాల శేషయాదవ్, దుర్గా ప్రసాద్ పట్నాయక్, ఎం.కోదండరావు, కడియాల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


దేశ నాయకుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రహ'దారుణం'

- అధ్వానంగా రాజపురం-కలమాలయిపుట్టుగ రోడ్డు
- మరిన్ని గ్రామాల పరిస్థితి ఇంతే
- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- పట్టించుకోని అధికారులు


చెరువును తలపిస్తున్న రాజపురం, కమలయిపుట్టుగ రోడ్డు


బురదమయమైన రోడ్డు

కవిటి రూరల్ : ప్రభుత్వం అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణానికి ప్రత్యేక కృషి చేస్తోంది. కొన్నిచోట్ల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. అధికారులు పర్యవేక్షణ లోపంతో పనులు మందకొడిగా సాగుతున్నాయి. ముఖ్యంగా రాజపురంనుంచి కమలాయిపుట్టుగకు సుమారు 2.1 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి జనవరిలో ఎస్‌డీపీ నిధుల నుంచి రూ.4లక్షలు మంజూరు చేశారు. రోడ్డు పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా ఇంతవరకూ పూర్తిస్థాయిలో పనులు జరగలేదు. అక్కడక్కడ గ్రావెల్‌వేసి తుతూమంత్రంగా పనులు చేపట్టారనే విమర్శలు కూడా ఉన్నాయి. కాంట్రాక్టర్ ఇష్టాసారంగా పనులు చేపడుతున్నా.. పర్యవేక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారే తప్పా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

నిత్యం ప్రమాదాలు...

ఈ రోడ్డు గుండానే మలాయిపుట్టుగ, బలరాంపురం, రాజపురం గ్రామస్థులు రాకపోకలు సాగించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. చిన్నపాటి చినుకులకే ఎక్కడ చూసినా బురద, గోతులే దర్శనమిస్తున్నాయి. ఈ రహదారిపై ప్రయాణించే వాహనచోదకులు, పాదచారులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆటోలు, మినీ వ్యాన్లు, స్కూల్ బస్సులు బురదలో కూరుకుపోతున్నాయి. రోడ్డు నిర్మాణానికి వేసిన గ్రావెల్ వదిలేయడంతో రాత్రి సమయాల్లో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై పలుమార్లు నాయకులు, అధికారుల వద్ద మోరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రాకపోకలకు అంతరాయం...



సరైన రహదారి లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. చిన్నపాటి వర్షానికే బురదమయమై వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయి. దీంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సుమారు 300 మంది విద్యార్థులు ఈ రహదారి గుండానే రాజపురం, కవిటి వెళ్తుంటారు. తరచూ గాయాలపాలవుతున్నారు. పలుమార్లు పాలకుల వద్ద విన్నవించుకున్నా ఫలితం శూన్యం.

-బి.జగ్గారావు, కమలాయిపుట్టుగ

తూతూ మంత్రంగానే...



రాజపురంనుంచి కమలాయిపుట్టుగకు సుమారు 2.1 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి జనవరిలో ఎస్‌డీపీ నిధుల నుంచి రూ.4లక్షలు మంజూరు చేశారు. అక్కడక్కడ గ్రావెల్‌వేసి తుతూమంత్రంగా పనులు చేపట్టి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు. పనులు పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం చినుకు పడితే చాలు రోడ్డు చెరువును తలపిస్తోంది. ప్రమాదాలకు నిలయంగా మారుతోంది.

- పి.శంకరరావు, కమలాయిపుట్టుగ



బురదలో కూరుకుపోయిన ప్రైవేట స్కూల్ బస్సు

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
డి.రామ్మోహన్ రావు	9492726038
ఎంపీడీవో	
సీహెచ్ శ్రీనివాసరెడ్డి	8790007115
ఈవోపీఆర్‌డీ	
పి.వసంతకుమారి	7382242950
ఎంఈవో(ఇంజినీరింగ్)	
ప్రవీణ్ కుమార్	9914334858
ఎంఈవో(ఎడ్యుకేషన్)	
ఉదయభాస్కర్	7680070739
ఏఈ (హౌసింగ్)	
దుర్గాప్రసాద్	7093930230
ఏఈ (విద్యుత్‌శాఖ)	
పి.దుర్గాప్రసాద్	9440812437
ఏఈ (ఇరిగేషన్)	
పాణిగ్రాహీ	8985236846
ఏవో (వ్యవసాయం)	
పి.కిరణ్‌వాణి	9908777355
ఏవో (ఉద్యానవనశాఖ)	
లలితాకుమారి	9666241308
పశు వైద్యాధికారి	
బి.శ్రీకాంత్	7680815777
ఏఈ (తాగునీటిశాఖ)	
మురళీ కిషోర్	7702113335
ఏపీవో (ఎన్ఆర్‌జీఎస్)	
వాసునాయుడు	7093875995
ఏపీఎం (వెలుగు)	
పి.కూర్మారావు	8008803911
సబ్ ఇన్‌స్పెక్టర్	
ఎం.వేణుగోపాలరావు	9440795840

- కంచిలి

మొక్కలతోనే వాతావరణ సమతుల్యం

కేశుపురం (ఇచ్ఛాపురం రూరల్): మొక్కలతోనే వాతావరణ సమత్యులత ఉంటుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వారి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఉద్యాన వనశాఖ డీడీ అప్పారావు అన్నారు. మండలం కేశుపురంలో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకంపై అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రైతులకు, ప్రజలకు మొక్కల పెంపకంపై సలహాలు, సూచనలు ఇచ్చారు. మొక్కదశలో ప్రతి రెండు రోజులకు రెండు పూటలా నీరుపోస్తే మొక్కలు వేగంగా పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దక్కత డిల్లీరావు, సర్పంచ్ నీలాపు చంద్రయ్య, డి.కామేశ్వరరావు, బి.భీమారావు, రైతులు పాల్గొన్నారు.

కవిటి : మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పి.శేఖర్ అన్నారు. సర్పంచ్ జన్మదినం పురస్కరించుకోని గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు ఆదివారం నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలతో మానవ మనుగడ సాధ్యమన్నారు. మొక్కలు నాటేందుకు అందరూ నడుంబిగించాలన్నారు. పచ్చదనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. వార్డు సభ్యులు వై.నాని పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న డీడీ అప్పారావు


కవిటిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ శేఖర్

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▶ ....
2. NGKI ▶ ....
3. DMBU ▶ ....
4. MEUT ▶ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▶ ....
2. తణంక్ష ▶ ....
3. త్తిడిఒ ▶ ....
4. సంవికా ▶ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం

ఆలయాల్లో హైకోర్టు జడ్జి పూజలు



జడ్జికి ఆదిత్యుని చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఈవో

అరసవల్లి: ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి టి.రజని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆలయానికి విచ్చేసిన ఆమెకు సహాయ కమిషనర్, ఇన్‌చార్జి ఈవో వి.శ్యామలాదేవి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆమె స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనివెట్టి మండపంలో ఆమెకు స్వామివారి ప్రత్యేక ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదాలను ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ అందజేశారు. స్వామి వారి చిత్రపటాన్ని ఈవో బహూకరించారు.

శ్రీముఖలింగేశ్వరుని సన్నిధిలో..

శ్రీముఖలింగం (జలుమూరు): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వరుడిని హైకోర్టు న్యాయమూర్తి టి.రజని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ సిబ్బంది, అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పూజలు, అభిషేకం చేయించారు. స్వామివారి శేష వస్త్రాలు అందించి దీవించారు. ఆలయ విశిష్టతను, పురాణ గాథను వివరించారు. ఆలయ శిల్పకళ సౌందర్యాన్ని, ఔన్నత్యాన్ని వివరించి స్వామి వారి గొప్పతనాన్ని విశదపరిచారు.

ఎండల మల్లన్న సన్నిధిలో

టెక్కలి : రావివలస ఎండల మల్లిఖార్జునస్వామిని ఆదివారం హైకోర్టు జడ్జి టి.రజని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ ఈవో జి. గురునాథరావు, ఆలయ కమిటీ చైర్మన్ ఎల్ఎల్ నాయుడు, అర్చకులు మోహనరావు మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మల్లిఖార్జునస్వామి లింగం వద్ద జడ్జి శీర్షాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆ మెకు ఆలయ ప్రాశస్త్యం వివరించారు. తీర్థ ప్రసాదాలను, స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఆమె వెంట ఆర్డీవో ఎం. వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, సీఐ కె.భవానీ ప్రసాద్, ఎస్ఐ జి.రాజేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బెండి గౌరీపతి, న్యాయవాదులు దివ్వల వివేకానంద, పైల అరుణ్ కుమార్, ధవళ రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.



శ్రీముఖలింగేశ్వరాలయంలో జడ్జి రజని

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

● ఐటీడీఏ పీవో శివశంకర్

సీతంపేట: విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంచేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ అన్నారు. ఆదివారం ఆయన సీతంపేటలో గిరి ఒలింపిక్స్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. నెలనెలా వెన్నెలలో భాగంగా సీతంపేట, పాతపట్నం, మందస క్లస్టర్ల పరిధిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సీతంపేటకు సంబంధించి బాలురకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో, బాలికలకు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. పాతపట్నంకు సంబంధించి పెద్దమడిలో, మందసకు సంబంధించి కిల్లోయిలో నాలుగు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 6, 7 తరగతులను జూనియర్ విభాగం, 8, 9, 10 తరగతుల విద్యార్థులను సీనియర్ విభాగం కింద విభజించినట్టు తెలిపారు. ఈ పోటీల్లో 56 పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్, అర్చరీ తదితర పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఫైనల్స్ 22, 23 తేదీల్లో సీతంపేటలో నిర్వహిస్తామన్నారు. 26, 27 తేదీల్లో యువతీ, యువకులకు ఆటల పోటీలు నిర్వహిస్తామని, 28న సీతంపేట ఐటీడీఏ సమావేశ మందిరంలో బహుమతులు అందజేస్తున్నట్టు చెప్పారు. ప్రథమ బహుమతిగా రూ.5,116, ద్వితీయ బహుమతిగా రూ.3,116, తృతీయ బహుమతిగా రూ.1,116 అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో జి. రామ్మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఈఎన్‌వీ నరేష్‌కుమార్, పీడీలు బీవీ రమణమూర్తి, విక్రమ్ భాస్కరరావు, ఎస్.మల్లిక, మంతిన వాసుదేవాచారి, ఏటీడబ్ల్యూవో మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీలో విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న పీవో, ఐటీడీఏ అధికారులు

క్రీడాకారుడైన పీవో..

బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ ఆటల పోటీల్లో పీవో క్రీడాకారుడు అవతారమెత్తారు. వివిధ ఆటల్లో పాల్గొని అందరిలో ఉత్సాహం నింపారు.



బాలికలతో కబడ్డీ ఆడుతున్న పీవో

అండర్- 16 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్ పోటీల్లో

సిక్కోలుపై అనంతపురం ఆధిక్యం

● ఆరు వికెట్లు తీసిన శ్రీకాకుళం బౌలర్ టి.విజయ్

● 154 పరుగులు చేసిన అనంతపురం బ్యాట్స్‌మన్ యోగానంద్

● రెండో ఇన్నింగ్ ఆడుతున్న జిల్లా జట్టు



ఆరు వికెట్లు తీసిన బౌలర్ విజయ్

నరసరావుపేటటౌన్ : గుంటూరు జిల్లా నరసరావుపేట ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్- 16 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్ పోటీ ఆదివారం రెండో రోజు అనంతపురం, శ్రీకాకుళం జట్ల మధ్య జరిగింది. శ్రీకాకుళం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 61 పరుగులను ఆలౌట్ అయింది.

అనంతపురం జట్టులో వి.గణేష్‌రెడ్డి నాలుగు వికెట్లు, బి. వెంకట రమణ నాలుగు వికెట్లు సాధించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంత పురం జట్టు 339 పరుగులు చేసి ఆలౌట్ అయింది. శ్రీకాకుళం జట్టు బౌలర్ టి.విజయ్ ఆరు వికెట్లు సాధించాడు. అనంతపురం జట్టులో బి.యోగానందరెడ్డి 154 పరుగులు, దత్తారెడ్డి 66 పరుగులు, హరనాథ్ 56 పరుగులు చేశారు.

అనంతరం శ్రీకాకుళం జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి ఒక వికెట్ నష్టపోయి ఎనిమిది పరుగులు సాధించింది. మూడో రోజు సోమవారం ఆట కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. అండర్ - 16 స్టేట్ సెలెక్టర్ ఎస్.కృష్ణమోహన్, జిల్లా సెలక్టర్ అమరనాథ్, ఏసీఏ కోచ్ వి.కృష్ణ, గ్రౌండ్ కోఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావు పోటీలను పర్యవేక్షించారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

● మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్‌నాయక్

వంగర : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆదుకుంటోందని మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్‌నాయక్ తెలిపారు. ఆదివారం ఆయన మడ్డువలస రిజర్వాయర్‌లోని కేజ్ కల్చర్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు చోట్ల కేజ్‌కల్చర్ ఏర్పాటు చేసినప్పటికీ ఎక్కడాలేనివిధంగా మడ్డువలసలో మంచి ఫలితాలు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. మడ్డువలసలో మరో కేజ్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.36 లక్షలు విడుదల చేసినట్టు చెప్పారు. ఇందుకు సంబంధించిన సామగ్రి వారణాసి నుంచి బయల్దేరిందని, రెండు నెలల్లో రెండో కేజ్ పూర్తవుతుందని తెలిపారు. 45 మందికి రూ.57 లక్షలు వలలు, బోట్లు, ఇతరత్రా సామగ్రి అందించినట్టు కమిషనర్ తెలపగా, మిగతా 502 మంది సభ్యులకు రుణాలు మంజూరు చేయాలని సొసైటీ అధ్యక్షుడు పెనుబోతు దుర్గారావు కమిషనర్‌ను కోరారు. దీనిపై స్పందించిన ఆయన అందరికీ రుణాల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేప పిల్లలకు అనువైనప్రదేశంగా మడ్డువలసను గుర్తించి, రెండు చేప పిల్లల పెంపకం యూనిట్లను మంజూరు చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

ఈయన వెంట హైదరాబాద్‌కు చెందిన మత్స్య శాఖ ఏడీ గోపిరెడ్డి, పలాస ఏడీ శ్రీనివాస్, పాలకొండ ఏడీ నిర్మలాకుమారి, ఎఫ్‌డీవో గంగాధ ర్, సొసైటీ సభ్యులు, మత్స్యకారులు ఉన్నారు.



మడ్డువలసలో కేజ్‌లను పరిశీలిస్తున్న కమిషనర్

ఆర్థికంగా బలోపేతం కండి



మత్స్యకారులతో మాట్లాడుతున్న కమిషనర్

గోపాలపురం (పాలకొండటౌన్): మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని మత్స్యశాఖ కమిషనర్ రామ్‌శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన గోపాలపురం, తుడ్డలి గ్రామాల్లో మత్స్యకారుల సాగు చేస్తున్న చేపల చెరువులను పరిశీలించి మాట్లాడారు. మిషన్ ఫింగర్‌వింగ్స్ పథకంలో భాగంగా మత్స్యకారులకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. దీనికి సంబంధించి మత్స్యకారులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. చిరు చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ మత్స్య సంఘాలకు వందశాతం వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఆయన వెంట మత్స్య శాఖ జేడీ కృష్ణ మూర్తి, ఏడీ నిర్మలాకుమారి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి గంగాధర్‌రావు, మత్స్యకారుల సంఘ నాయకులు పి.మురళీకృష్ణ ఉన్నారు.



మత్స్య శాఖ కమిషనర్‌కు ఆదిత్యుని చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేస్తున్న ఈవో, ఆలయ ప్రధాన అర్చకుడు

ఆదిత్యుని సన్నిధిలో ..

అరసవల్లి: ఆరోగ్య ప్రదాత, శ్రీ సూర్యనారాయణస్వామిని దర్శించుకోవడం ఆనందకరంగా ఉందని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన స్వామి వారి దర్శనానికి అరసవల్లి వచ్చారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఇన్‌చార్జి ఈవో వి.శ్యామలాదేవి స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అనివెట్టి మండపంలో స్వామి వారి ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదాలను, ఆదిత్యుని చిత్రపటాన్ని ఆయనకు ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ అందజేశారు.

ఆంధ్రజ్యోతి ఆమదాలవలస
9
సోమవారం 21 ఆగస్టు 2017
ఆమదాలవలస ● సరుబుజ్జిలి ● బూర్జ ● పొందూరు

సీసీ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు

బూర్జ: మండలంలోని ప్రతి పంచాయతీలో సీసీ రహదారుల నిర్మాణాలు చేపట్టాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కూన రవికుమార్ రూ.4.8 కోట్లు నిధులు మంజూరు చేశారని మండల జేఈ దుర్గాప్రసాద్ తెలిపారు. 27 పంచాయతీలకు సంబంధించి 64 సీసీ రహదారుల నిర్మాణానికి ఈనిధులను వెచ్చించనున్నట్లు చెప్పారు. వీటితోపాటు మరో రూ.7 కోట్లతో ప్రణాళికలు వేసి నిధులు మంజూరుకు ప్రతిపాదనలు చేశారన్నారు. ప్రతి పంచాయతీ అభివృద్ధికి రూ.25 లక్షలు కేటాయించామని చెప్పారు. ఆయా పంచాయతీల సర్పంచ్‌లు మండల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

జీఎస్టీ అమల్లో బాధ్యతగా మెలగండి


మాట్లాడుతున్న విశ్రాంత డిప్యూటీ కమిషనర్ బద్రీనాథ్

ఆమదాలవలస: జీఎస్టీ అమల్లో ఆడిటర్లు బాధ్యతగా మెలగాలని విశ్రాంత డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వి.బద్రీనాథ్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఆదివారం జిల్లాలోని ఆడిటర్లు, చార్టెడ్ అకౌంటెంట్లతోపాటు ప్రాక్టీసర్లకు జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 100 మందికి పైగా చార్టెడ్ అకౌంటెంట్లు, ప్రైవేట్ ప్రాక్టీసర్స్ ఉన్నారని వీరు జీఎస్టీ అమల్లో జాగ్రత్త వహించాలన్నారు. డైమాండ్స్‌పై 0.25 శాతం, బంగారంపై 3శాతం, తినుబండారాలపై 5శాతం, సైకిళ్లు, మందులు, పాదరక్షలపై 12 శాతం, ఐరన్, బిస్కెట్లపై 18 శాతం, మోటార్ సైకిళ్లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు ఇతర గృహోపకరణాలపైన 28 శాతం పన్ను విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ట్యాక్స్ ప్రాక్టీసనర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆడిటర్లు కేవీఎన్ నాగేశ్వరరావు, టీవీ శ్యామసుందరరావు, బి.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

భగవత్ సాక్షాత్కారమే మానవజన్మ లక్ష్యం

● ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద


మాట్లాడుతున్న స్వామి శ్రీనివాసానంద

పొందూరు: మానవ జన్మ అంతిమ లక్ష్యం భగవత్ సాక్షాత్కారమేనని ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు, ఆనందాశ్రమ పీఠాధిపతి స్వామి శ్రీనివాసానంద అన్నారు. కృష్ణాపురం ఆనందాశ్రమంలో ఆదివారం నిర్వహించిన 174వ సత్సంగ మాధురి కార్యక్రమంలో భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రశంగం చేశారు. సత్సంగాలు మానవులను సన్మార్గంలో నడిపించడానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో శ్రీకూర్మాం అర్చకులు జగన్నాథం భగవత్, పాలకొండ జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదర్, విశ్వహిందూ ప్రచారక్ రామారావు, వి.సూర్యనారాయణ, కె.రమణమూర్తి పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికులకు అన్నింటా కష్టాలే

పొందూరు: మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు అన్నింటా కష్టాలే మిగులుతున్నాయని ఎండీఎం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్.సత్యనారాయణ అన్నారు. మండలకేంద్రంలో పొందూరు, జి.సిగడాం మండలాల ఎండీఎం కార్మికుల సమావేశం నిర్వహించారు. 16 సంవత్సరాలుగా వండి వడ్డిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎండీఎం వర్కర్లకు వారానికి 3 గుడ్లు ఇస్తూ ఏజన్సీలకు మాత్రం 6 గుడ్లకు బిల్లులు అందిస్తోందని వాపోయారు. ఎండీఎం కార్మికులకు కార్మిక చట్టం ప్రకారం నెలకు రూ.18,000 చెల్లించాల్సి ఉన్నప్పటికీ కేవలం రూ.1,000ను చెల్లిస్తూ మోసం చేస్తోందని ఆరోపించారు. వంట ఏజన్సీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూస్తున్న ప్రభుత్వం ఈ ఆలోచనను విడనాడాలని, కార్మికుల సంక్షేమంపై దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాకు అందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎండీఎం వర్కర్ల రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్.అంజలి, కార్యదర్శి పద్మ, రెండు మండలాల కార్మికులు పాల్గొన్నారు.

ఉచితంగా జింక్ సల్ఫేట్ సరఫరా

బూర్జ: మండల కేంద్రంలో జింక్‌ను ఉచితంగా అందజేస్తున్నట్లు వ్యవసాయాధికారి పైడి లతశ్రీ తెలిపారు. ఖరీఫ్‌లో వరి వేసుకున్న రైతులందరికీ ముందస్తుగా జింక్ సల్ఫేట్‌ను వినియోగిస్తే ఆపొలంలో జింకులోటు తీరి వరి దిగుబడి అధికంగా ఉంటుందన్నారు. పొలాల్లో జింకులోపాన్ని తీర్చేందుకు ప్రభుత్వం ఉచితంగా జింకుసల్ఫేట్ అందజేస్తుందని తెలియజేశారు. అలాగే వివిధ రకాల పురుగు మందులను కూడా రాయితీపై రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అడ్డంకులు తొలగినా.. ఆరంభానికి జాప్యమా..?

● కూరగాయల మార్కెట్ నిర్మాణంపై పలు అనుమానాలు

● వ్యాపారుల అంగీకారం కుదిరినా ప్రారంభంకాని వైనం

ఆమదాలవలస: పట్టణంలో ఉన్న కూరగాయాల మార్కెట్ నిర్మాణం జరిగేనా.. అంటూ అటు వర్తకులు, ఇటు పట్టణ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ అధునాతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం ఐదేళ్ళక్రితం రూ.60 లక్షలు మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి శిలాఫలకం వేసి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అయితే పాత మార్కెట్‌ను ఖాళీ చేసి వెళ్లేందుకు వ్యాపారులు నిరాకరించారు. ఈనేపథ్యంలో 2014 అసెంబ్లీ ఎన్నిక కూత వినిపించడంతో పనులు ప్రారంభానికి నోచుకోలేదు.

చర్చలు విఫలం..

కూరగాయల మార్కెట్ పనులు చేపట్టేందుకు చైర్‌పర్సన్ తమ్మినేని గీత ముందుకు వచ్చారు. ఖాళీ చేసి వెళ్లాలని వర్తకులపై ఒత్తిడి తెచ్చారు. మార్కెట్ నిర్మాణం చేపట్టిన తరువాత వ్యాపారం చేసిన వర్తకులకు రాసి ఇస్తేనే ఖాళీ చేస్తామని వారు పట్టుబట్టారు. సిటిజన్ ఫోరం, పట్టణ పెద్దలు చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. ఎమ్మెల్యే సమక్షంలో చర్చలు జరిగాయి. ఎమ్మెల్యే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని చెప్పినా.. వర్తకులు లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని మొండి చేశారు.

మార్కెట్ తొలగింపు..

తీవ్ర నిరసనల మధ్య పోలీసుల సమక్షంలో మార్కెట్‌ను 2015 ఆగస్టు నెలలో పురపాలక సంఘ అధికారులు మార్కెట్‌ను తొలగించారు. దీంతో ఆగ్రహించిన వ్యాపారులు విపక్షం సహాయంతో కోర్టును ఆశ్రయించారు. ప్రత్యామ్నాయ మార్గం చూపించకుండా మార్కెట్ తొలగించినందుకు హైకోర్టు పురపాలక సంఘానికి మొట్టికాయలు పెట్టింది.

తాత్కాలిక షెడ్‌ల ఏర్పాటు

మోణంగి వారి వీధిలో రూ.లక్షలు వెచ్చించి తాత్కాలిక షెడ్‌లు నిర్మించారు. అయితే మౌలిక సదుపాయాలు లేవంటూ.. వ్యాపారులు మరి కొన్నాళ్లు పనులు నిలుపుదల చేసే విధంగా స్టే తెచ్చుకున్నారు. మార్కెట్‌ను తొలగించిన పాత స్థలంలోనే తాత్కాలిక టెంట్లు వేసుకుని వ్యాపారాలు సాగించారు.

వ్యాపారస్తుల తొలగింపు..

కోర్టు ఆదేశాలను అనుసరించి జిల్లా కలెక్టర్ వ్యాపారస్తులకు ఉత్తర్వులు అందించారు. అయినా వ్యాపారులు ముందుకు రాలేదు. పురపాలక సంఘం అధికారులు చేపడుతున్న ప్రత్యామ్నయ పద్ధతులను కోర్టుకు వివరించింది. దీంతో కోర్టు వ్యాపారుల స్టే పొడిగింపునకు నిరాసక్తత చూపింది. ఈక్రమంలో జూలై 8న పురపాలకసంఘ అధికారులు పోలీసుల సహాయంతో వ్యాపారస్తులను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు.

అధికారులతో విపక్షాల వాగ్వాదం..

వ్యాపారులతో కలిసిన విపక్షాలు కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు అధికారులతో వాగ్వాదానికి దిగారు. కోర్టుకు స్టే కొనసాగించలేదని వ్యాపారులకు ప్రత్నామ్యయ ఏర్పాట్లు చూపించాలని పేర్కొందని 2016 డిసెంబర్ తరువాత కోర్టు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని లిఖిత పూర్వకంగా వ్యాపారులకు చూపించారు.

కథ సుఖాంతం..

మార్కెట్ తొలగింపు తరువాత చేసేదిలేక వ్యాపారులు మీ సేవా కేంద్రం పక్కన ప్రత్యామ్నయం చూపించి మార్కెట్ నిర్మాణం చేపట్టిన తరువాత ప్రస్తుతం ఉన్న 42 మందికి షాపులు కేటాయిస్తే తాము వెళ్లిపోతామని అంగీకరించారు. దీంతో కథ సుఖాంతం అయ్యింది.


ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీ నిర్మాణ స్థలం

అధికారులూ మేల్కోండి

వ్యాపారుల అంగీకారం కుదిరి నేటికి 40 రోజులు పూర్తి కావస్తున్నా మార్కెట్ నిర్మాణంపై దృష్టి సారించలేదు. ఇప్పటికే ఏళ్ళ తరబడి నిధులు బ్యాంకుల్లో మూలుగుతున్నాయి. నిధులు వెనక్కి వెళ్లక ముందే అధికారులు మేల్కోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కేసు ఉపసంహరించుకోండి



వ్యాపారులకు కోర్టు చెప్పిన విధంగా మీసేవా కార్యాలయం పక్కనే ఉన్న స్థలంలో ప్రత్యామ్నయంగా పునరావసం కల్పించాం. అక్కడే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వ్యాపారులు కోర్టులో కేసు ఉపసంహరించుకోవాల్సి ఉంది.

- బొడ్డేపల్లి రాము, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

తూతూమంత్రంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

బూర్జ: మండలంలో వయోజనులకు నేషనల్ లిటరసీ మిషన్ అధారిటీ వారు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. మండలవ్యాప్తంగా సాక్షరభారత్ కేంద్రాల్లో నిర్వహించిన ఈపరీక్షలు తూతూమంత్రంగానే జరిగాయి. ఈపరీక్షలకు సాక్షరభారత్ కేంద్రాల్లో విద్య నేర్చుకుంటున్న వారితోపాటు నూతన అక్షరాస్యులు, బడి మానివేసిన వారికి నిర్వహించాల్సి ఉంది. ఈపరీక్షలకు 10,025 మంది హాజరుకావల్సి ఉండగా 854 మంది మాత్రమే హాజరయ్యారని మండల కోఆర్డినేటర్ జల్లు కృపాకర్ తెలిపారు. వర్షాలు కారణంగా అనుకున్న స్థాయిలో పరీక్షలకు హాజరుకాలేదని చెప్పారు.

సరుబుజ్జిలి: మండలంలోగల 21 సాక్షర భారత్ కేంద్రాల్లో ఆదివారం ఎన్ఐవోఎస్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించారని సాక్షర భారత్ ఏపీవో నాగేశ్వరరావు అన్నారు. ఈ పరీక్ష పరిశీలనకు వచ్చిన ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అక్షరాస్యతను పెంచడంలో సాక్షర భారత్ కోఆర్డినేటర్లదే బాధ్యత అన్నారు. కార్యక్రమంలో గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



ఆమదాలవలసలోని వంజంగి, పొందూరులల్లో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

వంజంగి (ఆమదాలవలస రూరల్): మండలంలోని నిరంతర విద్యా కేంద్రాల్లో 746 మందికి అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు. వంజంగిలో ఆదివారం ఈ పరీక్షల తీరును ఇన్‌చార్జి ఎంపీడీవో ఎంఏ హబీబ్, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ చల్లా కామేశ్వరరావు, సర్పంచ్ యండ అప్పలనాయుడు పరిశీలించారు.

పొందూరు: సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 29 పంచాయతీల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. మండలంలో 1,028 మంది పరీక్షకు హాజరుకావల్సి ఉండగా 948 మంది హాజరయ్యారు. ఈ పరీక్షలను మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పరిశీలించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఆమదాలవలస రూరల్: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందనే అంశంపై రైల్వేస్టేషన్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు రాజేశ్వరీ, శాంతారాం, సాయిరాజులు వీధి నాటికను ప్రదర్శించారు. ప్లాస్టరాఫ్ పారిస్‌తో చేసిన వినాయక బొమ్మలను వినియోగిస్తే కలిగే నష్టాలను కళ్లకు కట్టినట్లు చూపించారు. కరగని రంగులు వినియోగించి తయారు చేసిన విఘ్నేశ్వర ప్రతిమలను నిమజ్జనం చేస్తే ఆ నీటిని పశువులుగాని మనుషులు గాని సేవిస్తే రోగాల బారిన పడుతారని హెచ్చరించారు. పది రోజుల పాటు మండలంలో కూడా ఈ నృత్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు.


వీధి నాటిక ప్రదర్శిస్తున్న దృశ్యం

ముమ్మరంగా ఉబాలు

పొందూరు: మండలంలో ఉబాలు కార్యక్రమం దాదాపుగా పూర్తయింది. వర్షాలు తరచుగా కురుస్తుండడంతో మండలంలో మెట్టప్రాంతంలోను వరినాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. నారాయణపురం, మడ్డువలస కాలువల పరిధిలో ఇప్పటికే నాట్లు పూర్తయ్యాయి. మెట్ట ప్రాంతాల్లోను అక్కడక్కడా తప్ప అన్ని ప్రాంతాలలోనూ వరినాట్లు ముమ్మరంగా సాగాయి. వర్షం ఆశాజనకంగా కురవడం మెట్ట రైతులకు ప్రాంత రైతులకు కలిసొచ్చింది.

మహిళా అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

వెంకటాపురం (లావేరు): మహిళా అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని ఏపీ మహిళాసమతా సొసైటీ డీఆర్‌పీ జి.ఝాన్సీరాణి తెలిపారు. ఆదివారం వెంకటాపురంలో మహిళల అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అమలుచేస్తున్న పథకాల గురించి తెలుసుకోవాలన్నారు. మగువలు చదువుకుంటే ఆ ఇళ్లంతా చదువుకున్నట్లేనని చెప్పారు. బడి ఈడు పిల్లలందర్నీ పాఠశాలలో చేర్పించే బాధ్యత మహిళలు తీసుకోవాలని సూచించారు.

ప్రజలను చైతన్యపర్చడంలో యువత ముందుండాలి



బెస్ట్ యూత్ క్లబ్ అవార్డ్‌ను అందజేస్తున్న ఆర్డీవో దయానిధి

చిలకపాలెం(ఎచ్చెర్ల): ప్రజలను చైతన్యపర్చడంలో యువత ముందుండాలని శ్రీకాకుళం ఆర్డీవో బలివాడ దయానిధి కోరారు. శివానీ ఇంజినీరింగ్ కళాశాల (చిలకపాలెం జంక్షన్)లో ఎన్‌వైకే వలంటీర్ల శిక్షణ తరగుతుల ముగింపు సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజాహిత కార్యక్రమాల్లో యువత ప్రధాన భూమిక పోషించాలన్నారు. గ్రామాభివృద్ధికి యువత దోహదపడాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. మూఢ విశ్వాసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలను వీడి రక్తదాన శిబిరాలను నిర్వహించాలన్నారు. సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఎన్‌వైకే చక్కని వేదిక అని చెప్పారు. జిల్లా క్షేత్ర ప్రచారాధికారి డాక్టర్ జి.కొండలరావు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు చెందిన యువత 15 రోజుల పాటు రెసిడెన్సియల్ శిక్షణ పొందడం అభినందనీయమన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి మాట్లాడుతూ యువత మేల్కొంటే దేశానికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఎన్‌వైకే కోఆర్డినేటర్ కేవీ రమణ మాట్లాడుతూ ఈ ఏడాది నియమితులైన వలంటీర్లకు వివిధ అంశాలపై శిక్షణను విజయవంతంగా పూర్తిచేశామన్నారు. ఐదు జిల్లాలకు చెందిన వలంటీర్లు శిక్షణ ద్వారా తెలుసుకున్న విషయాలను భవిష్యత్‌లో వినియోగించాలన్నారు. శిక్షణ పొందిన వలంటీర్లకు సర్టిఫికేట్లను అందజేశారు. జిల్లాలో బెస్ట్ యూత్ క్లబ్ అవార్డ్‌కు ఎంపికైన సంతబొమ్మాళి మండలం గదలాం గ్రామానికి చెందిన శివ శక్తి యువజన సంఘం అధ్యక్షుడు పిలక ధనుంజయరావు రూ.25 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకే ప్రతినిధి సీర సత్యనారాయణ, సోషల్ వర్కర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'అక్రమాస్తులు కాపాడుకోవడానికే టీడీపీలో చేరిక'


మాట్లాడుతున్న వైసీపీ నేతలు

రణస్థలం : అక్రమాస్తులు కాపాడుకోవడానికే కొంత మంది టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారని వైసీపీ మండల కన్వీనర్ పైడి శ్రీను, పిన్నింటి సాయికుమార్ అన్నారు. ఆదివారం విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అల్లివలస మాజీ సర్పంచ్ మైలపల్లి వెంకటేష్ అక్రమాస్తులు కాపాడుకోవడానికి టీడీపీలో చేరారని విమర్శించారు. కోటపాలెం పరిధిలో బినామీ పేర్లతో కొంత భూమి ఆయన ఆక్రమించుకొని, అణువిద్యుత్ కేంద్రానికి ఇచ్చారని, వాటి నష్టపరిహాం పొందడానికి టీడీపీలో చేరారని ఆరోపించారు. కార్యక్రమంలో జి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అణువిద్యుత్ కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడదాం


మాట్లాడుతున్న సీటూ నాయకులు

రణస్థలం : కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడాలని సీటూ నాయకులు, అణువిద్యుత్ కేంద్రం వ్యతిరేక పోరాటకమిటీ సభ్యులు డి.గోవిందరావు, పి.తేజేశ్వరరావు, సీహెచ్ అమ్మన్నాయుడు అన్నారు. ఆదివారం సీటూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం వల్ల వచ్చే అనార్థాలపై కరపత్రాలు, ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తామన్నారు. ఐక్యంగా పోరాడి అణువిద్యుత్ కేంద్రాన్ని అడ్డుకుంటామని అన్నారు.

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు చర్యలు

● పాడిపరిశ్రమ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..
● ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు
● పాల దిగుబడి పెంపునకు యత్నం


భానోజీరావుపేటలో పశుగ్రాస క్షేత్రం ఏర్పాటు దృశ్యం (ఫైల్)

ఎచ్చెర్ల: పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఎచ్చెర్ల క్లస్టర్‌లో 250 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పశువులకు పచ్చిమేత కొరత లేకుండా ఉండేందుకుగాను వెలుగు, వెటర్నరీ, ఉపాధి హామీ పథకం కన్వర్జన్సీలో భాగంగా ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా భూమి లేని పాడిరైతులకు కేజీ పచ్చగడ్డి ఒక రూపాయకే సరఫరా చేయనున్నారు.

ఎచ్చెర్ల క్లస్టర్‌లో..

ఎచ్చెర్ల క్లస్టర్‌లోని ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, పొందూరు, ఆమదాలవలస మండలాల్లో 250 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. ఎకరా విస్తీర్ణంలో పశుగ్రాస క్షేత్రం ఏర్పాటుకు రూ.18 వేలు లీజు కింద చెల్లిస్తారు. దీంతో పాటు ఎకరాలో తొలి ఏడాది విత్తనాలు నాటడానికి దుక్కు దున్నడానికి, ఎరువులు, నీరు పెట్టడానికి రూ.47 వేలు చెల్లిస్తారు. రెండో ఏడాది రూ.25 వేలు అందజేస్తారు. ఒకసారి విత్తనం నాటితే పశుగ్రాస క్షేత్రం రెండేళ్ల వరకు ఉంటుంది.

ఎండు గడ్డితో పాల దిగుబడిపై ప్రభావం

ఎండుగడ్డిలో ఎలాంటి పోషకాలు ఉండవు. ఇది కేవలం పశువుల ఆకలి తీర్చడానికే తప్ప మరేవిధంగా పనికిరాదని వెటర్నరీ డాక్టర్లు చెబుతున్నారు. పచ్చగడ్డిలో 3-4 శాతం ప్రోటీన్లు ఉంటాయి. రోజూ ఒక్కో పశువుకు 35-40 కేజీల పచ్చగడ్డి, 5 కేజీల ఎండుగడ్డి, 4 కేజీల దాణా అవసరం. ఇవి సక్రమంగా అందక పోతే పాలదిగుబడిపై ప్రభావం చూపుతుంది.

పచ్చగడ్డితో ప్రయోజనం



పోషక విలువలు ఉన్న పచ్చగడ్డిని పాడిపశువులకు ఇవ్వడం వల్ల పాలదిగుబడి పెరుగుతుంది. దీనివల్ల రైతులు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు వీలుంది.

-డాక్టర్ జి.సురేష్‌కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, ఎస్‌ఎంపురం

రైతులను చైతన్యపరుస్తున్నాం



ఎచ్చెర్ల క్లస్టర్‌లో 250 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు చర్యలు తీసకుంటున్నాం. మండలంలో 34 ఎకరాల్లో ఏర్పాటుకు రైతులను చైతన్యపరుస్తున్నాం.

- భూషణం, ఏరియా కోర్డినేటర్, వెలుగు, ఎచ్చెర్ల

ఘనంగా 'పాటూరి' జయంతి

ధర్మవరం(ఎచ్చెర్ల): గ్రంథాలయ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు పాటూరి నాగభూషణం జయంతిని ధర్మవరం శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పాటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సూర్యనారాయణ, గ్రంథాలయాధికారి చంద్రశేఖరరావు, గ్రంథాలయ సహాయకుడు రమణ, సూరిబాబు, శంకర్, శ్యామ్, గణేష్, సురేష్, కనకరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లావేరు: గ్రంథాలయ ఉద్యమ నాయకుడు పాటూరి నాగభూషణం జయంతిని లావేరు శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు పాటూరి చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి.. పూలమాలల వేసి నివాళి అర్పించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా సమతా సొసైటీ జిల్లా రిసోర్స్ పర్సన్ ఝాన్సీరాణి, మండల కోఆర్డినేటర్ లక్ష్మీనాయుడు, సమన్వయకర్త వీసీ అన్నపూర్ణ, గ్రంథాలయ సహాయకులు గడ్డెయ్య పాల్గొన్నారు.


ధర్మవరం, లావేరులో పాటూరి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న కలిశెట్టి

నంద్యాలలో టీడీపీ గెలుపు తథ్యం

రణస్థలం : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు తథ్యమని టీడీపీ కార్యకర్తల శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ.. డబ్బుతో రాజకీయం చేస్తున్న వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి రమణ, శ్రీను పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

ఎచ్చెర్ల: మండలంలో 28 గ్రామ పంచాయతీల్లో ఆదివారం సాక్షర భారత్ కేంద్రాల ద్వారా ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 1028 మంది హాజరుకావల్సి ఉండగా174 మంది గైర్హాజరయ్యారు. మండల ప్రత్యేకాధికారి జమదగ్ని తోటపాలెం, కొంగరాం, పొన్నాడ గ్రామాల్లో పరీక్ష తీరును పరిశీలించారు. ఎంపీడీవో బీబీ మిశ్రో పూడివలస, ఇబ్రహీంబాద్, తమ్మినాయుడుపేట గ్రామాల్లో కేంద్రాలను పరిశీలించారు. వయోజన విద్య సూపర్‌వైజర్ అల్లు సోమేశ్వరరావు అల్లినగరం, చిలకపాలెం, ఎచ్చెర్ల గ్రామాల్లో పరీక్ష తీరును పర్యవేక్షించారు. మండల కోఆర్డినేటర్ నక్క చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

లావేరు: మండలంలో 26 గ్రామ పంచాయతీల్లో 258 మంది పురుషులు, 522 మంది స్త్రీలు ఎన్ఐవోఎస్ పరీక్షలు రాసినట్టు ఎంసీవో లక్ష్మునాయుడు తెలిపారు. స్థానిక సాక్షరభారత్ కోఆర్డినేటర్లు, అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలను ఆయన పర్యవేక్షించారు.


తోటపాలెంలో పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి జమదగ్ని


లావేరులో పరీక్షలు రాస్తున్న దృశ్యం

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

నరసన్నపేట: సారవకోట మండలం అవలంగి జేబీటీ కాన్వెంట్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం పట్టణంలో మట్టి వినాయక విగ్రహాలను ఇంటింటా ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ.మోహన్‌గాంధీ, కంబకాయి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జామి రామచంద్రరావు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



కారుణ్య నియామకాలపై హర్షం

నరసన్నపేట: కారుణ్య నియామకాల పట్ల ప్రభుత్వం స్పందించిన తీరుపట్ల ఏపీ జేఏసీ అమరావతి సంఘ జిల్లా చైర్మన్ జల్లేపల్లి రామారావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ ఏపీ జేఏసీ అమరావతి సంఘ బొప్పరాజు నాయకత్వంలో చేసిన పోరాటం ఫలితంగా కారుణ్య నియామకాలతో పాటు, ఉద్యోగులకు ఆరోగ్య కార్డుల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. జిల్లాలో ఉద్యోగులకు వెంటనే ఆరోగ్యసేవలు అందుతాయని తెలిపారు. జాప్యం జరిగితే ఏపీ జేఏసీ అమరావతి సంఘానికి తెలియజేయాలని ఆయన సూచించారు.

అజీం ప్రేమ్జీ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పద్మావతి విద్యార్థి

నరసన్నపేట: స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలకు చెందిన పోలాకి భాగ్యలక్ష్మి.. అజీం ప్రేమ్జీ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న దని కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాదరావు తెలిపారు. ఈఏ డాది బీకాంలో అత్యధిక మార్కులు సాధించి విప్రో స్కాలర్‌షిప్ పొందినందుకుగాను శనివారం బెంగళూరులో నిర్వహించిన స్నాత కోత్సవంలో పొల్గొందన్నారు. అజీం ప్రేమ్జీ సమక్షంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో చదవుతున్న నిరుపేద మహిళలకు చేయూతనిచ్చేందుకు విప్రో స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని, అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు సహాయం చేయాలని కోరింది. ఈమేరకు ఆయన సానుకూలంగా స్పందించారని కళాశాల డైరెక్టర్ దుర్గాప్రసాద్ చెప్పారు. కార్యక్ర మంలో కళాశాల ప్రతినిధులు పి.జయరాం, బి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రేమ్జీ సమక్షంలో భాగ్యలక్ష్మి

కోటి లింగాలు ఏర్పాటుకు సహకరించండి

నరసన్నపేట: కుంచాల కూరమయ్యపేటలోగల దేవి ఆశ్రమంలో కోటిలింగాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని దేవి ఆశ్రమ ప్రధాన అర్చకులు టి.బాలభాస్కరశర్మ అన్నారు. ఆదివారం స్థానిక లక్ష్మీ కల్యాణ మండపంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వణ్న వైకుంఠరావు పాల్గొన్నారు.

స్టోర్ కింగ్ యాప్‌తో నేరుగా కొనుగోలు

నరసన్నపేట: ప్రతి ఒక్కరూ తక్కువ ధరలకు వస్తువులను కొనుగోలు చేసేందుకు స్టోర్ కింగ్ యాప్‌ను వినియోగించుకోవాలని స్మార్ట్ విలేజ్ ప్రోగ్రాం సహాయక సంచాలకుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో వ్యాపారులు, వినియోగదారులతో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టోర్ కింగ్ యాప్ ద్వారా బయట మార్కెట్ కంటే 10శాతం డిస్కౌంట్ ఉంటుందన్నారు. నేరుగా డోర్ డెలవరీ ఉంటుందని చెప్పారు. స్మార్ట్ విలేజ్‌లో భాగంగా ఈసౌకర్యాన్ని కేంద్రప్రభుత్వం కల్పించినట్లు చెప్పారు. స్మార్ట్ విలేజ్ ప్రోగ్రాం నియోజకవర్గ సమన్వయకర్త కృష్ణకిషోర్, శ్రీకాంత్, శ్రీకరి తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణలో భాగస్వాములు కండి

పోలాకి: దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పంచాయతీ అధికారి గరిమెళ్ల రవికుమార్, సర్పంచ్ ప్రతినిధులుకలాపు రాంబాబు, వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మిరియప్పల్లి వెంకట అప్పలనాయుడు అన్నారు. దోమల నివారణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలాకి పంచాయతీలో దోమల నివారణకు ముందస్తుగానే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పంచాయతీ అధికారి రవికుమార్ మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగునకు కృషిచేస్తున్నామన్నారు. సమావేశంలో కార్యదర్శి అరుణకుమారి, పంచాయతీ పాలక వర్గసభ్యులు, చెత్తసంపద తయారీ కేంద్ర పర్యవేక్షకుడు శివ తదితరులు పాల్గొన్నారు.

విస్తారంగా వర్షాలు.. ఆనందంలో అన్నదాతలు

జలుమూరు/పోలాకి: విస్తారంగా వర్షాలు పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాధార ప్రాంతంలో వరిపొలాలకు ఇంతవరకు సాగునీరందక రైతులు సతమతమయ్యారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పొలాల్లో నీరుచేరి గట్లు పైనుంచి పొంగి ప్రవహించడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.



పొంగి ప్రవహిస్తున్న పిల్ల కాలువలు

కలవరపెడుతున్న కలుపు

- శివారు భూములకు అందని సాగునీరు
- అవస్థలు పడుతున్న అన్నదాతలు

నరసన్నపేట/పోలాకి: వంశధార కాలువల్లో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో శివారు ప్రాంతాలకు సాగునీరు వెళ్లడం గగనం అవుతోంది. నరసన్నపేట వంశధార డివిజన్ పరిధిలో పోలాకి, నరసన్నపేట మండలాల్లో వంశధార కాలువలపై సుమారు 11వేల హెక్టార్లు రైతులు ఆధారపడుతున్నారు. 8ఆర్ కిల్లాం, ముబగాం చానల్స్‌లో గుర్రపు డెక్కతో నరసన్నపేట, పోలాకి మండలాల్లోగల మాకివలస, గోపాలపెంట, కిల్లాం, పోలాకి మండలంలో రాళ్లపాడు, తోటాడ, లక్ష్మీపురం, దీర్ఘాశి, గొల్లలవలస, కుసుమపోలవలస, చీడివలస తదితర ప్రాంతాలకు కాలువల్లో నీరు చేరడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాలువలో వచ్చే గురుపు డెక్క కొన్నిప్రాంతాల్లో ఉండిపోవడంతో పోలాల్లోకి నీరు అందడంలేదు. ఇటీవల వంశధార కాలువల్లో ఆధునికీకరణ పనులు చేపట్టే ప్రాంతాల వరకు సక్రమంగా సాగునీరు అందుతుంది. అయితే శివారు ప్రాంతాల్లో ఇంకా పనులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడే మేటలు ఏర్పడి గుర్రపు డెక్క కాలువల్లో విస్తరించింది. దీంతో కాలువల్లో నీటి ప్రవాహం, సామర్థ్యం తగ్గింది. ఇప్పటికైనా వంశధార అధికారులు నీటి ప్రవాహ మార్గంలో గుర్రపు డెక్క తొలగిస్తే సాగునీరు కొంతమేర కైనా అందుతుందని ఆయా గ్రామ రైతులు చెబుతున్నారు.



మాకివలస వద్ద గుర్రపు డెక్కతో నిండిన వంశధార కాలువ

గుర్రపు డెక్క తొలగించండి



శివారు ప్రాంతాలకు సాగునీరు సక్రమంగా అందేవిధంగా కాలువల్లో ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలి. నీటి సంఘాల నిధులతో తొలగిస్తే బాగుంటుంది.

– యాళ్ల వేణుగోపాలరావు, సర్పంచ్, మాకివలస

ఇబ్బందులు పడుతున్నాం



శివారు ప్రాంతాలకు సాగునీరు అందకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. వంశధార అధికారులు చొరవ తీసుకోవాలి.


– గదిలి మల్లేశ్వరరావు, సర్పంచ్, గోపాలపెంట

వచ్చే ఏడాదికి సమస్య తీరుపోతుంది

ఈఏడాది వంశధార ఓపెన్ హెడ్ ఛానల్స్ పనులు కేవలం 60శాతం మాత్రమే జరిగాయి. శివారు ప్రాంతాలకే ముందుగా సాగునీరు అందిస్తాం. ఈసమస్య వచ్చే ఏడాదికి తీరిపోతుంది.

– మురళీమోహనరావు, వంశధార, డీఈఈ, నరసన్నపేట

సరైన మందులు సరఫరా చేయండి



కలుపు నివారణకు మందులు పిచికారి చేసినా పని చేయడంలేదు. వ్యవసాయాధికారులు సరైన మందులు సరఫరా చేస్తే మంచిది.

– ప్రగడ శోపన్‌బాబు, బార్జిపాడు, పోలాకి

వయోజనుల్లో అక్షరాస్యత పెంపొందించండి

- డీడీ కృష్ణారావు
- మండలాల్లో ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

నరసన్నపేట: వయోజనుల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు వయోజనవిద్య మరింత కృషి చేస్తుందని పథక సంచాలకుడు జె.కృష్ణారావు అన్నారు. తామరాపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ఎన్ఐవోఎస్ పరీక్షలను ఆయన పరిశీలించారు. మండలంలో జమ్ము, బొరిగివలస, కోమర్తి, మాకివలస, కిల్లాం, కంబకాయి, చెన్నాపురం, నడగాం, ఉర్లాం తదితర కేంద్రాల్లో 1,028 మందికి గాను 682మంది పరీక్షలు రాశారు. కార్యక్రమంలో సహాయ సంచాలకుడు అల్లు సోమేశ్వరరావు, మండల కోఆర్డినేటర్ బగ్గు ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

సారవకోట: మండలంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షకు 842మంది నూతన అక్షరాస్యులు హాజరయ్యారు. మండలంలో 1,068మంది ఈ పరీక్షలు రాయవలసి ఉండగా 842మంది రాశారని సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ వెలమల విజయలక్ష్మి తెలిపారు.

పోలాకి: మండలంలోని సాక్షరభారత్ కేంద్రాల్లో ఆదివారం నిర్వహించే ఎన్ఐవోఎస్ పరీక్షలు మొక్కుబడిగా జరిగాయి. పరీక్షలు జరుగుతున్నట్లు ఎంఈవో శ్రీనివాసనాయక్‌కు తెలియజేయకపోవడం విచారకరం. అభ్యాసకులకు కూడా తెలియకపోవడం ఆశ్చర్యకరం. ఈవిషయంపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి సాక్షరభారత్ కేంద్రాల మండల పర్యవేక్షకులకు, పరీక్షల సమాచారం ఇవ్వని కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జలుమూరు: మండలంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షలు తూతూ మంత్రంగా జరిగాయి. మండలంలో సగానికిపైగా కేంద్రాలు తెరుచుకోలేదు. తెరచిన కేంద్రాల్లో గ్రామ కోఆర్డినేటర్లు వయోజనులు కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. ఒక్కొక్క కేంద్రంలో 26 మంది వయోజనులు పరీక్షలు రాయాల్సి ఉండగా అయిదారు మందికంటే ఏ కేంద్రంలోను వయోజనులు కనిపించలేదు.





నరసన్నపేట.. తామరాపల్లి, జలుమూరులల్లో పరీక్షలు రాస్తున్న వయోజనులు

సీపీఎస్ రద్దు చేసేవరకు పోరాటం ఆగదు

- మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయండి
- ఉద్యోగుల సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు జనార్దనరావు

నరసన్నపేట: సీపీఎస్ విధానం రద్దు చేసేవరకు పోరాటం తీవ్రతరం చేస్తామని సీపీఎస్ ఉద్యోగుల సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు తండ్యాల జనార్దనరావు అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేసి 1.80 లక్షల ఉద్యోగులు కుటుంబాల సానుభూతిని పొందాలన్నారు. సీపీఎస్ విధానం రద్దుచేసేవరకు పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. వచ్చేనెల 1న మిలియన్ మార్చ్‌కు జిల్లా నుంచి 3వేల మంది ఉద్యోగులు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు బి.వెంకట్రావు, కింజరాపు బాలమురళి, కె.రాజేష్, పి.ప్రకాష్, బాలరాజు, పి.దాసు, తిరుపతిరావు, డి.శ్రీను, శ్యామలరావు, ఉమాశంకర్, భరణి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

పాము కాటుకు మహిళ మృతి

పోలాకి: పోలాకి పంచాయతీ గంటపేట గ్రామానికి చెందిన పొల్ల చెంచమ్మ(54) ఆదివారం పాముకాటు గురై మృతి చెందింది. ఇంట్లో బట్టలు సర్దుతుండగా పాము కాటు వేసింది. వైద్యశాలకు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతి చెందింది. మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం నరసన్నపేట తరలించారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 19న బుక్‌చేసిన వారికి, ఈనెల 18న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు సోమవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి

రాజేశ్వరి - లై

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

నూతన సమావేశ మందిరంలో నేడు గిరిజన దర్బార్

సీతంపేట: గిరిజన దర్బార్‌ను ఐటీడీఏలో నూతనంగా నిర్మించిన ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. గతంలో ప్రతిసోమవారం స్థానిక పీఎంఆర్‌సీ భవనంలో నిర్వహించేవారమని, ఈ కారణంగా ఐటీడీఏ కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలు తెలియడం లేదని, దర్బార్ ఐటీడీఏ కార్యాలయంలోనే నిర్వహించడంతో ఐటీడీఏ కార్యాకలాపాలు, ఇతర అభివృద్ధి పనుల రికార్డులను పరిశీలించేందుకు వీలుంటుందన్నారు. ఈ విషయాన్ని అర్జీదారులు, ప్రజా ప్రతినిధులు, వివిధశాఖల అధికారులు గమనించాలని కోరారు.

ఏజెన్సీలో ఎంఆర్ వ్యాక్సిన్ అమలేదీ..?

● ఆదివాసీల ఎదురుచూపులు ● అవగాహన లోపమే కారణం


టీకా కోసం ఎదురుచూస్తున్న ఆదివాసీలు

సీతంపేట రూరల్: మీజిల్స్ రుబెలా టీకా కోసం ఆదివాసీలు ఎదురుచూపులు చూస్తున్నారు. ఒక టీకాతో రెండు వ్యాధులు నయం అవుతాయని కేంద్ర ప్రభుత్వం తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు ఈ టీకా ఎంతగానో పనిచేస్తుందని, దీనిని తప్పకుండా వేయాలని విస్తృత ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఏజెన్సీలో ఈ టీకా కోసం ఎక్కడా గిరిజనులకు స్పష్టమైన అవగాహన కల్పించే దాఖలాలు లేవు. దీంతో అధికశాతం గిరిజనులు ఈటీకా ఎక్కడా వేసుకునే పరిస్థితి కన్పించలేదు. గ్రామాల్లో వైద్య సిబ్బంది వెళ్లి నేరుగా టీకాలు వేయాల్సి ఉంది. ఇప్పటికే ఈ పథకం ప్రవేశపెట్టి 20 రోజులు గడుస్తున్నా ఇంతవరకు చాలా మంది గిరిజనుల్లో ఈ టీకా వేసుకోలేదు. సెప్టెంబర్ 8 నాటికి పూర్తిస్థాయిలో అందరికీ టీకాలు వేయాలని వైద్యశాఖకు ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వం విస్తృత ప్రచారం చేసింది. దీనిపై ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖా మంత్రి ఆధ్వర్యంలో వైద్యశాఖకు అవగాహన సదస్సులు నిర్వహించి అన్ని గ్రామా ల్లో వాల్‌పోస్టర్‌ల ద్వారా ఈ వ్యాధి వలన కలిగే నష్టాలను వివరించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రాణాంతకమైన న్యూమోనియా, అతిసారం, అంధత్వం, పుట్టుకతోనే గుండెకు సంబంధించిన వ్యాధులు, గర్భంతో ఉన్నప్పుడు రూబెల్లా సోకిన మహి ళలకు పుట్టబోయే శిశువుకు జనన లోపం ఏర్పడే అవకాశం ఉండటం వంటి ప్రాణాంతకమైన వ్యాధులను దృష్టిలో ఉంచుకొని గిరిజనులకు పూర్తిస్థాయిలో ఈ టీకాలు వేయాల్సి ఉంది. మరో పక్క గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యశాఖ అధికారులు నేరుగా గ్రామాల్లో వైద్య శిబి రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆ మేరకు ఎక్కడా అమలు జరగడం లేదు. అంబులెన్స్‌లు న్నప్పటికీ అవి పీహెచ్‌సీలకే పరిమితమవుతున్నాయి. వీటి వినియోగం పూర్తిస్థాయిలో లేదు. దీంతో ఎప్పుడూ అంబులెన్స్‌లు సీతంపేట సామాజిక ఆసుపత్రి వద్దనే ఉంటున్నాయి. వీటిని వినియోగించడంలో వైద్యాధికారులు వైఫల్యం చెందుతున్నారు. దీంతో మారుమూల గిరిజన గ్రామాలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందే పరిస్థితి లేదు. మండలంలో 535 గిరిజన గ్రామాల్లో పూర్తిస్థాయిలో వైద్యం అందించడానికి వీలుగా మర్రిపాడు, సీతంపేట, దోనుబాయి, కుసిమి గ్రామాల్లో పీహెచ్‌సీలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు ఏఎన్‌ఎం సబ్ సెంటర్‌లను ఏర్పాటు చేసినప్పటికి వీటి సేవలు గిరిజనులకు అంతంతమాత్రమే అందుతున్నాయి. రుబెల్లా, తట్టు టీకా గిరిజనులందరికీ అందేలా ఐటీడీఏ పీవో దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టరూ!


వృథాగా ఉన్న మినరల్ వాటర్‌ప్లాంట్

పొల్ల (సీతంపేట రూరల్): ఆశ్రమపాఠశాలల్లో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులకు శుద్ధజలాలు అందించాలనే లక్ష్యంతో ఐటీడీఏ ఆధ్వర్యంలో పొల్ల ఆశ్రమపాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు గురై ఏళ్లు గడు స్తున్నా నేటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో గిరిజన విద్యార్థులు శుద్ధ జలాలకు నోచుకోవడం లేదు. ఈపాఠశాలలో 340 మంది విద్యనభ్యసిస్తున్నారు. వీరికి మినరల్ వాటర్ అందకపోవ డంతో విద్యార్థులు రోగాల బారినపడుతున్నారు. ఈవిషయంలో ఐటీడీఏ అధికారులు దృష్టిసారించి మరమ్మతులకు గురైన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను బాగు చేసి శుద్ధ జలాలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పాలకొండ రూరల్: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని డిప్యూటీ డీఈవో ఐ.వెంకటరావు తెలిపారు. ఆదివారం ఒక ప్రైవేటు కళ్యాణమండపంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు వారు పనిచేసిన పాఠశాలలో అందించిన సేవలు అందరికీ గుర్తుండిపోతాయన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీలు తప్పనిసరి అని వారు పనిచేసిన చోట ఆయా పాఠశాలల అభివృద్ధికి వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న 25 మంది ఉపాధ్యాయులను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో ఎంఈవో జి.సుబ్రహ్మణ్యం, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిన్నాల అచ్యుతరావు, పాలకొండశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పాలవలస శ్రీరాములునాయు డు, ఎం.సంపత్ కుమార్, కేడీకే మోహన్, జి.సూర్యనారాయణ, బి.రమణ, జి.ఆంజనే యులు, బి.ఉమామహేశ్వరరావు, ఎ.నాగరాజు, శ్రీనివాస్, శశిరేఖ, సరోజిని, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఘటాలను ఊరేగిస్తున్న మహిళలు

సంబరాల హోరు

పాలకొండ రూరల్: పట్టణంలో ఆదివారం సంబరాలు హోరెత్తాయి. స్థానిక శ్రీకోటదుర్గమ్మ ఆలయంలో మండలం అట్టలి, గోపాలపురం, మంగళాపురం, తంపటాపల్లి, కొండాపురం, కోటిపల్లి తదితర గ్రామాలకు చెందినవారు కోటదుర్గమ్మ సంబరాలు నిర్వహించారు. అమ్మవారికి ముర్రాటలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అడారులో పారిశుధ్య పనులు

అడారు (వీరఘట్టం): మండలం అడారు గ్రామంలో 14వ ఆర్థిక సంఘ నిధులతో నాలుగు సిమెంట్ కాలువల నిర్మాణాలను గత వారం రోజులుగా చురుకుగా కొనసాగిస్తున్నారు. సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ కాలువల పనులు పూర్తయితే గ్రామంలో పారిశుధ్యం ఎంతో మెరుగుపడుతుందని సర్పంచ్ నీలం జయమ్మ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మురికి కాలువల్లో చెత్తాచెదారం, పూడికలను తొలగిస్తున్నారు.


కాలువల్లో పూడికలు తీస్తున్న దృశ్యం

సమ్మెను విజయవంతం చేయండి

పాలకొండ రూరల్: ఈనెల 22న బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ డివిజన్ ప్రధాన కార్యదర్శి దావాల రమణారావు తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈసమ్మెకు తమతోపాటు వివిధ కార్మిక, వామపక్ష సంఘాలు మద్దతు ఇస్తున్నాయన్నారు. ప్రభుత్వపరంగా బ్యాంకులను ప్రైవేటీకరణ, విధానాలను విరమించుకోవాలన్నారు. ప్రైవేటురంగంలో పనిచేస్తున్న కార్పొరేట్ బ్యాంకులను రద్దు చేయవద్దని, రుణాల వసూళ్లలో పార్లమెంటరీ కమిటీ సిఫారసులు అమలు చేయాలన్నారు. బ్యాంకు ఉద్యోగులు యుఎఫ్‌జిఐఎస్ నాయకత్వంలో దేశవ్యాప్త సమ్మె చేస్తున్నాయన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ బ్యాంకులు పరిరక్షణగా వారు చేస్తున్న ఉద్యమాలకు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతోపాటు మజ్జి వీరన్నాయుడు, దూసి దుర్గారావు, కాద రాము తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు పంపిణీ


చంద్రన్న బీమా చెక్కును అందజేస్తున్న దృశ్యం

పాలకొండ టౌన్: స్థానిక నగరపంచాయతీ పరిధిలో 18 వార్డులో సిమ్మి వరలక్ష్మికి చంద్రన్న బీమా చెక్కును ఆదివారం కమిషనర్ బాలాజీప్రసాద్ అందజేశారు. సిమ్మి ప్రభావతి ఇటీవల మృతి చెందడంతో ఆమెకు చంద్రన్న బీమా పథకం కింద మొదటివిడతగా రూ 5వేలు చెక్కును ఆమె సోదరి వరలక్ష్మికి అందజేశారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ పామోటి రాము, మెప్మా సిబ్బంది సత్యవతి, సంధ్య, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మరియన్న మృతికి సంతాపం

పాలకొండ రూరల్: స్థానిక వెంకంపేట యూపీ స్కూల్ ఉపాధ్యాయుడు టి.మరియన్న (59)మృతి పట్ల ఏపీటీఎఫ్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మరియన్న ఆదివారం మృతి చెందారు. దీంతో ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పాలవలస శ్రీరాములునాయుడు, ఎం.సంపత్‌కుమార్‌లు వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

హైస్కూల్‌కు ప్రహరీ నిర్మించరూ..


ప్రహరీగోడ లేని వండువ హైస్కూల్

వండువ (వీరఘట్టం): తమ గ్రామంలో ఉన్న హైస్కూల్‌కు ప్రహరీగోడ నిర్మించాలని వండువ గ్రామస్థులు కోరుతున్నారు. కొండ లను ఆనుకొని ఉన్న ఈ హైస్కూల్ ఆవరణలోకి పశువులు ప్రవేశించడంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయని అన్నారు. అలాగే విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికి స్కూల్ మైదానం పిచ్చి మొక్కలతో నిండి ఉండటంతో ఆటలు ఆడుకునేందుకు అవకాశం లేకుండా పోతుందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు హైస్కూల్‌కు ప్రహరీగోడ నిర్మించడంతో పాటు క్రీడా మైదానాన్ని అభి వృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

'ప్రజాపోరాటాలకు సిద్ధం కండి'

మెళియాపుట్టి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం నాయకులు టి.భూపతిరావు, సూరయ్య, తిరుపతిరావు తెలిపారు. ఈమేరకు ఆదివారం చాపర సీఐటీయూ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మద్దతుధర నీటి మూటలుగానే మారాయని తెలిపారు. రైతులు సంయుక్తంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు. కార్యక్రమంలో కూన సంజీవరావు, గణపతిరావు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల ఇళస్థలాల సర్వే



పునరావాస కాలనీలో సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

తాయిమాంబపురం(ఎల్.ఎన్.పేట): వంశధార ఫేజ్-2 నిర్మాణంలో గార్లపాడు గ్రామానికి చెందిన నిర్వాసితులకు తాయిమాంబపురంలో కేటాయించిన ఇళస్థలాలపై ఆదివారం రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు. గార్లపాడు గ్రామస్థుల ఫిర్యాదు మేరకు ఆర్ఐలు కె.గోవిందరావు, వై.ఆర్.కె. బాబ్జీ సర్వే చేశారు. తమకు ఐదుసెంట్లకు రెండున్నర సెంట్లు కేటాయించినట్లు గార్లపాడు గ్రామానికి చెందిన కె. నర్సింహులుతో పాటు మరో 83 మంది హిరమండలం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన సర్వే చేయిస్తున్నారు. కార్యక్రమంలో సర్వేయరు జి. గవరయ్య ఉన్నారు.

పశువులకు ప్రబలుతున్న వ్యాధులు



ఆవుకు మచ్చలు ఏర్పడిన దృశ్యం

మెళియాపుట్టి : పశువులకు వ్యాధులు ప్రబలుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రస్తుతం పశువులకు మచ్చలు ఏర్పడుతున్నాయని పాడిరైతులు ఆందోళన చెందుతున్నారు. పశువులకు శరీరమంతా చిన్న చిన్న మచ్చలుగా ఏర్పడి వెంట్రుకలు రాలిపోతుండడంతో రైతులు భయపడుతున్నారు. ఇది అంటువ్యాధిలా వ్యాపిస్తుండడంతో రైతులు దిక్కులు చూస్తున్నారు. ఇకనైనా అంటువ్యాధుల నివారణపై పశువైద్యాధికారులు చర్యలు చేపట్టాలని పాడిరైతులు కోరుతున్నారు.

ఎన్ఐవోఎస్ పరీక్షలకు 804 మంది హాజరు



కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంఈవో తదితరులు

బూరగాం(పాతపట్నం): మండలవ్యాప్తంగా 34 పంచాయతీలలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షలకు 804 మంది అభ్యర్థులు హాజరైనట్లు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ కీర్తి విజయ్‌కుమార్ తెలిపారు. బూరగాంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్ఐవోఎస్ పరీక్షా కేంద్రాన్ని ఎంపీడీవో బి.చిన్నమ్మడు, ఎంఈవో బి.సింహాచలం పరిశీలించారు. ఈ సందర్భంగా సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్ కీర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్ఐఓఎస్ పరీక్షలకు వాస్తవంగా 1028 మంది హాజరుకావాల్సి ఉండగా.. 804 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఎంపీడీవో, ఎంఈవోలకు వివరించారు. అధికారులతో పాటు సర్పంచ్ సావిత్రి పొల్లాయ్, ఘంసీ పొల్లాయ్, ప్రహ్లాద్ పొల్లాయ్, విద్యాకమిటీ అధ్యక్షుడు భీమా పొల్లాయ్ తదితరులు ఉన్నారు.

హిరమండలంలో 864 మంది హాజరు

హిరమండలం: మండలంలోని 23 పంచాయితీల పరిధిలో 24 వయోజన విద్యాకేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్ఐఓఏ పరీక్షలకు 864 మంది హాజరైనట్టు మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ పి.మోహనరావు చెప్పారు. ఈమేరకు ఆయన పెద్దసంకిలి కేంద్రంలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు.



పరీక్ష పరిశీలిస్తున్న మోహనరావు

'ఇ-పాలన' ఇంకెప్పుడో..?

● ఆపరేటర్ల కొరతతో మూలకు చేరిన కంప్యూటర్లు
● అమలు కాని ప్రభుత్వ ఆదేశాలు ● ప్రజలకు అందని సేవలు

మెళియాపుట్టి: పంచాయతీల్లో ఇ-పాలన అటకెక్కింది. ప్రజలకు మెరుగైన పాలన, సాంకేతికత అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ఇ-పాలనకు టీడీపీ ప్రభుత్వం తెరతీసింది. పంచాయతీలను క్లస్టర్లుగా విభజించి కంప్యూటర్లను సమకూర్చింది. అయితే.. ఆపరేటర్ల నియామకం, అంతర్జాల సౌకర్యం కల్పించడం మరిచింది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన కంప్యూటర్లు నిరుపయోగంగా పడి ఉన్నాయి.

జిల్లాలో 38 మండలాల్లో 1,099 పంచాయతీలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన బట్టి రెండు, మూడు పంచాయతీలను క్లస్టర్‌గా ఏర్పాటు చేశారు. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా 165 క్లస్టర్లుగా విభజించారు. వీటికి కంప్యూటర్, ప్రింటర్, స్కానర్లను ప్రభుత్వం పంపిణీ చేసింది. వీటికి అంతర్జాల సౌకర్యం, కంప్యూటర్ ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించింది. ఇందుకు అప్పటి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ అనితా రాంచంద్రన్ 14వ ఆర్థిక సంఘ నిధుల్ల పదిశాతం నిర్వహణ, ఆపరేటర్ల వేతనానికి వెచ్చించుకోవచ్చని ఉత్తర్వులు జారీచేశారు. అయితే.. ఆ ఉత్తర్వులు పట్టించుకునే తీరిక అధికారులకు లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం కుంటిపడింది. ఆపరేటర్లను నియమిస్తే పంచాయతీల నుంచి వేతనాలు చెల్లించాల్సి వస్తోందనే ఉద్దేశంతో సర్పంచ్‌లు ఇందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో ప్రభుత్వం పంపిణీ చేసిన కంప్యూటర్లు ఇళ్లల్లో, పంచాయతీ, మండల కేంద్రాల్లో వినియోగానికి దూరంగా ఉన్నాయి. కేవలం కొన్ని పంచాయతీల్లో మాత్రమే ఆపరేటర్లు ఉన్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆన్‌లైన్ సేవలు అందడం లేదు.



కొసమాల పంచాయతీ కార్యాలయంలో మూలకు చేరిన కంప్యూటర్

సర్పంచ్‌లు ముందుకు రావాలి...



పంచాయతీల్లో ఇ-పాలన అమలు జరిగితే ప్రతి పని ఐదు నిమిషాల్లో చేయగలం. సర్పంచ్‌లు ముందుకు రాకపోవడం వల్ల పంచాయతీల్లో కంప్యూటర్లు నిరుపయోగంగా కనిపిస్తున్నాయి. అమలు జరిగితే పంచాయతీకి సంబంధించి సమాచారం వేగంగా దొరుకుతుంది.

- ఎన్.రమేష్‌నాయుడు, ఎంపీడీవో, మెళియాపుట్టి

భారం భరించలేక...



ఇ-పాలన అమలు చేస్తే.. పంచాయతీలకు మరింత భారం పెరుగుతుంది. దీంతో కంప్యూటర్ ఆపరేటర్లను నియమించలేకపోతున్నాం. నెట్ సౌకర్యం లేక తరచూ ఇబ్బందులు వస్తున్నాయి. ఇ-పాలనకు సంబంధించి పూర్తిస్థాయిలో ప్రభుత్వం వసతులు కల్పిస్తే గానీ.. ఇది అమలు చేయలేం.

- టి.భారతి, సర్పంచ్, మెళియాపుట్టి

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

సందడిగా ప్రారంభమైన గిరిజన క్రీడలు





కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు .. మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో వెంకటరమణ

పెద్దమడి(మెళియాపుట్టి) : ఒకవైపు జోరున వర్షం, మరోవైపు తగ్గని క్రీడాస్ఫూర్తితో పెద్దమడి గురుకుల పాఠశాలలో ఆదివారం గిరి ఒలంపిక్స్ క్రీడలు సందడి ప్రారంభమయ్యాయి. ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు నెలనెలా వెన్నెల పథకంలో భాగంగా క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఏటీడబ్ల్యూవో వెంకటరమణ తెలిపారు. ఈనెల 29న అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఫైనల్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నాలుగు జోన్‌లుగా ఏర్పాటు చేసి క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కేర్‌టేకర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎప్పుడు ఇటువంటి కార్యక్రమాలు ఐటీడీఏ పరిధిలో జరగలేదని, పీవోగా శివశంకర్ వచ్చాక ఇటువంటి కార్యక్రమాలు జరుగుతుండడం గిరిజన విద్యార్థుల అదృష్టంగా భావించాలన్నారు. ఈ మేరకు కబడ్డీలో విన్నర్‌గా పీఎల్‌పురం, రన్నర్‌గా పెద్దమడి జట్టు నిలిచింది. వాలీబాల్‌లో విన్నర్‌గా ఏపీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల పెద్దమడి, రన్నర్‌గా సవరసిద్ధమనుగు పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వైకుంఠ రావు, బాలికల పాఠశాల హెచ్‌ఎం ఈశ్వరరావు పాల్గొన్నారు.

సందడిగా ఫ్రెషర్స్‌డే



విద్యార్థులకు ట్యాబ్‌ల బహూకరణ

పాతపట్నం: కొరసవాడలోని సీతారామ కళ్యాణ మండపంలో ఆదివారం కిరణ్మయి కళాశాల విద్యార్థులు సందడిగా ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటపాటలతో సందడి చేశారు. గత విద్యాసంవత్సరంలో అత్యధికంగా మార్కులు సాధించిన రేగేటి నిత్య, ఎస్.రమ్యలకు కళాశాల యాజమాన్యం ట్యాబ్‌లను బహూకరించింది. అలాగే ప్రథమసంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5వేలు నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.మానస, యాజమాన్య ప్రతినిధి జి.సోమేశ్వరరావుల చేతులమీదుగా బహూకరించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

'లాటరీ పద్ధతిలో స్థలాల కేటాయింపు'

హిరమండలం: స్థానిక బేరేజీ సెంటర్ నిర్వాసితులకు లాటరీ పద్ధతిలో పునరావస స్థలాలు కేటాయించడం జరుగుతుందని పాలకొండ ఆర్డీవో గున్నయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం బ్యారేజీ సెంటర్ నిర్వాసితులతో తహసీల్దారు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణాలు, ఇళ్లు కలసిన కుటుంబాలు 55, కేవలం ఇళ్లు కలిగిన కుటుంబాలు 35 ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిలో కొన్ని కుటుంబాలు ప్రభుత్వ స్థలంలో ఉన్నారని వారిని ఆదుకునేందుకు జిల్లా ఉన్నతాదికారుల అనుమతి కోరుతామన్నారు. వీరందరికీ హిల్‌కాలనీలో కేటాయించిన పునరావాస కాలనీలో పట్టాలు ఇస్తామని పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దారు ఎం.కాళీప్రసాదరావు ఉన్నారు.



సమావేశంలో పాల్గొన్న నిర్వాసితులు

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: జయ జానకి నాయక

హిరమండలంలో..

వరలక్ష్మి : జయ జానకి నాయక

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక
ఉమాశంకర: లై

దోలపేట విద్యార్థిని ప్రతిభ

● వ్యాసరచన పోటీల్లో బంగారుపతకం కైవసం

రాజాంరూరల్: జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నేనే ప్రధానమంత్రిని అయితే అనే అంశంపై నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వ్యాసరచన పోటీల్లో దోలపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థిని ఎస్‌కే షానుషిల్లా ప్రతిభ కనబరిచింది. ఈ పోటీలో ప్రథమ స్థానం దక్కించుకోవడంతో బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని కైవసం చేసుకుంది. విద్యార్థిని ప్రతిభపట్ల పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.



బంగారు పతకంతో విద్యార్థిని



రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఏఈ

ఎట్టకేలకు బాబానగర్ రోడ్డుకు మోక్షం

రాజాంరూరల్: నగరపంచాయతీ పరిధిలోని బాబానగర్ రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. నగరపంచాయతీ ఏఈ జి. సురేష్‌కుమార్ పర్యవేక్షణలో ఆదివారం సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.

నేడు డీలర్ల సమావేశం

వంగర: మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో సోమవారం డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నామని డీటీ గోవిందరావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈపాస్ యంత్రాలు, సరుకుల పంపిణీ తదితర అంశాలపై స్పష్టంగా చర్చించనున్న నేపథ్యంలో డీలర్లంతా విధిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి ఎవరైనా హాజరుకాకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేగిడి: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు డీలర్ల సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దారు బి సూరమ్మ, డీలర్ల సంఘ అధ్యక్షుడు సింగం వలస రామ్మూర్తినాయుడు తెలిపారు. ప్రభుత్వ విలేజ్‌మాల్ ద్వారా రేషన్ సరుకులు అందించే దిశగా చర్యలు తీసుకుందని తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని 64 రేషన్ డీలర్లు వారి డిపో కొలతలు తీసి విధిగా సమావేశానికి తీసుకురావాలని సూచించారు. అలాగే రికార్డులు, బయోమెట్రిక్ యంత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. సమావేశానికి హాజరుకాని డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 20 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి సోమవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 9490596519 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా

సీతారామా (ఎ.సి)- జయ జానకి నాయక

సీతారామా (మినీ)- నేనేరాజు..నేనేమంత్రి

కాలువలు ఏర్పాటు చేయరూ..!

● ప్రధాన రహదారి నుంచి వస్తున్న వర్షపునీరు ● కాలువలు లేక నీటి నిల్వతో తప్పని ఇక్కట్లు

రాజాంరూరల్: నగరపంచాయతీ పరిధి లచ్చయ్యపేట కాలనీలో కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజు కురుస్తున్న వర్షాల కారణంగా చీపురుపల్లి రోడ్డు, ప్రధాన రహదారి నుంచి వస్తున్న వర్షపునీరు లచ్చయ్యపేట కాలనీలోకి ప్రవేశించి వేదలక్ష్మి థియేటర్ సమీపంలో నీరు నిల్వ ఉండిపోవడంతో కాలనీ వాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల సీసీరోడ్డు నిర్మాణాలు చేపట్టినప్పటికీ కాలువలు నిర్మించకపోవడంతో వర్షపునీటితో రోడ్డు చెరువుల్లా తలపిస్తున్నాయి. వేదలక్ష్మి థియేటర్ నుంచి నీరు మళ్లించేందుకు మార్గం లేకపోవడంతో వర్షపునీరంతా ఆ ప్రాంతంలో నిల్వ ఉండిపోవడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం. ఇప్పటికైనా నగరపంచాయతీ అధికారులు చర్యలు తీసుకొని కాలువల నిర్మాణం చేపట్టడంతో పాటు వేదలక్ష్మి థియేటర్ నుంచి నీరు బయటకు మళ్లించేలా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



వేదలక్ష్మి థియేటర్ వద్ద వర్షపునీటితో చెరువులా తలపిస్తున్న దృశ్యం

మలేరియా వ్యాధి నివారణకు కృషి

రాజాంరూరల్: మలేరియా వ్యాధి నివారణకు కృషి చేయాలని ప్రముఖ వైద్యులు సామంతుల శరత్‌కుమార్ అన్నారు. ఆదివారం దోమల దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం రోడ్డులో వికాసతరంగిణి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దోమల ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త కనుగొన్నారని ఆయన జన్మదినాన్ని ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకొంటున్నామని అన్నారు. పూర్వం మలేరియా అంటే చెడుగాలిగా భావించేవారని మలేరియా అనేది ఈ నాటిది కాదని, క్రీ. శ 400 సంవత్సరాల నుంచి వ్యాప్తి చెందుతుందన్నారు. మలేరియా లక్షణాలు ఒకటి చలిజ్వరం, రెండు తీవ్రమైన తలనొప్పి, శరీరమంతా నొప్పులుగా ఉండడం, వాంతులు, ఆకలివేయకపోవడం, నీరసం ఇవి ప్రాథమిక లక్షణాలని తెలిపారు. వైద్య సదుపాయం అందకపోతే రక్తహీనత, శరీరం చక్కెర శాతం తగ్గడం, పచ్చకామెర్లు, మూత్ర పిండాలు పనిచేయకపోవడం, రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గిపోవడం తదితర లక్షణాలు ద్వితీయ లక్షణాలుగా మలేరియా వ్యాధి రోగిని పట్టిపీడిస్తుందన్నారు. ఇంకా ఉపేక్షిస్తే సెరిబ్రల్ మలేరియా గా పరిణమించి రోగి మరణానికి దారి తీస్తుందన్నారు. కనుక ప్రాథమిక లక్షణాలు కనిపించగానే వైద్యుని సహాయం మేరకు రక్తపరీక్షలు చేయించుకొని వైద్యుని పర్యవేక్షణలో ఉండడం మంచిదని సూచించారు. ఇదే కాకుండా దోమల నుంచి డెంగ్యూ, చికెన్‌గున్యా, జపనీస్, ఎన్‌సెఫలైటిస్, ఫైలేరియా మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. దోమల నుంచి రక్షణ పొందడానికి తప్పనిసరిగా దోమ తెరలు, వ్యక్తిగత పరిశుభ్రత, మురుగునీరు నిల్వ లేకుండా చూడడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వికాసతరంగిణి కన్వీనర్ టీటీవీ రమణమూర్తి, కార్యదర్శి అమనాన నీలకంఠం, లోలుగు విశ్వేశ్వరరావు, వాకచర్ల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రముఖ వైద్యులు శరత్‌కుమార్

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

రేగిడి: గ్రామస్థాయి సాక్షర భారత్ కేంద్రాలలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన వారికి ఏడో విడతలో భాగంగా ఆదివారం ప్రశాంతంగా ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించారు. మండలంలోని 39 కేంద్రాలలో 1028 మంది అక్షరాస్యులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, 939 మంది పరీక్షలకు హాజరైనట్లు మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ సీహెచ్ పద్మ తెలిపారు. పనసలవలస, మునకలవలస, పారంపేట గ్రామాలలో మండల ప్రత్యేకాధికారి అబ్దుల్‌రహీం, పాలకొండ డివిజన్ సాక్షర భారత్ పర్యవేక్షకులు టంకాల వైకుంఠరావు, ఎంపీడీవో బాసూరి శంకరరావులు పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈసందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ఎన్ఐఓఎస్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఇందులో ఉత్తీర్ణులైన అక్షరాస్యులకు మూడో తరగతి ధ్రువీకరణపత్రాలు అందజేస్తామన్నారు. ఈసందర్భంగా పాలకొండ డివిజన్ సాక్షర భారత్ పర్యవేక్షకులు మాట్లాడుతూ డివిజన్‌లో 379 కేంద్రాలలో 13361 మంది అక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోగా వీరిలో 10337 మంది హాజరైనట్లు వెల్లడించారు.

రాజాంరూరల్: మండలంలోని 20 సాక్షర భారత్ కేంద్రాలలోని ఎన్ఐఓఎస్ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. 1028 మంది పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, 76 మంది గైర్హాజరుకావడంతో 972 మంది పరీక్షలు రాసినట్లు మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ జి.వైకుంఠరావు తెలిపారు. ఏడో విడత అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా తీర్చిదిద్దిన వారికి పరీక్షలు నిర్వహించడం వలన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు వచ్చిన వారికి మూడో తరగతిలో, ఐదో తరగతులలో ప్రవేశాలకు అర్హత సాధిస్తారన్నారు.



పనసలవలసలో పరీక్షలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు



పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

రాజాంఅర్బన్: బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి వివిధ రకాల పథకాల ద్వారా లబ్ధిచేకూర్చడం జరుగుతుందని కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ కేవీఎస్‌కేజే శర్మ, సొసైటీ డైరెక్టర్ తిరుమలేశ్వరరావులు అన్నారు. ఆదివారం బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య జన్మదినం సందర్భంగా నవదుర్గ, సరస్వతిదేవి, పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయాలలో కుంకుమ పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా ఇప్పటికే అనేక మంది లబ్ధిపొందారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాజాం బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.జగదీశ్వరరావు, ప్రతినిధులు రాజేశ్వరరావు, శాస్త్రి, కె.మధు, ఎం.శ్రీను, గోపాలరావు, ఎం.నవీన్, కిషోర్‌లు పాల్గొన్నారు.

25 నుంచి నవరాత్రి మహోత్సవం

రాజాంఅర్బన్: స్థానిక శ్రీ ధన్వంతరి విద్యాలక్ష్మి గణపతి దేవాలయంలో ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 2 వరకు గణపతి నవరాత్రుల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు జాడ మహేశ్వరరావు, ఆలయ ధర్మకర్తలు బనిశెట్టి మోహనరావు, విజయలక్ష్మీలు తెలిపారు. 25న ప్రథమ గణపతి హోమం, 26 న సహస్ర దు ర్వాంకుర (గరిక) కార్యక్రమం, 27 న మహా అన్నదాన కార్యక్రమం, 28 న ద్వితీయ మహాగణపతి హోమం, 29 న లక్ష్మి సహస్ర కుంకుమార్చన, 30 న వినాయక పంచాయతన పూజా కార్యక్రమం, 31 న భజన కార్యక్రమం, సెప్టెంబర్ 1న దీపం, జ్యోతి, పరబ్రహ్మం కార్యక్రమం, 2న తృతీయ మహాగణపతి హోమం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు హాజరు కావాలని వారు కోరారు.



ప్రధాన రహదారులను తవ్వేస్తున్నారు

వంగర: మండలంలోని రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి ప్రతిష్ఠాత్మకంగా చర్యలు చేపడుతుంటే కొందరు కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. బీటీ రహదారులపై ట్రాక్టర్ ఫుల్‌వీల్(ఇనుపచక్రాల)తో తిరగడంతో పాటు మరికొందరు రైతులు ప్రధాన రహదారికి అడ్డంగా గండి కొట్టి ఇంజన్ పైపులైన్లు వేస్తున్నారు. మరికొందరు అడ్డంగా పైపువేసి ఇరువైపులా కర్రలు, ఇతరత్రా జంగిల్ వంటివి పెట్టడంతో ద్విచక్రవాహనదారులు పడిపోతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆదివారం నీలయ్యవలస సమీపంతో పాటు మరువాడ, ఎంఎస్ఆర్‌పురం, రాజులగుమడ వంటి గ్రామాలలో పంచాయతీరాజ్ రహదారులకు రైతులు గండ్లుకొట్టి ప్రజలకు ఇబ్బందులకు గురిచేశారు. ఇప్పటికైనా పంచాయతీ, ఆర్అండ్‌బీ అధికారులు దృష్టిసారించి ప్రధాన రహదారిపై ఇనుపచక్రాలతో తిరిగే ట్రాక్టర్లను నిలుపుదల చేయడంతోపాటు రహదారికి గండ్లు కొట్టే వారిపై కేసులు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు.



నీలయ్యవలస రహదారికి గండికొట్టిన దృశ్యం

ఎట్టకేలకు దోమల నివారణకు స్ప్రేయింగ్

రాజాంఅర్బన్: నగరపంచాయతీ పరిధిలో ఉన్న 20 వార్డులలో కాలువలు ఉన్నప్పటికీ దోమల నివారణకు తీసుకున్న చర్యలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. దోమల నివారణకు ఎట్టకేలకు కాలువలలో స్ప్రేయింగ్ చేయిస్తున్నారు. ప్రజలు అనేక పర్యాయాలు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికుల చేత కాలువలలో స్ప్రే చేయిస్తున్నారు. వర్షాకాలం పొడవునా కాలువలలో స్ప్రే చేసే కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.


కాలువలలో స్ప్రే చేస్తున్న దృశ్యం

టమోటా ధరల మోత



రాజాంఅర్బన్: టమోటా ధరతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉండడంతో పాటు రుచులు పెంచే టమోటా ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ. 80 వరకు ఉండడంతో సామాన్య ప్రజలు కొనలేకపోతున్నారు. ఇటీవల వరకు రూ. 15 నుంచి 20 వరకు ఉండే టమోటా ఒక్కసారిగా పెరగడంతో టమోటా కొనుగోలు చేయాలంటేనే భయమేస్తుందని ప్రజలు వాపోతున్నారు. వ్యాపారులు సిండికేటుగా మారి ధరలు పెంచి విక్రయిస్తున్న పట్టించుకునేవారు లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలో రైతుబజార్ లేకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతుందని కొనుగోలుదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం


కరపత్రాలను పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

రాజయ్యపేట(రాజాంఅర్బన్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి వారి సహకారంతో పోరాటం చేస్తామని సీపీఎం డివిజన్ కార్యదర్శి సీహెచ్ రామ్మూర్తి నాయుడు అన్నారు. ఆదివారం మండలం రాజయ్యపేట, కంచరాం గ్రామాలలో సీపీఎం పార్టీ నాయకులు పర్యటించి ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. మూడేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలనే అమలు చేశాయన్నారు. పెట్రోల్, డీజిల్‌తో పాటు నిత్యవసర వస్తువుల ధరలను పెంచడమే తప్ప ప్రజాశ్రేయస్సును పట్టించుకోలేదని ఆరోపించారు. కేంద్రం పరిధిలో రెండు కోట్లమందికి, రాష్ట్రంలో లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయన్నారు. కనీసం నిరుద్యోగ భృతిని కూడా ఇంత వరకు ఇవ్వలేకపోయిందని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు సామాన్యులను పక్కనపెట్టి కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజావ్యతిరేక విధానాలపై ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఎ.సత్యారావు, టి.సురేష్, కె.సత్యనారాయణ, బి.సత్యనారాయణ, ఆదినారాయణలు ఉన్నారు.

కొత్తపేట యువకుల శ్రమదానం

కొత్తపేట(సంతకవిటి): మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఆ గ్రామంలో పారిశుధ్యం లోపించి కంపుకొడుతున్నా పంచాయతీ పాలకులు పట్టించుకోకపోవడంతో విసిగి వేసారిన ఆ గ్రామ యువకులు తమ గ్రామాన్ని శుభ్రం చేసేందుకు శ్రీకారం చుట్టారు. మండలం గరికిపాడు పంచాయతీ పరిధిలో గల కొత్తపేట గ్రామంలో సీసీరోడ్లు, మురికి కాలువలు లేకపోవడంతో ఆ గ్రామస్థులు అనునిత్యం మురికి కూపంలో నరకయాతన అనుభవిస్తున్నారు. ఎన్ని పర్యాయాలు సర్పంచ్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన యువకులు ప్రధాన వీధిలో పేరుకుపోయిన చెత్తా, చెదారాలను ఆదివారం స్వచ్ఛందంగా తొలగించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని పారిశుధ్యం పనులు చేపట్టాలని కోరారు.


పారిశుధ్య పనులు చేపడుతున్న దృశ్యం

అధ్వాన రహదారులపై వినూత్న నిరసన

● కంచరాం ప్రధాన రహదారిలో వరినారు ఉడిచిన యువత

కంచరాం(రాజాంఅర్బన్): పాలకుల, అధికారుల నిర్లక్ష్యధోరణికి విసిగిన మండలం కంచరాం గ్రామానికి చెందిన యువకులు ఆదివారం వినూత్న నిరసన తెలియజేశారు. మండలంలో పెద్ద పంచాయతీగా గుర్తింపు ఉన్న కంచరాం మెయిన్ రోడ్డు పూర్తిగా గోతులు ఏర్పడి అధ్వానంగా తయారైంది. ఈ రహదారి మీదుగా మండలానికి చెందిన అమరాం, ఆగూరు, దోశరి, రామినాయుడువలస తదితర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యమూ రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా పాలకులు, అధికారులు కూడా ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారు. అయినా ఈ రోడ్డు మరమ్మతుల గురించి పట్టించుకోకపోవడంతో గ్రామానికి చెందిన యువకులు పాలకుల, అధికారుల కళ్లు తెరిచేవిధంగా చేయాలన్న ఉద్దేశ్యంతో ఆదివారం రోడ్డుపై వరినాట్లు ఉడిచారు. దీనిని చూసే ప్రజలకు అధికారుల నిర్లక్ష్యం తెలుస్తోందని, అదే విధంగా పాలకులకు గ్రామం పై ఎంత అభిమానం ఉందో కూడా తెలుస్తుందన్న అభిప్రాయాన్ని యువకులు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కనీసం మరమ్మతులు చేసేలా పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


ప్రధాన రహదారిలో వేసిన వరినాట్లు

● సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలనే



గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యమూ తిరిగే ప్రధాన రోడ్డు సమస్య గురించి తెలియజేయాలన్న ముఖ్య ఉద్దేశ్యంతోనే వరినాట్లు వేసి నిరసన తెలియజేశాం. అడుగడుగునా గోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **- ఎ.వీరభద్రయ్య, కంచరాం**

● ప్రయాణం నరకం



ప్రధాన రోడ్డు పూర్తిగా గోతులమయమైంది. ఈ రోడ్డులో వాహనచోదకులకు వెళ్తే నరకం తప్పదు. రోడ్డు మరమ్మతులు చేయాలని పలుసార్లు అధికారులను కోరినా ఫలితం లేదు.

- టంకాల వైకుంఠరావు, కంచరాం

● అధికారుల నిర్లక్ష్యమే



మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కంచరాం గ్రామంపై అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలి. **- కొమ్మాన శివ, కంచరాం**

● ఇప్పటికైనా స్పందించాలి



కంచరాం గ్రామస్థులతో పాటు ఆరేడు గ్రామాలకు ప్రధాన రహదారి అయిన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాల్సినవసరం ఉంది. ఈ మార్గంలో ప్రయాణం నరకప్రాయంగా ఉంటుంది. స్వయంగా పరిశీలన చేసి మరమ్మతులు చేయించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

- టంకాల వెంకటరమణ, కంచరాం

క్రీడా మైదానాలు ఆదర్శంగా తీర్చిదిద్దండి

పనసలవలస(రేగిడి): పాఠశాల క్రీడామైదానాలకు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో ఉన్నత పాఠశాలల క్రీడామైదానాలు ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా ఉద్యానవన ఉపసంచాలకులు, మం డల ప్రత్యేకాధికారి అబ్దుల్‌రహీం ఎంపీడీవో బాసూరి శంకరరావుకు ఆదేశించారు. ఆదివారం ఆయన పనసలవలస గ్రామాన్ని సందర్శించి అనంతరం ఉన్నత పాఠశాల క్రీడామైదాన పనులను పరిశీలించారు. ప్రభుత్వం క్రీడామైదానాల అభివృద్ధికి రూ. 4.70 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు వివిధ రకాల క్రీడలు ఆడేందుకు ఆటస్థలాలు అనువుగా త యారుచేయాలని సూచించారు. మండలంలో పనసలవలసతో పాటు, సంకిలి, రేగిడి, లింగాలవలస మరో రెండు ఉన్నత పాఠశాలల్లో క్రీడామైదానాలు తయారుచేయాలని సూచించారు. ఫారెస్టు, ఉద్యానవన శాఖ నర్సరీ ద్వారా పంపించిన మొక్కలను పాఠశాలల మైదానం చుట్టూ మొక్కలు నాటాలని సూచించారు. ఈయనతో పాటు స్థానిక సర్పంచ్ గేదెల రామకృష్ణ, కడగల నాగరాజు, నర్సింహనాయుడు తదితరులు ఉన్నారు.


క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఐకేపీ ఉద్యోగి కుటుంబానికి టీడీపీ నాయకుల పరామర్శ

గొల్లవలస(సంతకవిటి): వంగర మండలం ఐకేపీ వెలుగు కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్న వెంపటాపు రమణమూర్తి కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొల్ల అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ గండ్రేటి కేసరి తదితరులు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఉద్యోగ రీత్యా రమణమూర్తి గతంలో సంతకవిటి మండలంలో మహిళా సంఘాలకు ఎంతగానో సేవలందించారని బదిలీపై వంగర వెళ్లి ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో మృతిచెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈయన వెంట టీడీపీ నాయకులు వావిలపల్లి రమేష్ తదితరులుఉన్నారు.

నంద్యాలలో టీడీపీదే గెలుపు

● కలిశెట్టి అప్పలనాయుడు

రణస్థలం : నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు తథ్యమని టీడీపీ కార్యకర్తల శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ నేత రూ.40 లక్షలతో పట్టుపడ్డారని, డబ్బుతో రాజకీయం చేస్తున్న ఆపార్టీకి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సొంత టీవీ, పేపర్, డబ్బు లేదని చెప్పుకొని తిరుగుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు సమాధానం చెప్పాలని అన్నారు. అక్రమ సంపాదనతో పేపర్, టీవీ చానల్ నడుపుతున్న జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి రమణ, శ్రీను పాల్గొన్నారు.

నిరుపయోగంగా పాఠశాల భవనం

మీసాలపేట(రేగిడి): రాష్ట్ర ప్రభుత్వం విద్యాబలోపేతానికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరుచేసి పాఠశాల అదనపు భవనాలు నిర్మాణాలు చేపడుతున్నాయి. కొన్ని చోట్ల శిథిలావస్థలో ఉన్న పాఠశాలలకు అదనపు భవనాలు నిర్మించడం ఒక వంతు అయితే పాఠశాల లేని గ్రామం వద్ద అదనపు భవనం మంజూరుచేయడం, విద్యాశాఖాధికారుల నిర్ణయాలకు పరాకాష్టగా కనిపిస్తుంది. కొన్ని చోట్ల భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే మరికొన్ని చోట్ల అనవసరంగా అదనపు భవనాలు మంజూరు చేస్తున్నాయి. మండలంలోని కందిశ పంచాయతీ మీసాలపేట గ్రామంలో ఇద్దరు విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడు విద్యను అందిస్తుంటే, ఇక్కడ పాఠశాల భవనం విద్యాశాఖాధికారులు సర్వశిక్షా అభియాన్‌ద్వారా రూ. 6.50 లక్షలతో పాఠశాల భవనం నిర్మించారు. అయితే ఆంధ్రజ్యోతిలో ఇద్దరు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు అన్న శీర్షికను గతంలో ప్రచురించడంతో పాఠశాలను ఎత్తివేసి పక్కన ఉన్న మీసాలపేటలో విద్యార్థులను విలీనం చేశారు. అయితే పాఠశాల ప్రారంభించకముందే బీటలు వారి నిరుపయోగంగా ఉంది. నూతనంగా నిర్మించిన పాఠశాలలో గ్రామస్థులు వ్యవసాయ పరికరాలతో పాటు ఇతరత్రా పరికరాలు వేసి స్టోర్ రూంగా వినియోగించుకుంటున్నారు. పాఠశాలకు లక్షలు ఖర్చుపెట్టి ఇలా వదిలివేయడం ఎంతవరకు సమంజసమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు లేని గ్రామానికి విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యంతో పాఠశాల భవనం మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమో అధికారులకే తెలియాలి.


మీసాలపేటలో నూతన పాఠశాల భవనం ఇదే

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ స్మార్ట్‌సిమ్ మేళా

కలెక్టరేట్: బీఎస్ఎన్ఎల్ మొబైల్ స్మార్ట్ సిమ్‌ను ఉచితంగా అందించనున్నట్టు బీఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా అందుబాటు ధరల్లోకి వచ్చిన మొబైల్, ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్ ప్లానులను ప్రజలకు మరింత చేరువ చేయడానికి జిల్లాలోని అన్ని ముఖ్యకేంద్రాల్లో సోమవారం నుంచి నాలుగురోజుల పాటు మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.. ఈ మేళాలో ఉచిత మొబైల్ స్మార్ట్‌సిమ్, మొబైల్ పోర్టబులిటీతో పాటు అతి తక్కువ ప్లానుల్లో ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్‌లను అందించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తపాలా ఉద్యోగులపై నిర్లక్ష్యం తగదు

● కొనసాగుతున్న నిరవధిక సమ్మె

కలెక్టరేట్: తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం ఉధృతం చేస్తామని త పాలా ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి వి. శశి భూషణరావు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 16 నుంచీ చేపడుతున్న సమ్మె ఆదివారం కూ డా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయసమ్మతమైన డిమాండ్లు పరిష్కరిం చకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హె చ్చరించారు.అఖిల భారత తపాలా ఉద్యోగుల సం ఘం పిలుపుమేరకు ఈ సమ్మె చేస్తున్నట్లు చెప్పా రు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నా ఉద్యోగులకు కనీస వేతనం అందించకపోవటం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు.వేతనాల పెంపు, పదవీవిరమణ సమయంలో సహాయం, పదోన్నతులు, బదిలీలు, ఉద్యోగ భద్రత తదితర అంశాలతో కూడిన కమలేష్ చంద్ర కమిటీ సూచనలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 426 బ్రాంచ్ కార్యాలయాలు, 65 సబ్ కార్యాలయాలు, 3 ప్రధాన కార్యాలయాల్లో 569 మంది గ్రామీణ తపాలా ఉ ద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు వీరికి కేవలం రూ.10 వేలు లోపే జీతాలు అందిస్తున్నారని.... ఇది చాలా దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వినతులిచ్చినా...ఆందోళనలు చేసినా జీతాలు పెంచలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకూ తపాలా సేవలు నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం స్పందిం చి తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు బి.సోమేశ్వరరావు, ఎస్.ప్రసాదరావు, ఎ.ప్రవీణ్‌కుమార్, నర్శింహమూర్తి, కె. ప్రసాద్, రాము, కేవీ రత్నం, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



జగదీష్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న లోక్‌సత్తా నేతలు

'నంద్యాలలో వికృత రాజకీయ క్రీడ'

శ్రీకాకుళం సిటీ:ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణవాయువు వంటివని... అయితే మన ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉండడం వల్ల అవి వికృత రాజకీయ క్రీడగా మారిపోయాయని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, జిల్లాఇన్‌చార్జ్ పంచాది రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ సామాజిక ఉద్యమవేదిక మనరాజ్యం జిల్లా కన్వీనర్ బి.జగదీష్ ఆదివారం లోక్‌సత్తా పార్టీలో చేరారు. జిల్లా లోక్‌సత్తా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జగదీష్‌ను పార్టీలోనికి కండువా కప్పి రాంబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థలో లోపాలకు నంద్యాల ఉప ఎన్నికే సాక్ష్యమన్నారు. ప్రభుత్వాల పాలనపై ఎన్నికల్లో ప్రజలు తీర్పులిస్తారని, కానీ ఎన్నికలే లక్ష్యంగా సాగే పాలన వల్ల ప్రజలకు మేలు జరగదని స్పష్టం చేశారు. లోపభూయిష్టమైన ఎన్నికల వ్యవస్థలో సమూలమార్పుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న లోక్‌సత్తా పార్టీతో మార్పు కోరుకునేవారు కలిసిరావాలని పిలుపునిచ్చారు.అధ్యక్షుడు వి.అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోకె.పోలినాయుడు, ఎన్.సత్యనారాయణ, బి.గౌరీశంకర్, పి.అమ్మినాయుడు, కె.సంతోష్, టి.అన్నంనాయుడు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్	కమిషనర్	9849905787
నూకేశ్వరరావు	సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు	ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వేంకటేశ్వరరావు	ఇంజనీర్	9000902338
దేవకుమార్	సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్	ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు	మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి	పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966

వరాహ స్వైర విహారం..

అసౌకర్యం..!

నగరంలో ఖాళీ స్థలాలే ఆవాసాలుగా మారుతున్న వైనం

జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

పట్టించుకోని అధికారులు, ఇష్టారాజ్యంగా పెంపకందారులు



ఖాళీ స్థలాల్లో పందుల విహారం

సానావీధి (పాతశ్రీకాకుళం)

నగరంలో పారిశుధ్య పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉంటాయని..ఎప్పటికీ మెరుగవ్వవన్న అపవాదు ఉంది. అపరిశుభ్ర పరిస్థితులకు తోడు నగరం పందుల విహారం ఎక్కువగా ఉంటోంది. ఏ మూల చూసినా అవే దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా సానావీధి, గాజులవీధి, బలగ, గుజరాతిపేటల్లో ఖాళీ స్థలాలు అధికం. పందులు అక్కడికి చేరి పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి. ఖాళీ ప్రదేశాలు ఏళ్ల తరబడి విడిచిపెడుతుండడంతో అక్కడ పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోవడంతో పందులు ఉండేందుకు అనువుగా మారింది. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకూ వాటి విహారంతో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.



కాలువల్లో మురుగునీటిలో పందుల స్వైరవిహారం



నివాసాల మధ్య..

● అమలుకాని ఉన్నతాధికారుల ఆదేశాలు

పందులు కనిపిస్తే కాల్చివేయాలని...లేకుంటే పట్టుకొని నగరానికి సుదూర ప్రాంతంలో విడిచిపెట్టాలని కలెక్టర్ ధనంజయరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా నగరపాలక సంస్థ అధికారులు అమలుచేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీనికితోడు పెంపకందారులు శివారు కాలనీల్లో, నివాసాల మధ్య షెడ్‌లు ఏర్పాటుచేయడంతో తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజారోగ్యంపె ప్రభావం చూపుతున్న పందులను నగరంలోని జనావాసాల మధ్యకు రాకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని... కాల్చి చంపాలని స్పష్టమైన ఆదేశాలున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ఒత్తిడితో చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. పందుల సంచారంతో మెదడువాపు వ్యాధి, కలర, మలేరియా వంటి వ్యాధులు కూడా సంభవిస్తాయి. వీటి నియంత్రణపై నగరపాలక సంస్థ అధికారులు దృష్టిసారించాలని నగరవాసులు కోరుతున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఉత్సాహభరితంగా జిల్లాస్థాయి చెస్ చాంపియన్‌షిప్ పోటీలు

(శ్రీకాకుళం సిటీ)

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సిటిజన్ ఫోరం శ్రీకాకుళం అధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని గొంటివీధి జంక్షన్‌లోగల స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీలో జిల్లాస్థాయి 147వ ఓపెన్ చెస్ పోటీలు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. ఐదుగురు ఫిడే రేటింగ్ క్రీడాకారులతో పాటు సీనియర్, జూనియర్ క్రీడాకారులు పాల్గొని 5 రౌండ్లు పాటు జరిగిన పోటీలకు ఆసక్తిగా పోటీపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేశ్వరరావు మాట్లాడుతూ చదరంగం భారతీయుల క్రీడ అని, చెస్ క్రీడతో తెలివితేటలు పెరుగుతాయని.... అలాంటి క్రీడల్లో చిన్నారులు రాణించడం గొప్ప విషయమన్నారు. స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ సంస్థ జిల్లాలో చదరంగం క్రీడ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుండటం.. 147 చెస్ టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు విజేతలకు ట్రోఫీ, నగదు, ప్రత్యేక బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ కోచ్ బేరి చిన్నారావు, తల్లిదండ్రులు, చెస్‌క్రీడాకారులు పాల్గొన్నారు.

● విజేతలు వీరే...

టోర్నీ విజేతగా బేరి యశ్వంత్, తరువాత స్థానాల్లో విజేతలుగా లబ్బ శ్రీదీక్షిత్, పల్లా చరిష్మా యాదవ్, పీఎస్‌వీ చేతన్, ఎస్ఆర్ శేషగిరిరావు, బీవీ సాయిచరణ్, మహావీర్, ఐ.ప్రమోద్, ఎం.జానకిరాం, ఎల్ తేజ, జి.గణేష్, వై.సేతుమాధవ్, ఎస్ జయరాజ్, జె.రమేష్, ఎం.శివశంకర్, వి.గాయత్రి రోహిత, ఆర్ సాత్విక్, వి.సాయివిక్రాంత్, పొట్నూరు హర్షితసాయి, పొట్నూరు మోక్షిత్, ఆర్.ధనుష్, జేబీఎన్ భవ్యంత్ నిలిచారు.



విజేతలతో సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కామేశ్వరరావు

● బాలబాలికల్లో...

పీఎస్‌వీ చేతన్, జి.షణ్ముఖశ్రీనివాస్, వి.గాయత్రి రోహిత, ఆర్.సాత్విక్, వి.సాయివిక్రాంత్, పొట్నూరు హర్షితసాయి, పొట్నూరు మోక్షిత్, ఆర్.ధనుష్, జేబీఎస్ భవ్యంత్ నిలిచారు.

ఘనంగా ఆదిత్య జిమ్ వార్షికోత్సవం

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసు స్టేషన్ వెనుక భాగంలో ఉన్న ఆదిత్యజిమ్ 5వ వార్సికోత్సవం జిమ్‌కోచ్ జగన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వస్త్రవ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోణార్క్‌శ్రీను హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శారీరదారుఢ్యానికి వ్యాయామం అవసరమన్నారు. కోచ్ జలగడుగుల జగన్ మాట్లాడుతూ యోగా గురువు రామారావు స్ఫూర్తితో వ్యాయామ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మోహన్, రౌతు సూర్యనారాయణ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న కోణార్క్‌శ్రీను తదితరులు

మాస శివరాత్రి పూజలు

పాతశ్రీకాకుళం : పలు శివాలయాల్లో ఆదివారం మాస శివరాత్రి పూజలు నిర్వహించారు. కోటేశ్వరాలయం, ఉమజఠలేశ్వరాలయం, శివనాగేశ్వరర ఆలయం, కొన్నావీధిలో ఉన్న భీమేశ్వరాలయం, బలగలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయాల్లో మాస శివరాత్రి పూజలు నిర్వహించారు.



అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

ఒడిశా



రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

పర్లాకిమిడి:పర్లాకిమిడిలోపట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే సూర్యారావు రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు బసంత్‌పండా, నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జలాశయాల్లో జలకళ

పర్లాకిమిడి: గజపతి జిల్లాలో ఈనెల 16వతేదీ నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు జలాశయాలు జలకళ సంతరించుకున్నాయి. చెరువులు, గెడ్డలు, సెలయేర్లు పొంగిపొర్లుతున్నాయి. పలు జలా శయాల్లో భారీగా నీరుచేరడంతో తిలకించేందుకు చుట్టుపక్కల ప్రజలు తరలివస్తున్నారు. గండహతి జలపాతం వద్ద కనువిందు దృశ్యాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నారు. ఆగస్టులో సాధారణ వర్షపాతం కంటే 20శాతం అధికంగా జిల్లాలో నమోదైంది.

స్వదేశీ వస్తువులు వాడండి

పర్లాకిమిడి:చైనా వస్తువులను నిషేధించి స్వదేశీ వస్తువులనే వాడాలని స్వదేశీ జాగరణ్ మంచ్ నాయకులు కోరారు. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రఘునాథ్‌పూర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాయగడలో ఈనెల 30న పాదయాత్ర నిర్వహించాలని సభ్యులు నిర్ణయించారు.

సీఎం నవీన్‌కు అవార్డుపై హర్షం

పర్లాకిమిడి:సీఎం నవీన్‌ను ఢిల్లీలో ఔట్‌లుక్ సంస్థ ఉత్తమ పాలకుడిగా సత్కరించిన సందర్భంగా కాశీనగర్ సమితి అధ్యక్షుడు సీహెచ్ సింహాద్రి హర్షం వ్యక్తం చేశారు. నవీన్‌పట్నాయక్ అమలుచేస్తున్న పథకాలు, పాలన, రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషికి అవార్డు లభించడంతో బీజేడీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

యథేచ్ఛగా గంజాయి రవాణా

●సిమిలిగూడ సమీపంలో వ్యాన్ బోల్తా ●బయటపడిన మూడు క్వింటాళ్ల గంజాయి ● వాహనాన్ని వదిలి పరారీ - స్వాధీనం చేసుకున్న పోలీసులు

సాలూరు రూరల్: ఒడిశా నుంచి ఆంధ్రాకు గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్నారు. పోలీసు అధికారుల కన్నుగప్పి వాహనాల్లో గంజాయిని పెద్ద ఎత్తున తరలిస్తున్నారు. ఒడిశా నుంచి ఆంధ్రాకు 26వ జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్న సిమిలిగుడ సమితిలోని మాల్లిడొలియాంబ గ్రామం వద్ద ఆదివారం గంజాయి తరలిస్తున్న వ్యాన్ బోల్తా పడింది. వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు. వ్యాన్‌లో ఉన్న సుమారు మూడు క్వింటాళ్ల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, గంజాయిని స్మగర్లు పకడ్బందీగా రవాణా చేస్తున్నారు.వ్యాన్ బాడీలో రేకును తొలగించి అరలుగా రాక్‌ను తయారుచేశారు. వాటిలో మూడు క్వింటాళ్ల గంజాయిని చిన్న, చిన్న ప్యాక్‌లుగా చేసి అమర్చారు. దానిపై రేకును వెల్డింగ్ చేశారు. దానిపై కూరగాయలు వేసి తమ గమ్యానికి చేరుస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈవ్యాన్ జాతీయ రహదారిపై పయనించి పి.కోనవలస ఎక్సైజ్ చెక్‌పోస్టును దాటుకొని విశాఖ వైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులుఅంటున్నారు. ఈమార్గం గుండా పలుసార్లు గంజాయి రవాణా చేస్తుండగా ఆంధ్రా పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు నామమాత్రంగానే చేపడుతున్నారు. పట్టుబడిన వాహనం జార్కండ్ రిజిస్ట్రేషన్ కలిగిన నంబరు ప్లేటు ఉంది. గంజాయిని ఎక్కడిదో, ఎక్కడికి తరలిస్తున్నారో దర్యాప్తు చేస్తున్నామని సిమిలిగుడ ఎస్‌ఐ ప్రియ్యాష్‌రంజన్ చట్‌రాయ్ తెలిపారు. వ్యాన్‌లో పట్టుబడిన గంజాయిని సిమిలి గుడ తహసీల్దార్ అనిల్‌కుమార్ సెఠి సమక్షంలో తూనిక వేసి స్వాధీనం చేసుకున్నారు.



బోల్తాపడిన వ్యాన్, స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లు

23 కేజీల స్వాధీనం

పర్లాకిమిడి:ఆర్.ఉదయగిరిసమితి పురానాగొరి వద్ద ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఆర్.ఉదయగిరి ఎస్‌డీపీవో రవీంద్ర బారిక్ ఇచ్చిన సమాచారం మేరకు ఐఐసీ ప్రభాకర్‌పండా ఆధ్వర్యంలో తమ సిబ్బంది వాహనాలను తనిఖీచేసి ఆటోలో 23కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. టి.కామల్ గ్రామానికి చెందిన అజయ్‌బిరో, ఆర్.ఉదయగిరి పంచాయతీకిచెందినబబుల్‌ప్రదాన్‌తో పాటు ఆటోను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం నవీన్ హయాంలో అభివృద్ధి

సమితి అధ్యక్షుడు సింహాద్రి

పర్లాకిమిడి: సీఎం నవీన్ ప్రభుత్వం హయాంలోఅభివృద్ధి కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని సమితి అధ్యక్షుడు సీహెచ్. సింహాద్రి తెలిపారు.కాశీనగర్ సమితి సిద్ధమడుగు పంచాయతీ మెట్టుకొత్తూరు, నీలకంఠపురంలో రూ.ఏడులక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో బీడీవో మనోరంజన్‌సాహు, సర్పంచ్ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు, సమితి సభ్యుడు సురేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



నీలకంఠాపురంలో అంగన్‌వాడీ భవనం ప్రారంభిస్తున్న సింహాద్రి



రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

పర్లాకిమిడి:రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని బీడీవో మనోరంజన్‌సాహు పిలుపునిచ్చారు.కాశీనగర్ శ్రీరామ్‌కళాశాల ఆవరణలో రఘునాథ్ సాహు వర్ధంతి పురస్కరించుకొని అమ్మో ఒడిశా సంస్థ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు.తొలుత కాశీనగర్ పోలీసు అధికారి ఆనంద్‌చరణ్‌మిశ్రో రక్తదానం చేశారు.అనంతరం జిల్లా రెడ్‌క్రాస్ సిబ్బంది డాక్టర్ రామలక్ష్మి ఆధ్వర్యంలో 33 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

బాలల సైన్స్ కాంగ్రెస్‌కు నామినేషన్లు ప్రారంభం

శ్రీకాకుళం సిటీ: 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2017 నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. జిల్లాస్థాయి ప్రాజెక్టుల ప్రదర్శన సెప్టెంబర్ చివరి వారం,అక్టోబర్ మొదటివారంలోగానీ నిర్వహించేందుకు జిల్లావిద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. ఈలోగా దీనికి సంబంధించిన ప్రధాన అంశం, ఉపఅంశాలు, ప్రత్యేక అంశాలకు సంబంధించి పాఠశాలస్థాయిలో ప్రాజెక్టుల రూపకల్పనను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పూర్తిచేసుకోవాలి.

● **అంశాలివే:**

ప్రధాన అంశానికి సంబంధించి సుస్థిరాభివృద్ధికి విజ్ఞానశాస్త్రం, సాంకేతికత-వినూత్న ఆవిష్కరణ, ప్రత్యేక అంశానికి దివ్యాంగులసంక్షేమంపై ప్రత్యేక దృష్టి, ఉపఅంశాలకు సహజ వనరుల నిర్వహణ, ఆహారం -వ్యవసాయం, శక్తివనరులు, ఆరోగ్యం-పరిశుభ్ర పరిస్థితులు, పోషణ,జీవనశైలి, జీవనోపాధులు, విపత్తుల నిర్వహణ, సంప్రదాయక విజ్ఞాన వ్యవస్థలు.

నియమాలివే:

● పాఠశాల పరిధిలోని 10 నుంచి 17 సంవత్సరాల వయస్సుగల పిల్లలు (బడిలో, బడిబయట)అర్హులు.● 10 నుంచి 14 సంవత్సరాల్లోపు పిల్లలు జూనియర్లగా, 14 నుంచి 17 సంవత్సరాల పిల్లలు సీనియర్లగా విభజించాలి.●ప్రతి గ్రూపులో ఐదుగురు పిల్లలు ఉండాలి. వారిలో ఒకరు లీడర్‌గా ఉండాలి. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి ప్రదర్శనలో గ్రూప్‌లీడర్ పాల్గొనాలి. ●ప్రాజెక్టు ప్రదర్శనకు ఎనిమిది నిమిషాల సమయమే ఉంటుంది. మిగతా విషయాలకు అవగాహన సదస్సులో వివరిస్తారు. ●పాఠశాలల్లో విద్యార్థులతో కూడిన ఎక్కువ గ్రూపులు ఏర్పాటుచేసి విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంపొందించాలి.●వివరాలకు ఎన్‌సీఎస్‌ఈ జిల్లా కోఆర్డినేటర్ పి.కృష్ణప్రసాద్ (9247842117), ఎన్.కుమారస్వామి (9490037182),కూర్మారావు (94417 57 068), వేణుగోపాల్ (9440367386)ను హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు సంప్రదించాలి.

దోనిపేట తీరానికి యువకుడి మృతదేహం

రణస్థలం: మండలంలోని దోనిపేట సముద్రతీరానికి ఆదివారం మధ్యాహ్నం గుర్తుతెలియని యువకుడి మృతదేహం కొట్టుకొచ్చింది. రెండురోజులుగా వర్షాలు కురుస్తుండడంతో మత్స్యకారులు వేటకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో యువకుడి మృతదేహం కొట్టుకు రావడంతో గ్రామస్థులు జేఆర్‌పురం పోలీసులకు సమాచానం అందించారు. మృతదేహం ఆనవాళ్లు పరిశీలిస్తే ఆదివారం ఉదయమే మృతి చెంది ఉండొచ్చని అనుమానిస్తున్నారు. మృతుడు విజయనగరం వాసిగా భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తుతెలియని యువకుడి మృతదేహం

ఏకీకృత సర్వీస్ రూల్స్ వర్తింపజేయండి

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గున్న

డేఅండ్‌నైట్ జంక్షన్: గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోందని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గున్న రామ్మోహనరావు ఆదివారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగానే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు కూడా 1975లో జారీ చేసిన జీవో 674, 675 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు, 1976లో జారీచేసిన జీవో 515 ప్రకారం లోకల్ కేడర్ వర్తింపజేయలేదని తెలిపారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల మాదిరిగానే గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు కూడా డీఎస్సీ ద్వారా నియమితులవుతున్నారని తెలిపారు. కేంద్ర హోంశాఖ గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులను ఏకీకృత సర్వీసుల్లో కలిపే విషయంపై రాష్ట్ర విద్యాశాఖాధికారులను వివరణ కోరగా సాంకేతిక సమస్యల నేపంతో వాస్తవాలను మరుగుపరుస్తూ సమాధానాన్ని పంపించారని పేర్కొన్నారు.2000లో జారీ చేసిన జీవో 3 ప్రకారం ఏజెన్సీప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలతోపాటు జడ్పీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు గిరిజన అభ్యర్థుల తోనే నింపాలని, గిరిజన ఉపాధ్యాయులకూ ఏకీకృత సరీస్ రూల్స్ వర్తింపజేయాలని కోరారు.

గిరిజన నాయకులపై చర్య తీసుకోండి

సామాజిక వికాస కేంద్రం సెక్రటరీ ఉషాకుమారి

సారవకోట : గిరిజన నాయకులుగా వ్యవహరిస్తున్న వాబ యోగి, బొంతు జగన్, జమచక్రం తవిటయ్య తన అంతు చూస్తామని, రూ.ఐదు లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని సామాజిక వికాస కేంద్రం సెక్రటరీ ఎస్.ఉషాకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ మహిళా చైర్‌పర్సన్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. బొంతు కూడలి సమీపంలో 0.32 సెంట్ల భూమి సామాజిక వికాస కేంద్రం పేరుతో ఉందని, అక్కడ ఎస్సీ, ఎస్టీలకు కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్య పరిరక్షణ కోసం కార్యక్రమాలకోసం భవనం నిర్మించేందుకు సంకల్పించామని తెలిపారు. అయితే ఐదు లక్షలు ఇస్తేనే కట్టడాలకు అనుమతి ఇస్తామని ఈ ముగ్గురు డిమాండ్‌చేయడంతోపాటు బెదిరిస్తుండడంతో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై ఎస్పీ, సీఐ, సారవకోట ఎస్‌ఐలకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. సామాజిక వికాస కేంద్రం ఆస్తులు గిరిజనుల పేరిట ఉన్నాయని తమపై దైర్జన్యంగా ప్రవర్తిస్తున్నారని, తమ వద్ద ఎస్‌వీకే పేరుతో పూర్తి సమాచారం ఉందని పేర్కొన్నారు.

'నెల రోజుల్లో పునాది పనులు పూర్తిచేస్తాం'

టెక్కలి : టెక్కలిలో హుద్‌హుద్ ఇళ్ల కాలనీ నిర్మాణానికి సంబంధించి నీటిని తొలగించి పనులు పునఃప్రారంభి స్తామని గృహనిర్మాణశాఖ కనస్ట్రక్షన్ విభాగం ఈఈ పి.శ్రీనివాసరావు అన్నారు. ఈమేరకు ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో 'బాలారిష్టలు దాటని హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం' కథనంపై ఆయన స్పందిస్తూ హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం చేపట్టిన స్థలానికి నీరు రాకుండా అడ్డుకట్ట వేసి నెలరోజుల్లో పునాదుల పనులు పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

పురుగు మందు తాగి మహిళకు అస్వస్థత

టెక్కలి : నందిగాం మండలం మొండ్రాయివలసకు చెందిన నడుపూరి సుజాత ఆదివారం పురుగుమందు తాగి అస్వస్థతకు గురైంది. కుటుంబసభ్యులు హుటాహుటిన టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె కుమార్తె ప్రేమ వ్యవహారంలో మనస్థాపానికి గురైన పురుగుమందు తాగినట్లు సంబంధిత కుటుంబసభ్యులు తెలిపారు. ఈ ఘటనపై నందిగాం పోలీసులు కేసు నమోదు చేశారు.

చీమ కుట్టడంతో బాలికకు...


చికిత్స పొందుతున్న యామిని

సీతన్నపేట (కోటబొమ్మాళి) : కోటబొమ్మాళి మేజర్‌పంచాయతీ పరిధిలోని సీతన్నపేటలో ఆదివారం ఉదయం బాలిక పల్లి యామిని చీమ కుట్టడంతో అస్వస్థతకు గురైంది. యామిని ఆదివారం మధ్యాహ్నం ఇంటి పెరట్లోకి వెళ్లి తిరిగి ఇంట్లోకి వస్తుండగా.. ఎర్రని చీమ కుట్టింది. కొద్ది క్షణాలకే యామిని కుప్పకూలి అపస్మారక స్థితికి చేరింది. అప్పటికే యామిని శరీరంపై దద్దుర్లు, బొబ్బలు వచ్చాయి. వెంటనే కుటుంబసభ్యులు హుటాహుటిన స్థానిక సామాజిక ఆస్పత్రికి తరలించారు. వైద్యం అందించిన కొంతసేపటికి యామిని కోలుకుంది. చీమ కుట్టి అస్వస్థతకు గురైన ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది.

28 నాటికి బూత్ కమిటీల ఎన్నికలు


నారాయణవలసలో కార్యకర్తలను చేర్చుకుంటున్న ఉదయభాస్కర్

నారాయణవలస (కోటబొమ్మాళి) : బీజేపీ బూత్ కమిటీల ఎన్నికను ఈనెల 28 నాటికి పూర్తిచేసి 28న విజయవాడ పర్యటించనున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా చేతికి జాబితాలను అందజేస్తామని టెక్కలి నియోజకవర్గ బీజేపీ నాయకులు హనుమంతు ఉదయభాస్కర్ అన్నారు. ఈమేరకు ఆదివారం నారాయణవలసలో బూత్ కమిటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన ప్రభాకర్, శ్రీనివాస్, సురేష్ పార్టీలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆయన సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి మండల నాయకుడు బొంతల అప్పయ్య ఉన్నారు.

ఊపందుకున్న ఉభాలు


ఎత్తురాళ్లపాడు వద్ద నారు తీస్తున్న రైతులు

కోటబొమ్మాళి : వర్షాలు కురుస్తుండటం, సాగునీటి కాలువల నుంచి తగినంత అందుతుండటంతో మండలంలో ఉభాలు ఊపందుకున్నాయి. ముమ్మరంగా నాట్లు వేస్తున్నారు. దీనికి తోడుగా రెండు రోజులుగా వర్షాలు సహకరించడంతో ఎండిపోతున్నాయన్న యదలు సైతం రైతులకు ఊరట కలుగుతోంది. వంశధార కాలువలు ద్వారా, ఎత్తిపోతల పథకాలు ద్వారా మండలం మొత్తం సాగునీరు అందుతుండడంతో రైతులు పూర్తిగా వ్యవ సాయ పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. వర్షాలు కూడా ఇలాగే సహకరిస్తే రైతులకు మరింత లాభదాయకంగా ఉంటుందని వారు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తమ యువజన సంఘంగా 'శివశక్తి'

సంతబొమ్మాళి: జిల్లాలో ఉత్తమ యువజన సంఘంగా గొదలాం శివశక్తి యువజన సంఘం ఎంపికయ్యింది. ఈమేరకు ఆదివారం శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు పిలక ధనుంజయ కుమార్ అవార్డును అందుకున్నారు. 2015-16 సంవత్సరానికి ఉత్తమ సేవలు అందించినందుకు ఈ సంఘానికి అవార్డుకు ఎంపికచేశారు. నెహ్రూ యువకేంద్ర వలంటీర్ల ముగింపు కార్యక్రమం సందర్భంగా ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డు కింద ప్రశంసాపత్రంతో పాటు రూ.25వేలు నగదును అందజేశారు. 2015-16 సంవత్సరంలో శివశక్తి యువజన సంఘం ఉచిత వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటే కార్యక్రమం, గ్రామీణ క్రీడలు నిర్వహించడంతో పాటు వెయిట్‌లిఫ్టింగ్‌లో జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేయడంలో కీలక భూమిక పోషించింది. శ్రీకాకు ళం ఆర్డీవో బి.దయానిది, నెహ్రూ యువ కేంద్రం కో-ఆర్డినేటర్ కేవీ రమణ మూర్తి, ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి చేతుల మీదుగా అవార్డును యువజన సంఘ అధ్యక్షుడు ధనుంజయ కుమార్ అందుకున్నారు. శివశక్తి యువజన సంఘం జిల్లా స్థాయిలో ఉత్తమ యువజన సంఘంగా ఎంపిక కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.


అవార్డు అందుకుంటున్న ధనంజయ్‌కుమార్

మేఘవరం కాలువకు గండి


కాలువకు మరువాడ వద్ద గండిపడిన దృశ్యం

మరువాడ(సంతబొమ్మాళి): మండలంలోని 29ఆర్ మేఘవరం కాలువకు మరువాడ, సూరాడపేట గ్రామాల మధ్య ఆదివారం గండి పడింది. దీంతో చుటుపక్కల ఉన్న పొలాలు నీట మునిగాయి. రైతులు కాలువకు గండిపడిన విషయాన్ని మేఘవరం డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్ కర్రి రామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో రామిరెడ్డితో పాటు వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, మత్స్యకార నాయకుడు సూరాడ ధనరాజ్ గండి ప్రదేశానికి చేరుకుని యుద్ధప్రాతిపదికన ఇసుక బస్తాలతో గండి పూడ్చారు. గండి పూడ్చడం వల్ల పాతమేఘవరం, మూలపేట, సున్నాపల్లి గ్రామాలకు సాగు నీటికి ఇబ్బంది తప్పింది. శివారు భూములకు సాగునీరు అందేదీ ఈ కాలువ నుంచే. అయితే.. గండిని శాశ్వతంగా పూడ్చకపోవడం వల్ల మళ్లీ వర్షాలు కురిస్తే గండిపడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా వంశధార అధికారులు స్పందించి గండి పూడ్చే చర్యలు చేపట్టాల్సి ఉంది.

'భక్తితోనే ముక్తి'


సత్సంగంలో అప్పలనాయుడు

బోరుభద్ర (సంతబొమ్మాళి): భక్తి మార్గంతో ముక్తి లభిస్తుందని గీతాచార్యుడు బొడ్డేపల్లి అప్పలనాయుడు ఉద్బోధించారు. ఈమేరకు ఆదివారం బోరుభద్ర శివాలయ ప్రాంగణంలో రామయోగి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సత్సంగం జరిగింది. ఈ సత్సంగంలో వక్తలు బొడ్డేపల్లి అప్పలనాయుడు, గంటా జగన్నాథం, కరుణాకర్, రెడ్డిబాబుమాట్లాడుతూ భారతదేశం ఆధ్యాత్మిక దేశమని, భగవంతుడు అందరి మనసుల్లో నిండి ఉన్నాడన్నారు. ముక్తిని పొందడానికి భక్తులు భక్తి మార్గాన్ని అనుసరించాలని సూచించారు. మానవునికే జ్ఞానం ఉంటుందని, జ్ఞానం, భక్తి, వైరాగ్యం ద్వారా ముక్తి పొందవచ్చునన్నారు. భారతదేశం హిందూ ధర్మంతో బాసిల్లుతోందని, మన ధర్మాలు ప్రపంచానికే ఆదర్శమని వివరించారు. హిందూ మతం గొప్పతనాన్ని గుర్తించే విధంగా ప్రతి హిందువుడు ముం దుకు సాగాలన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అధ్వానంగా జెండాపేట రహదారి

జెండాపేట(టెక్కలి): పాతనౌపడా పంచాయతీ జెండాపేట రహదారి చినుకుపడితే అధ్వానంగా తయారవుతోంది. వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎక్కడ గోతులున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంత రహదారులు మరమ్మతులు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదని స్థానికుడు గ్రామానికి చెందిన అనపాన షన్ముఖరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


ఇదీ.. జెండాపేట రోడ్డు దుస్థితి

విక్రయాలకు సిద్ధంగా గణనాథుడి విగ్రహాలు

టెక్కలి : వినాయకచవితికి ఇంకా నాలుగు రోజుల వ్యవధి ఉండటంతో విగ్రహాల విక్రయాలు చురుగ్గా జరుగుతున్నాయి. తుని, అనకాపల్లి, యల మంచిలి తదితర ప్రాంతాల నుంచి ఇక్కడకు కుటుంబాలతో వచ్చి పెద్దఎత్తున ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలను తయారుచేస్తున్నారు. వారికి వర్షాలు అడ్డంకిగా మారాయి. వెయ్యి నుంచి పదివేల రూపా యలు ఖరీదు గల విగ్రహాలను వారు తయారు చేసి అమ్మకాలు చేపడుతున్నారు. వివిధ ఆకృతుల్లో రంగులతో రూపొందించిన పలువురిని ఆకట్టుకుంటున్నాయి.



టెక్కలిలో అమ్మకానికి సిద్ధం చేసిన విగ్రహాలు

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

రొమదళ (పాతపట్నం): రొమదళ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శరశ్చంద్రపాడి, జి.తిరుమలరావు, వై.సోమేశ్వరరావులకు ఆదివారం సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో ఘన సన్మానం జరిగింది. ఈసందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షుడు మిరియాబిల్లి శ్యామ సుందరరావు మాట్లాడుతూ... అన్ని వృత్తులకు మూలమైన ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం అదృష్టమని అభిప్రాయపడ్డారు. ఈవృత్తిలో స్వచ్ఛమైన సేవలం దించే వారికి దీర్ఘకాలిక గుర్తింపు ఉంటుందని కొనియాడారు. కార్యక్రమంలో హిర మండలం ఎంఈవో ఎ.రాంబాబు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు





టెక్కలి, సంతబొమ్మాళిలో జరుగుతున్న ఎన్ఐవోఎస్ పరీక్షలు

టెక్కలి టౌన్: టెక్కలి మండలంలో 27 పంచాయతీల్లో సాక్షరభారత్ ఆధ్వర్యంలో అక్షరాస్యత అర్హత పరీక్షలు (ఎన్ఐవోఎస్) ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 1,028మందికి గానూ 886 మంది పరీక్షలకు హాజరయ్యారని సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్ జి.కృష్ణారావు తెలిపారు. ఈ పరీక్షలు పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో జరిగాయి. ఉత్తీర్ణులైన వారికి అక్షరాస్యత మిషన్ ద్వారా అర్హత సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

సంతబొమ్మాళి : మండలంలో సాక్షరభారత్ అక్షరాస్యత అర్హత పరీక్ష ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కాపుగోదాయవలసలో నిర్వహించారు. ఎంపీడీవో ఎం.ప్రభావతి, ఎంపీపీ ప్రతినిధి కర్రి విష్ణుమూర్తి, డివిజినల్ సూపర్‌వైజర్ చిన్ని కృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ కె.తంబు, ఎస్ఆర్‌సీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు పరీక్షలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో కె.రమేష్‌తో పాటు సాక్షరభారత్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

నందిగాం : మండలంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షలను ఎస్ఆర్‌సీ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు పరిశీలించారు. సాక్షరభారత్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన నిరక్షరాస్యులకు ఏర్పాటు చేసిన ఈ పరీక్షలకు సంబంధించి నందిగాం పంచాయతీకి సంబంధించి నందిగాం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో పరీక్షలు జరిగాయి. మండలంలో 37 పంచాయతీల పరిధిలో 1,028 అక్షరాస్యులకు గాను 899మంది పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమంలో వయోజన విద్య సహాయ సంచాలకుడు డుంబు, ఎస్‌వో డి.చిన్నికృష్ణ, ఎంఈవో ఎ.రాంబాబు ఉన్నారు.

కోటబొమ్మాళి : మండలంలో ఆదివారం 38 పంచాయతీల్లో ఎన్ఐవోఎస్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 1,026మంది హాజరుకావాల్సి ఉండగా... 837మంది ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 112మంది పురుషులు కాగా, 725మంది మహిళలు ఉన్నారు. అయితే మండలం ఎత్తురాళ్లపాడు, కొత్తపేట, కస్తూరిపాడు పరీక్షా కేంద్రాలను వయోజన విద్య ఏడీ కె.డుంబు, ఎస్ఆర్‌సీ డైరెక్టర్ శ్రీనివాసరావు పరిశీలించారు. కార్యక్రమం మండల కో-ఆర్డినేటర్ పల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో నిర్వహించారు.

కొత్తూరు: నిరక్షరాస్యులు రాత్రి సమయాల్లో చదువుకుని తమ కుటుంబాల్లో వెలుగు నింపాలని మండల సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ రవికిశోర్ సూచించారు. ఈమేరకు ఆదివారం సిరుసువాడలో వయోజనులకు ఆయన అక్షరాస్యత అర్హత పరీక్షలు నిర్వహించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే సాక్షరభారత్ ముఖ్య ఉద్దేశమని వివరించారు.





కోటబొమ్మాళి : ఎత్తురాళ్లపాడు కేంద్రంలో అధికారుల పరిశీలన.. కొత్తూరులో పరీక్ష నిర్వహణ

ఉత్సవాలకు మైక్ అనుమతి తప్పనిసరి

టెక్కలి : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే మైక్‌లకు అనుమతులు తప్పనిసరి అని ఎస్ఐ జి.రాజేష్ సూచించారు. ఈమేరకు ఆదివారం టెక్కలిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ... మైక్‌సెట్లు వినియోగానికి మీసేవ కేంద్రాలు ద్వారా రుసుం చెల్లించి డీఎస్పీ స్థాయి అధికారి నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రతి ఉత్సవకమిటీ విధిగా పేర్లు, ఫోన్‌నెంబర్లు, వివరాలు పక్కాగా తెలియ జేయాలని సూచించారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, ఇందిరా గాంధీ కూడలి, అంబేద్కర్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. ముఖ్యంగా రైళ్ల రాకపోకలు సమయంలో గేటు దగ్గర ట్రాఫిక్ స్తంభించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు.

'ఇంటర్మీడియట్ విద్యే కీలకం'

టెక్కలి టౌన్ : విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యే కీలకమని రిటైర్డ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతు ఈశ్వరప్ప అన్నారు. ఈమేరకు ఆదివారం స్థానిక ఆదిత్య కళ్యాణమండపంలో విశ్వజ్యోతి జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితం ఇంటర్మీడియట్ నిర్ణయిస్తుందని గుర్తుచేశారు. ఈ వయసులో తప్పటడుగు వేస్తే.. జీవితం వృథా అవుతుందన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో విశ్వజ్యోతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జామి గోవిందరావు, హనుమంతు డిల్లేశ్వరరావు, రోణంకి శ్రీనివాసరావు, కర్రి వెంకట్రావు, పినకాన జోగారావు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ పాలనలోనే సాంకేతికపురోగతి

పాతపట్నం: దేశంలో సాంకేతిక పురోగతికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని ఏపీసీసీ సహాయ కార్యదర్శి బి.కృష్ణవేణి అన్నారు. స్థానిక నవజీవన్ డఫ్ ఎండ్ డంబ్ అనాథ ఆశ్రమంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించి పాలనావ్యవస్థలో యువతను భాగస్వామ్యం చేసిన ఘనత రాజీవ్ దేనని కొనియాడారు. అనంతరం ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు బి.నారాయణమూర్తి, టి.ధర్మారావు, పి.కూర్మారావు, ఎల్.వి.కృష్ణారావు, కె.కృష్ణారావు తదితరులు ఉన్నారు.

గణేశ ఉత్సవాలకు మండపాలు ముస్తాబు



నందిగాంలో సిద్ధమైన వినాయక మండపం

నందిగాం : వినాయక నవరాత్రి ఉత్సవాలకు మండలంలోని పలు గ్రామాల్లో మండపాలు ముస్తాబవుతున్నాయి. 25 నుంచి ప్రారంభం కానున్న వినాయక ఉత్సవాలకు సంబంధించి గ్రామాల్లో యువత నేతృత్వంలో వినాయక మహోత్సవాలు పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు కొద్దిరోజులే వ్యవధి ఉండటంతో మండపాల అలంకరణలో బిజీగా ఉన్నారు. మండల కేంద్రమైన నందిగాంలోని మెయిన్‌వీధితో పాటు బీసీ కాలనీ, సత్యసాయి మందిర ప్రాంగణం తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మండలంలోని అనేక గ్రామాల్లో ఈ కార్యక్రమాలు యువత నేతృత్వంలో ఉత్సాహంగా చేపడుతున్నారు.

టెక్కలిలో పెరుగుతున్న ఈవ్‌టీజింగ్

టెక్కలి : టెక్కలిలో ఈవ్‌టీజింగ్ పెరుగుతోంది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు మూడు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, నాలుగు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు హైస్కూల్స్, ఉన్నత పాఠశాలల ప్రాంగణాల్లో ఈవ్‌టీజర్ల్ చెలరేగిపోతున్నారు. పోలీసులు హిరమండలం వంశధార నిర్వాసితుల సమస్యపై బిజీగా ఉన్న నేపథ్యంలో ఈవ్ టీజర్లు చెలరేగుతున్నారు. చివరకు ఈవ్‌టీజర్లు తమ వాహనాల నెంబర్లను ప్రిన్సిపాల్ గుర్తిస్తున్నాడని తెలిసి వాహనాల నెంబర్లను సైతం మార్చేసి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నారు. విషయం గుర్తించిన పోలీసులు ఆదివారం ఒకరిద్దర్ని అదుపులోకి తీసుకుని విచారించారు. ఇటీవల ఇందిరా గాంధీ కూడలి సమీపంలో చాలాకాలం గా నడుస్తున్న ఒకకళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థినికి తాను ప్రేమిస్తున్నానంటూ మొదటి సంవత్సరం విద్యార్థి, తానే ప్రేమి స్తున్నానంటూ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పోటీపడడం, చివరకు ఇరువురి మధ్య ఘర్షణకు దారితీసింది. రైలు పట్టాలపై ఇటీవల కొట్లాడుకున్నారు. ఈ ఘర్షణలో టెక్కలిలో ఓ ప్రాంతానికి చెందిన వారు ఒక విద్యార్థికి మద్దతు తెలపగా మరింత ఉద్రిక్తతకు దారి తీసింది. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నిత్యం కళాశాల అమ్మాయిలను వేధించే పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయమై ఎస్ఐ రాజేష్ వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా అనుమానిత ప్రాంతాల్లో తమ సిబ్బంది నిఘా కొనసాగుతుందని, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: నేనే రాజు నేనే మంత్రి
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: నేనే రాజు నేనే మంత్రి

చురుగ్గా కొత్తమ్మతల్లి
ఆలయ అభివృద్ధి పనులు



కొత్తమ్మతల్లి ఆలయంలో పనులు చేపడుతున్న దృశ్యం

కోటబొమ్మాళి : ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు స్థానిక కొత్తమ్మతల్లి ఆలయ అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆలయ అభివృద్ధి కోసం ఇటీవల రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో రూ.2కోట్లు విడుదల అయిన విషయం తెలిసిందే. ఈ నిధులతో తొలివిడతగా ఆలయ ముఖమండపం, క్యూలైన్లు, భక్తుల సౌకర్యార్థం రేకుషెడ్లు పనులు చేపడుతున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు నిర్వహించనున్న అమ్మవారి జాతర ఉత్సవాలు సమయానికి కొంత పనులు పూర్తిచేసి భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

11న అమరావతిలో
విశ్రాంత పారామిలట్రీ ఉద్యోగుల సమావేశం

టెక్కలిటౌన్ : అమరావతిలో సెప్టెంబర్ 11న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విశ్రాంత పారామిలట్రీ ఉద్యోగుల సమావేశాన్ని అందరూ విజయవంతం చేయాలని ఆల్‌ఇండియా సెంట్రల్ పారా మిలట్రీ ఫోర్సెస్ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తిరుమల రాజేష్ కోరారు. ఈమేరకు ఆదివారం మదర్‌థెరిసా జూనియర్ కళాశాలలో జరిగిన విశ్రాంత పారామిలట్రీ ఉద్యోగుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. వివరాలకు 9440551731, 9705322175, 7702391877 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్.వెంకటప్రసాదరావు, ఉపాధ్యక్షులు జేఆర్ మూర్తి, సెక్రటరీ కె.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.